


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :84 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ సోమవారం- 17 - నవంబర్- 2025

## హిందువులు ఓటు బ్యాంకుగా మారాలని బండి సంజయ్ పిలుపు



★ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంపై కీలక వ్యాఖ్యలు

★ మతం మారిన వారు తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని విజ్ఞప్తి

హైదరాబాద్: రాష్ట్రంలోని హిందువులంతా ఏకతాటిపైకి వచ్చి ఓటు బ్యాంకుగా మారాలని కేంద్రమంత్రి మిగతా..2లో

## బీహార్ లో కొత్త ప్రభుత్వం

# కొలువుదీరేదెప్పుడంటే..!

పాట్నాలోని గాంధీ మైదానంలో సీఎం ప్రమాణ స్వీకారం

మరోమారు ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్..!

సీఎం ఎవరనేదానిపై అధికారికంగా ఇప్పటికీ వెలువడని ప్రకటన



ఢిల్లి : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నెల 14న ఫలితాలు వెలువడగా, ప్రస్తుతం నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 19న లేదా 20వ తేదీన బీహార్ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఇందుకు పాట్నాలోని గాంధీ మైదానం వేదిక కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ మైదానంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారని సమాచారం. మరోమారు నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారని ఎన్డీయే కూటమి వర్గాలు పేర్కొన్నాయి. అయితే, నూతన సీఎం ఎవరనే దానిపై ఇప్పటి వరకూ అధికారికంగా ఎన్డీయే కూటమి నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

## పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ట్రోల్ చేసిన ఆకాశ్ చోప్రా..

# పాకిస్థాన్ పరువు తీశారుగా!

శ్రీలంకపై వన్డే సిరీస్ గెలిచిన పాకిస్థాన్

జట్టును అభినందిస్తూ ట్వీట్ చేసిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

ప్రధాని ట్వీట్‌పై వ్యంగ్యంగా స్పందించిన ఆకాశ్ చోప్రా



ఢిల్లి :భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా.. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌పై తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. శ్రీలంకపై వన్డే సిరీస్ గెలిచినందుకు పాక్ జట్టును అభినందిస్తూ షరీఫ్ చేసిన ట్వీట్‌పై చోప్రా ఘాటుగా స్పందించారు. ఒక ద్వైపాక్షిక సిరీస్ విజయాన్నే గొప్పగా చెప్పుకుంటున్నారంటూ ఆయన ఎద్దేవా చేశారు. వివరాల్లోకి వెళ్తే, రావల్పిండి వేదికగా శ్రీలంకతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను పాకిస్థాన్ 2-0 తేడాతో కైవసం చేసుకుంది. ఈ విజయంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శనివారం ఎక్స్ వేదికగా స్పందిస్తూ జట్టును, పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీని అభినందించారు. ఇస్లామాబాద్‌లో పేలుడు ఘటన జరిగినప్పటికీ సిరీస్‌లో పాల్గొన్నందుకు శ్రీలంక ఆటగాళ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అయితే, షరీఫ్ చేసిన ఈ ట్వీట్‌పై ఆకాశ్ చోప్రా స్పందిస్తూ, "ఒక ద్వైపాక్షిక సిరీస్ గెలవడం మాత్రమే మీకు గొప్పగా చెప్పుకోవడానికి మిగిలినప్పుడు ఇలాగే ఉంటుంది" అంటూ సెటైర్ వేశారు. ఈ ఒక్క వ్యాఖ్యతో ఐసీసీ టోర్నీలలో పాకిస్థాన్ పేలవ ప్రదర్శనను ఆయన పరోక్షంగా గుర్తుచేశారు.

## కర్మ హిట్స్ బ్యాక్ ట్వీట్‌పై స్పందించిన కవిత..



★ కర్మ హిట్స్ బ్యాక్ అంటూ ఎవరిని ఉద్దేశించి ట్వీట్ చేశారంటూ మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా..

★ జై తెలంగాణ అంటూ కవిత సమాధానమిచ్చారు.

★ జాగృతి జనం బాట కార్యక్రమంలో ప్రజలు చెప్పిన వాటి ఆధారంగానే తాను ఆరోపణలు చేసినట్లు చెప్పుకొచ్చారు.

## రాజ్ భవన్‌లో ఉపరాష్ట్రపతికి తేనీటి విందు..

# హాజరైన సీఎం రేవంత్, కేంద్ర మంత్రి



హైదరాబాద్: బారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్ పర్యటనకు వచ్చారు. ఈ మేరకు ఆదివారం బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి (%జవీ =వఖుత్ష్ర =వ౹౹౹౹ఎ%) సాదరంగా స్వాగతం పలికారు. ఉపరాష్ట్రపతి రాకతో రాజ్‌భవన్‌లో గవర్నర్ తేనీటి విందు ఏర్పాటు చేశారు. గవర్నర్ తేనీటి విందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు తదితరులు హాజరయ్యారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ దీనికి సంబంధించిన ఫోటోలను పంచుకున్నారు.

## ఢిల్లీ పేలుళ్ల తర్వాత.. ఆ 12 మంది వైద్యుల ఫోన్లు స్విచ్ఛాఫ్..

ఢిల్లీ ఎర్రకోట కారు బాంబు పేలుడులో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బాంబు పేలుడులో పాల్గొన్న వైట్‌కాలర్ టెర్రర్ మాడ్యూల్‌పై దర్యాప్తును ముమ్మరం చేశాయి. నుహ్ సహా ఫరీదాబాద్‌లో పలువురు వైద్యులను అరెస్టు చేశారు. ఢిల్లీ పేలుడు జరిగినప్పటి నుంచి 12 మందికిపైగా వైద్యుల ఫోన్లు స్విచ్ఛాఫ్ అయ్యాయని.. వారి ఆచూకీని తెలుసుకునేందుకు దర్యాప్తు సంస్థలు ప్రయత్నిస్తున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇందులో ఎక్కువ మంది అల్ ఫలాహ్ యూనివర్సిటీకి చెందిన వారేనని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. మిగతా..2లో

# రేవంత్‌పై రెచ్చిపోయిన కేటీఆర్

❖ పత్తి రైతులు సంక్షోభంలో ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దు నిద్రలో ఉన్నాయని మండిపడ్డారు.

❖ కేంద్రం పైన ఒత్తిడి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.

❖ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు వెంటనే కేంద్రం పైన ఒత్తిడి తీసుకురావాలని హితవు



హైదరాబాద్: : రాష్ట్రంలో పత్తి కొనుగోలు సంక్షోభంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్తి రైతులు సంక్షోభంలో ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దు నిద్రలో ఉన్నాయని మండిపడ్డారు. పత్తి రైతుల సమస్యలను పట్టించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. ఈ అంశంలో వెంటనే కేంద్రం పైన ఒత్తిడి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు వెంటనే కేంద్రం పైన ఒత్తిడి తీసుకురావాలని హితవు పలికారు. తేమశాతం, కపాస్ మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్, జిన్నింగ్ మిల్లుల అవినీతి అంటూ కుంటి సాకులతో సీసీఐ కొనుగోలు నిరాకరిస్తోందని అన్నారు. మిగతా..2లో

# మళ్లీ భారీ వర్షాలు..

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో సోమవారం..

నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయి.



అమరావతి, నవంబర్ 16: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదివారం వెల్లడించింది.

## హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియం వద్ద కాలిబూడిదైన ఎలక్ట్రిక్ కారు


పార్కింగ్‌లో ఉన్న కారులో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు

ప్రమాదంలో మరో కారు పాక్షికంగా ధ్వంసం

అరగంట శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది

ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు

ప్రమాద కారణాలపై పోలీసుల దర్యాప్తు ప్రారంభం



హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం సమీపంలో ఆదివారం మధ్యాహ్నం ఓ ఎలక్ట్రిక్ కారులో మిగతా..2లో

## పవన్ పేషీపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని జనసేన ఆగ్రహం



★ వైసీపీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయం

★ పేషీలో సురేష్ అనే వ్యక్తి లేరని స్పష్టం చేసిన పార్టీ

★ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఈ దుష్ప్రచారం అని ఆరోపణ

★ ఆరోపణలు చేసిన, ప్రచురించిన వారిపై కేసులు పెడతామని హెచ్చరిక

★ రంగంలోకి దిగిన జనసేన పార్టీ న్యాయ విభాగం

## రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమం...

## పక్కపక్కనే కూర్చుని నవ్వులు చిందించిన చంద్రబాబు, రేవంత్...

● ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు జయంతి

● హైదరాబాద్‌లో రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం

● ఏడు రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి పురస్కారాలు

● హాజరైన ఉపరాష్ట్రపతి, కేంద్రమంత్రులు, తెలుగు రాష్ట్రాల సీఎంలు



హైదరాబాద్: గ్రూప్ సంస్థల వ్యవస్థాపక అధినేత రామోజీరావు జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రామోజీ ఫిలింసిటీలో రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, సినీ ప్రముఖులు మురళీమోహన్, బ్రహ్మానందం తదితరులు హాజరయ్యారు. జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, మానవ సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కళ-సంస్కృతి, యూత్ ఐకాన్, మహిళా సాధికారత వంటి ఏడు రంగాల్లో విశేష ప్రతిభ కనబర్చిన వారికి ఈ వేదికపై అవార్డులను ప్రదానం చేయనున్నారు. రామోజీరావు స్ఫూర్తిని కొనసాగిస్తూ వివిధ రంగాల్లో అద్భుతమైన కృషి చేసిన వారిని ఈ పురస్కారాలతో సత్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పక్కపక్కనే ఆసీనులై నవ్వుతూ మాట్లాడుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇద్దరు నేతలు నవ్వులు చిందిస్తూ ముచ్చటించుకుంటున్న దృశ్యాలు అందరి దృష్టిని ఆకర్షించాయి.

## ఏపీ అభివృద్ధి అంతా డొల్ల...

# చంద్రబాబు విజన్ ఇదేనా

● పెరుగుతున్న అప్పులు, పడిపోతున్న మూలధన వ్యయంపై ఆందోళన

● రెండంకెల అభివృద్ధి అబద్ధం, పన్నుల వసూళ్లు నిరాశాజనకం అన్న జగన్

● జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కేవలం 2.85 శాతం పెరిగాయని వెల్లడి

● కొద్ది కాలంలోనే రూ.2.06 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ



అమరావతి : వైసీపీ అధినేత జగన్... సీఎం చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ పూర్తిగా విఫలమైందని, ఆదాయం పడిపోతూ అప్పులు భారీగా పెరుగుతున్నాయని ఆరోపించారు. కాగ్ విడుదల చేసిన తాజా గణాంకాలను ఉటంకిస్తూ ఆయన ట్వీట్ చేశారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## రాజ్యాంగం వల్లే చాయ్‌వాలా ప్రధాని అయ్యారు

ఇటీవల చాలా మార్పులు వచ్చాయి. సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరూ రైటరే, ప్రతి ఒక్కరూ ఎడిటరే. సామాజిక మాధ్యమాలను వ్యక్తిత్వ హననానికి ఉపయోగించడం దురదృష్టకరం" అని సీఎం చంద్రబాబు అన్నారు. అద్భుతమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ మనకు అందించారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా మంగళగిరిలో హైకోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. భారత రాజ్యాంగం అందించే స్ఫూర్తి చాలా గొప్పదన్న ముఖ్యమంత్రి రాబోయే రోజుల్లో భారత్ అన్నిరంగాల్లో నిపుణులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2047కల్లా ప్రపంచంలో ప్రభావవంతమైన దేశంగా భారత్ మారుతుందని సీఎం వ్యాఖ్యానించారు. 'అద్భుతమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ మనకు ఇచ్చారు. ఓ ఛాయ్ వాలా మోదీ దేశానికి ప్రధాని కాగలిగారు. భారత రాజ్యాంగం అందించే స్ఫూర్తి చాలా గొప్పది. రాబోయే రోజుల్లో భారత్ అన్నిరంగాల్లో నిపుణులను అందిస్తుంది. 2014లో 11వ స్థానంలో ఉన్న భారత్ క్రమంగా అభివృద్ధి చెందింది. ప్రస్తుతం ప్రపంచంలోనే 4వ లార్జెస్ట్ ఎకనామీగా భారత్ ఎదిగింది. 2047 కల్లా ప్రపంచంలో ప్రభావవంతమైన దేశంగా భారత్ మారుతుంది. వ్యవస్థలోని లోపాలను సరిదిద్ది న్యాయవ్యవస్థ కీలక బాధ్యత వహిస్తోంది. సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరూ అభిప్రాయాలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తి హననానికి పాల్పడటం దురదృష్టకరం. హెల్తీ హ్యాపీ సొసైటీ స్థాపనే రాజ్యాంగం లక్ష్యం.

## పవన్ పేషీపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని జనసేన ఆగ్రహం

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయంపై వైసీపీ ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తోందని జనసేన పార్టీ తీవ్రంగా ఆరోపించింది. పేషీలో సురేష్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడని, అతడు అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని వైసీపీ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. ఈ నిరాధార ప్రచారంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు జనసేన ఒక ప్రకటనలో వెల్లడించింది. అసలు ఉప ముఖ్యమంత్రి పేషీలో సురేష్ అనే వ్యక్తి పనిచేయడం లేదని జనసేన స్పష్టం చేసింది. గతంలోనూ అనేక నిరాధార ఆరోపణలు చేసిన వైసీపీ, ఇప్పుడు ఏకంగా ఉప ముఖ్యమంత్రి కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని మండిపడింది. పవన్ కల్యాణ్ నిబద్ధత, పారదర్శకతపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తించేందుకే ఈ అసత్య ప్రచారానికి పాల్పడుతున్నారని ఆరోపించింది. ఈ తప్పుడు వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ పేర్కొంది. నిరాధార ఆరోపణలు చేసిన వారిపై, అలాగే నిజానిజాలు నిర్ధారించుకోకుండా వార్తలను ప్రచురించిన వారిపై కూడా కేసులు నమోదు చేసేందుకు తమ పార్టీ న్యాయ విభాగం సిద్ధంగా ఉందని ఆ ప్రకటనలో హెచ్చరించింది.

## మళ్లీ భారీ వర్షాలు..

దీని ప్రభావంతో సోమవారం.. నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అలాగే ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఏపీ ప్రజలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. మరోవైపు అక్టోబర్ చివరిలో మొంథా తుపాన్ కారణంగా ఆంధ్రప్రదేశ్ చిగురుటాకులా వణికింది. ఈ తుఫాన్ కారణంగా.. భారీగా ఆస్తి నష్టం సంభవించింది. లక్షలాది హెక్టార్లలోని పంట నీట మునిగింది. దాంతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బృందం.. ఇప్పటికే మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో పర్యటించింది. పంట నష్టంపై నివేదికను రూపొందించి కేంద్రానికి అందజేసింది. శ్రీలంక సమీపంలో నైరుతి బంగాళాఖాతంలో శనివారం అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించి తమిళనాడు వైపు కదలనుంది. దీని ప్రభావంతో బంగాళాఖాతం నుంచి తూర్పుగాలులు తమిళనాడుతోపాటు దానికి ఆనుకుని దక్షిణ కోస్తా, రాయలసీమ వైపు వీస్తున్నాయి. ఆదివారం దక్షిణ కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయి. సోమవారం నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అతిభారీ, ప్రకాశం, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ భారీవర్షాలు కురుస్తాయి. ఇక 18వ తేదీన నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే ఉత్తర కోస్తాలో పొడి వాతావరణం ఉంటుంది. మరోవైపు వాయవ్య భారతం నుంచి గాలులు కోస్తా, రాయలసీమ వరకు వీస్తుండడంతో చలి పెరిగింది. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఆరు డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి. అరకులోయలో 7, డుంబ్రిగుడలో 7.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న రెండు రోజుల్లో చలిగాలులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. కాగా, అల్పపీడనం రాగల 24గంటల్లో పశ్చిమ వాయవ్య దిశగా నెమ్మదిగా కదులుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అలాగే, ఈనెల 21న ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావంతో ఈనెల 24-27 తేదీల మధ్య కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియం వద్ద కాలిబూడిదైన ఎలక్ట్రిక్ కారు

అకస్మాత్తుగా మంటలు చెలరేగి కలకలం సృష్టించాయి. ఈ అగ్నిప్రమాదంలో కారు పూర్తిగా కాలి బూడిదైంది. మంటల తీవ్రతకు సమీపంలో పార్క్ చేసి ఉన్న మరో కారు కూడా పాక్షికంగా దెబ్బతింది. వివరాల్లోకి వెళితే, నారాయణగూడ పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పార్క్ చేసి ఉన్న ఓ ఎలక్ట్రిక్ కారు నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు వ్యాపించాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, సుమారు అరగంట పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటన కారణంగా ఆ ప్రాంతంలో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గాంధీనగర్, దోమలగూడ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ప్రమాద సమయంలో వాహనంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, సాంకేతిక లోపం ఏమైనా ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఓ సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. ఫోరెన్సిక్ బృందం ఆధారాలు సేకరించిన తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న తరుణంలో ఇలాంటి ఘటనలు వాహనదారుల్లో భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయి

## హిందువులు ఓటు బ్యాంకుగా మారాలని బండి సంజయ్ పిలుపు

బండి సంజయ్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం తర్వాత హిందువుల్లో కసి పెరిగిందని, ఇకనైనా మేల్కొని ఐక్యత చాటాలని ఆయన అన్నారు. కూకట్‌పల్లిలో నిర్వహించిన కాపు కులస్తుల కార్తిక వన భోజనాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో ముస్లింలకు కొమ్ముకాసే దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. మతం మార్చుకోవడం అంటే దేవుళ్లను మోసం చేయడమేనని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇతర మతాల్లోకి వెళ్లిన వారంతా 'ఘర్ వాపసీ' ద్వారా తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని కోరారు. అలా తిరిగి వచ్చేవారి కోసం హిందూ ధర్మ రక్షణ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని హామీ ఇచ్చారు. హిందువుగా పుట్టడం గర్వకారణమని, హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదని బండి సంజయ్ తెలిపారు. పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేస్తున్న ప్రచారం వల్ల ఇతర మతాల్లో చేరిన హిందువుల్లో పునరాలోచన మొదలైందన్నారు. మోసపోయి ఇతర మతాల్లోకి వెళ్లిన వారిని ఆదుకునే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. కులాలు తమ సామాజికవర్గ సంక్షేమం కోసం పనిచేస్తూనే, హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. హిందూ సనాతన ధర్మ రక్షణే తన జీవిత లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ట్రోల్ చేసిన ఆకాశ్ చోప్రా.. పాకిస్థాన్ పరువు తీశారుగా!

2017లో ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన తర్వాత పాకిస్థాన్ జట్టు ఇప్పటివరకు ఒక్క ఐసీసీ టోర్నీలోనూ విజేతగా నిలవలేదు. 2021 టీ20 ప్రపంచకప్‌లో సెమీస్, 2022లో ఫైనల్‌లో ఓటమి పాలైంది. ఇక 2023 వన్డే ప్రపంచకప్, 2024 టీ20 ప్రపంచకప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలలో పాకిస్థాన్ కనీసం గ్రూప్ దశ కూడా దాటలేకపోయింది. ఈ నేపథ్యంలోనే చోప్రా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## కర్మ హిట్స్ బ్యాక్ ట్వీట్‌పై స్పందించిన కవిత..

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్, బీజేపీలకు గట్టి షాక్ ఇచ్చాయి. బీఆర్ఎస్ నేతలైతే గెలుపు తమదే అంటూ గట్టి నమ్మకంతో ఉన్నారు. కానీ, ఫలితం వచ్చిన తర్వాత ఆ పార్టీ నేతలంతా షాక్‌కు గురయ్యారు. సిట్టింగ్ స్థానం తమదే అనుకుని ఎంతో ధీమాతో ఉన్నవారికి ప్రజా తీర్పు మింగుడు పడడం లేదు. అయితే, ఫలితాల రోజు ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన పోస్టు నెట్టింట వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. కర్మ హిట్స్ బ్యాక్ అంటూ ఆమె చేసిన ట్వీట్.. తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఆమె ఎవరిని ఉద్దేశించి ఆ పోస్టు పెట్టారనేది బహిరంగ రహస్యమే అయినా దానిపై తీవ్ర ఆసక్తి నెలకొంది. అయితే, తాజాగా కవిత ఆ పోస్టుపై స్పందించారు. కర్మ హిట్స్ బ్యాక్ అంటూ ఎవరిని ఉద్దేశించి ట్వీట్ చేశారంటూ మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. జై తెలంగాణ అంటూ కవిత సమాధానమిచ్చారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో ప్రజలు చెప్పిన వాటి ఆధారంగానే తాను ఆరోపణలు చేసినట్లు చెప్పుకొచ్చారు. తాను ఏసీ రూమ్‌లో కూర్చొని మాట్లాడడం లేదని.. తన ఆరోపణలకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ వివరణ ఇచ్చినందుకు సంతోషమని అన్నారు.

# ఏపీ అభివృద్ధి అంతా డొల్ల... చంద్రబాబు విజన్ ఇదేనా

మొదటి పేజి తరువాయి

"2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగానికి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన గణాంకాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో చాలా నిరుత్సాహకరమైన వృద్ధిని వెల్లడిస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు వేగంగా పెరుగుతాయని టీడీపీ, జనసేన ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు ఇది పూర్తి విరుద్ధంగా ఉంది. టీడీపీ కూటమి ప్రభుత్వ ఆర్థిక పనితీరును ఒక్కసారి పరిశీలిస్తే వారి వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో, రాష్ట్ర సొంత పన్నుల ఆదాయంలో గతేడాదితో పోలిస్తే కేవలం 7.03 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు వినియోగానికి అద్దం పడతాయి. ఈ రెండింటి ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం గతేడాది ఇదే సమయంతో పోలిస్తే కేవలం 2.85 శాతం మాత్రమే పెరిగింది. గత రెండేళ్ల (2023-24 నుంచి 2025-26) మొదటి అర్ధభాగంలో రాష్ట్ర సొంత పన్ను రాబడి వార్షిక వృద్ధి రేటు కేవలం 2.75 శాతంగా ఉంది. ఇది మరింత ఆందోళన కలిగించే విషయం. అయినా, రాష్ట్రం అద్భుతమైన



ఆర్థిక వృద్ధిని సాధిస్తోందని చంద్రబాబు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. 2024-25లో 12.02 శాతం, 2025-26లో 17.1 శాతం జీఎస్‌డీపీ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని వారు చెబుతున్నారు. ఈ స్థాయిలో వృద్ధి ఉంటే పన్నుల రాబడి కూడా 12 శాతం నుంచి 15 శాతం వరకు పెరగాలి. కానీ వాస్తవ వృద్ధి కేవలం 2.75 శాతం మాత్రమే. మరోవైపు, మూలధన వ్యయం గత రెండేళ్లలో మైనస్ 16 శాతం వార్షిక వృద్ధి రేటుతో క్షీణించడం మరింత బాధాకరం. 2019-24 మధ్య ఐదేళ్లలో రాష్ట్ర సొంత పన్ను రాబడి ఏటా సగటున 9.87 శాతం పెరిగింది. జీఎస్‌డీపీ వృద్ధి 10.23 శాతంగా నమోదైంది. ఆ గణాంకాలకు, ఇప్పటి వృద్ధికి పొంతన లేదు. మరి ఇంత తక్కువ రాబడి వృద్ధితో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు ఎలా చెప్పగలరు? ఈ ప్రభుత్వ హయాంలో వేగంగా దూసుకుపోతున్నది ఒక్క అప్పుల విషయంలోనే. ఇప్పటివరకు టీడీపీ కూటమి ప్రభుత్వం రూ. 2,06,959 కోట్లను అప్పుగా తీసుకుంది లేదా ఒప్పందాలు చేసుకుంది. ఇది గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పులో 62 శాతం అని గణాంకాలు చెబుతున్నాయి" అని జగన్ తన ట్వీట్ లో వివరించారు.

మొదటి పేజి తరువాయి

# రేవంత్‌పై రెచ్చిపోయిన కేటీఆర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో పత్తి రైతులకు భారీ నష్టం వాటిల్లుతోందని తెలిపారు. కనీస మద్దతు ధర కూడా పత్తి రైతుకు దక్కడం లేదన్నారు.

ఆ పరిణామాలన్నీ కళ్లముందు కదలాడాయి: వెంకయ్య నాయుడు

నెల రోజుల్లో కేవలం 1.12 లక్షల టన్నుల పత్తి కొనుగోలు, 28 లక్షల టన్నుల లక్ష్యం కంటే కొనుగోళ్లు అతి తక్కువగా ఉండటం రాష్ట్రంలో నెలకొన్న పత్తికొనుగుల సంక్షోభానికి నిదర్శనం అన్నారు. ఈ అంశంలో వెంటనే కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని పత్తి రైతులు తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకోవడానికి దిక్కులేని పరిస్థితి నెలకొనడంపై కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని రైతుల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ సంక్షోభానికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ మరియు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల ఉమ్మడి నిర్లక్ష్యమేనని మండిపడ్డారు. ఈ రెండు ప్రభుత్వాల నిర్లక్ష్యం పత్తి రైతులకు శాపంగా మారిందని ఆయన పేర్కొన్నారు. దాదాపు 50 లక్షల ఎకరాల పత్తి పంట పండించిన రైతన్నలు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉంటే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రభుత్వాలు మొద్దు నిద్రలో ఉన్నాయని మండిపడ్డారు.

### చట్టానికి ఎవరూ అతీతులు కాదు.. 'ఐ-బొమ్మ' రవి తండ్రి షాకింగ్ కామెంట్స్

ఇప్పటికైనా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు ఎంపీలు ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావాలన్నారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా చొరవ చూపించి కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో చర్చించి రాష్ట్ర రైతన్నల సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. అడ్డగోలు నిబంధనలతో, కుంటి సాకులతో కొనుగోలు ఆపివేసిన సీసీఐ వైఖరిని కేటీఆర్ తీవ్రంగా ఎండగట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వలన రైతన్నకు కనీస మద్దతు ధర కూడా దొరకడం లేదని, తీవ్రమైన వర్షాల వలన ఇప్పటికే పంట నష్టం వలన ఇబ్బందులు పడుతున్న రైతన్నలు మిగిలిన పంటను కూడా అమ్ముకోలేక నష్టాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని దాదాపు 50 లక్షల ఎకరాల్లో పత్తి పండిస్తున్న రైతన్నలను పట్టించుకోకుండా బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టారు. పత్తి కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 60 సార్లు ఢిల్లీకి వెళ్లినా, రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ మరియు కాంగ్రెస్ ఎంపీలు ఎవరూ కూడా తెలంగాణ పత్తి రైతుల సమస్యను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### విద్యుత్ ఆఫీస్‌లో మందు పార్టీ.. ముగ్గురూ సస్పెండ్



రైతులకు అండగా నిలబడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంలోని లక్షల మంది రైతన్నలు తమ పత్తిని కొనుగోలు చేసే దిక్కులేక ఆందోళన చేస్తున్న రేవంత్ రెడ్డి ఇప్పటివరకు కనీసం స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. ప్రస్తుతం పత్తికి క్వింటాల్‌కు రూ. 8,110 కనీస మద్దతు ధర (%మీరా%) ఉన్నప్పటికీ, బహిరంగ మార్కెట్‌లో రైతులు కేవలం రూ. 6,000 నుండి రూ. 7,000 రూపాయలు మాత్రమే రైతులకు దక్కడం అత్యంత కష్టంగా మారిందన్నారు. దీనివల్ల ప్రతి క్వింటాల్‌పై రైతులు దాదాపు రూ. 2,000 వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో కురిసిన ఎడతెగని వర్షాల కారణంగా పత్తి తడిసిపోయి, తేమ శాతం పెరిగి రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారని, మరోవైపు ఇదే సాకును చూపించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తేమ ఎక్కువగా ఉన్న పత్తి కొనుగోలును చేయకుండా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. రైతుల విజ్ఞప్తులను ఏమాత్రం పట్టించుకోకపోవడం రైతుల పట్ల ప్రభుత్వాలకు ఉన్న ఉదాసీనతకు నిదర్శనం అన్నారు.

# ఢిల్లీ పేలుళ్ల తర్వాత.. ఆ 12 మంది వైద్యుల ఫోన్లు స్విచ్ఛాఫ్..

మొదటి పేజి తరువాయి



బాంబు పేలుడు కేసులో దర్యాప్తు సంస్థలు కీలక ఆధారాలను కనుగొన్నారు. అరెస్టయిన అనుమానిత డాక్టర్ ముజమ్మిల్ ఫోన్ కాల్ డిటైల్ రికార్డ్ భారీ వైట్‌కాలర్ టెర్రర్ మాడ్యూల్ నెట్‌వర్క్‌కు సంబంధించిన సమాచారం బయటపెట్టింది. దర్యాప్తును ప్రారంభించిన ఏజెన్సీలు.. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం.. దర్యాప్తు సంస్థలు వైట్‌కాలర్ టెర్రర్ మాడ్యూల్కు సంబంధించి సుదీర్ఘ జాబితాను సిద్ధం చేశాయి. ఇందులో అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయంలో చదివి అక్కడ పనిచేసిన పెద్ద సంఖ్యలో వైద్యులు ఉన్నారు. బాంబు పేలుడు జరిగినప్పటి నుంచి ఈ వైద్యులలో చాలా మంది ఫోన్లు స్విచ్ ఆఫ్ అయ్యాయి. జైష్‌తో సంబంధం ఉన్న డజనుకు మందికిపైగా వైద్యుల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. డాక్టర్ షాహీన్ ఫోన్ నుంచి దర్యాప్తు సంస్థలు అనేక ఆధారాలను గుర్తించారు. అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయం యాజమాన్యంలోని భూమిపై అధికారులు సమగ్ర దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో ఫరీదాబాద్ పోలీస్ సీఐఏ పత్రాలను పరిశీలించడానికి విశ్వవిద్యాలయ యజమానిని, ట్రస్ట్ కార్యాలయానికి వెళ్లింది.

### పాకిస్తాన్ హ్యాండ్లర్లతో..

అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయ యజమాని జావేద్ అహ్మద్ సిద్ధిఖీ నివాసం ఉండగా.. చారిటబుల్ ట్రస్ట్ సైతం అక్కడే ఉంది. ఫిరోజ్‌పూర్ ఝిర్కాకు చెందిన డాక్టర్ మొహమ్మద్, నుహ్‌కు చెందిన డాక్టర్ రిహాన్, పున్హానాలోని సున్హేడా గ్రామానికి చెందిన డాక్టర్ ముస్తాకీమ్‌లను పోలీసులు ప్రశ్నించేందుకు అదుపులోకి తీసుకొని శనివారం రాత్రి ఆలస్యంగా అరెస్టు చేశారు. నివేదికల ప్రకారం, నవంబర్ 15న అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయంలో మహ్మద్ విధుల్లో చేరాల్సి ఉంది. కానీ, ఆ సమయానికి ముందే ఢిల్లీలో పేలుడు జరిగింది. అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయ వైద్యులు, సిబ్బంది విద్యార్థులను కశ్మీర్ బనేగా దారుల్ ఇస్లాం, షరియత్-బలిదానం నినాదాలతో బ్రెయిన్ వాష్ చేస్తున్నారు. ఈ నినాదాలు ఉగ్రవాద సంస్థ అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్‌కు చెందినవి. పాకిస్తాన్‌లో ఉంటున్న హ్యాండ్లర్లు ఢిల్లీకి సమీపంలో ఉన్న అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన ఈ నినాదాల ద్వారా దేశ రాజధానిని, చుట్టు పక్కల ప్రాంతాలను భయభ్రాంతులకు గురి చేయడానికి కుట్రపన్నారు.

### ఆ నినాదాలతో బ్రెయిన్ వాష్..

పాక్ హ్యాండ్లర్లు ఈ నినాదాలను డాక్టర్ ముజామిల్, డాక్టర్ ఉమర్ సహచరులకు చెప్పేవారు. ఆ తర్వాత ఈ వైద్యులంతా కలిసి సిబ్బంది, విద్యార్థులను నినాదాలు చెప్పి తప్పుదారి పట్టించేవారు. ఉగ్రవాద సంస్థ ఈ నినాదాలలో ప్రత్యేకంగా కశ్మీర్‌ను ప్రస్తావించిందని దర్యాప్తు సంస్థలోని అధికారిక వర్గాలు తెలిపాయి. కశ్మీర్ స్థానికులైన ఈ వైద్యులు కశ్మీర్ గురించి వారి సొంత సూచనల ద్వారా ఆకర్షిస్తారని నిర్ధారించారు. తత్ఫలితంగా ఉగ్రవాదులు, పాకిస్తాన్ హ్యాండ్లర్లు మొదట డాక్టర్ షాహీన్‌ను, తర్వాత డాక్టర్ ముజామిల్, డాక్టర్ ఉమర్‌ను సంప్రదించారు. డాక్టర్ ముజామిల్ పాకిస్తాన్ హ్యాండ్లర్‌కు కీలకమైన లింక్. డబ్బులు డెలివరీ చేసే బాధ్యతలు చూసుకునేవాడు. దాంతో పాటు పేలుడు పదార్థాలు కొనుగోలు చేయడం, నిల్వ చేయడం చేసేవాడు. ముజామిల్ పేలుడు పదార్థాలను రెండు ప్రదేశాల్లో దాచినట్లుగా గుర్తించారు. అక్టోబర్ 30న ముజామిల్‌ను అరెస్టు చేసిన తర్వాత పాక్ హ్యాండ్లర్ డాక్టర్ ఒమర్‌తో లైవ్ కాంటాక్ట్‌లోకి వెళ్లగా.. ఆ తర్వాత మొబైల్ ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేశాడు. సోషల్ మీడియా ద్వారా పాకిస్తానీ హ్యాండ్లర్‌తో మాట్లాడుతూ వచ్చాడు. సుమారు పదిరోజుల పాటు పాక్ హ్యాండ్లర్, షరియా, కశ్మీర్ బలిదానం నినాదంతో అతని బ్రెయిన్ వాష్ చేశాడు. దర్యాప్తు సంస్థ వివరాల ప్రకారం.. డాక్టర్ ఒమర్, పాకిస్తానీ హ్యాండ్లర్ ప్రతిరోజూ వీడియో కాల్ ద్వారా అనేకసార్లు మాట్లాడుకున్నారు. నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో బాంబు పేల్చి.. చివరికి ప్రాణాలు కోల్పోయాడు.

# సంగీతం నుంచి ప్రజాసేవ దాకా ఓ స్ఫూర్తిదాయక ప్రయాణం

బిహార్ నేలపై సాధారణ కుటుంబంలో పెరిగిన మైథిలి ప్రయాణం, ప్రతిభకు అవకాశాలు దొరికితే జీవితం ఎంత అద్భుతంగా మారగలదో చూపిస్తుంది. సంగీతం ఆమెకు సాధన మాత్రమే కాదు, ప్రజల గుండెలతో కలిసే మార్గమైంది. ఆ మార్గమే ఆమెను ప్రజల మధ్య నమ్మకమైన యువ ప్రతినిధిగా నిలబెట్టింది.

విద్యార్థి సంఘాలు.. విద్యార్థుల శ్రేయస్సుకేనా!!

### పాటల ద్వారా ఇంటింటికి చేరి..

బిహార్ నేల సంస్కృతిని హృదయంలో దాచుకున్న మైథిలి జీవితగాథ చూస్తే, సంగీతం మనుష్యులను ఎంత దూరం తీసుకెళ్లగలదో మరోసారి స్పష్టమవుతుంది. పల్లె జీవనశైలిలో నిక్షిప్తమైన స్వభావ సౌందర్యం, ప్రాంతీయ అనుభూతుల నేపథ్యం.. ఈ రెండు ఆమె వ్యక్తిత్వాన్ని మలిచిన ప్రధాన శక్తులు. మైథిలి గానంలో కనిపించే పల్లె వాసనలు, సంస్కృతిక మాధుర్యం, మనుషుల నిజజీవిత అనుభూతుల ప్రతిధ్వని.. ఇవి అన్నీ కలిసి ఆమె స్వరాన్ని ప్రత్యేకతగా నిలబెట్టాయి. ఈ స్వరాల్లోని పల్లె కథలు ఆమెను ప్రజల మనసుల దరిచేర్చాయి. పాటల ద్వారా ఇంటింటికీ చేరిన ఆమె, మాటల్లో చెప్పకపోయినా భావాల్లో ప్రజల సమస్యలను గ్రహించే దృష్టి పొందింది. సంగీతం ఆమెకు కళ మాత్రమే కాదు.. ప్రజల్ని ప్రజలతో కలిపే దృఢమైన వంతెన అని ఆమె అనుభవం తెలిపింది.

పత్రికా స్వేచ్ఛే ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు.. జాతీయ పత్రికా దినోత్సవం సందేశం

### సంగీతం నుంచి ప్రజాసేవ దాకా...

ప్రతి రోజూ జీవనంలో ఎదురయ్యే చిన్న చిన్న కష్టాలను అర్థం చేసుకునే చూపు, ప్రజల హృదయాన్ని వినగలిగే చెవులు.. ఈ రెండు మైథిలి వ్యక్తిత్వానికి ప్రధాన ఆధారాలు. సంగీత ప్రయాణంలో ఆమెకు వచ్చిన ప్రేమ, ఆదరణ, విశ్వాసం.. ఇవి ఆమెను సహజంగానే ప్రజా సేవ వైపు దారితీశాయి. మైథిలి పాటల్లో కనిపించే పల్లె మాటలు, నేలపట్ల మమకారం, నిష్కళంకమైన భావాలు ప్రజల్లో తీవ్ర అనుబంధాన్ని సృష్టించాయి. అలీనగర్ పరిసరాల్లో ఆమెకందిన ఆదరణ కేవలం కళాకారిణిగా మాత్రమే కాదు.. తమలోని నిజాయితీగల యువతిగా కూడా ఈ ప్రజాభిమానమే ఆమె అడుగులకు



ప్రజాస్వామిక వేదికవైపు కొత్త మార్గం చూపింది. ఎన్నికల సమయంలో ఆమె ప్రదర్శించిన వినయపూర్వకత, సూటితనం, ప్రాంతంలోని ప్రతి వ్యక్తిని గౌరవంగా చూడగల శైలి.. ఈ అన్నీ ప్రజల హృదయాల్లో ఆమె పట్ల విశ్వాసాన్ని బలపరిచాయి.

### అభివృద్ధి గెలిచింది.. బీహార్‌లో ఎన్డీఏ డబుల్ సెంచరీ!

### ఆమె గెలుపు పల్లెలకు పండుగ..

దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో యువత రాజకీయాల్లోకి అడుగు పెడుతున్నప్పటికీ, ఇరవైయైదేళ్ల వయసులోనే ప్రజల విశ్వాసాన్ని సాధించడం అరుదైన ఘట్టం. బిహార్ చరిత్రలోనే కాక, దేశ రాజకీయ పరిణామాల్లో కూడా ఇటువంటి విజయాలు చాలా అరుదు. మైథిలి గెలుపు ప్రకటించిన రోజు, అలీనగర్ చిన్న పల్లెలన్నీ పండుగలా మారాయి. ప్రజలు ఆమెను గాయని అనే పరిచయం దాటి, తమ బాధలను అర్థం చేసుకుని స్పందించగల ప్రతినిధిగా చూడటం ప్రారంభించారు. ఈ విజయం ఆమె వ్యక్తిగత సాధన మాత్రమే కాదు.. కళ, సంస్కృతి, ప్రజల పట్ల నిజమైన ప్రేమ కలిసినప్పుడు నాయకత్వం సహజంగానే పుట్టుకొస్తుందనే సందేశం కూడా ఇచ్చింది.

### సానుభూతి కంటే.. స్థానికత గెలిచింది!

### మైథిలి చూపిన మార్గం..

నేటి మారుతున్న సమాజంలో యువతకు చూపించాల్సిన మార్గం ఏమిటో మైథిలి కథ స్పష్టంగా చెబుతోంది. ప్రతిభ ఉంటే వేదికలు దొరుకుతాయి, నిజమైన మనసు ఉంటే ప్రజలు నమ్ముతారు, క్రమశిక్షణ ఉంటే ప్రయాణం దూరం సాగుతుంది. ఆమె కథ సందిగ్ధంలో ఉన్న ఎన్నో యువ హృదయాలకు స్ఫూర్తి. నేల పట్ల ప్రేమ, సంస్కృతిపై గౌరవం, ప్రజల మాటలు వినగలిగే సున్నిత స్వభావం.. ఇవి కలిసినపుడే నిజమైన నాయకత్వం పుడుతుందని ఆమె చూపించింది. సమాజం ఎదురు చూస్తున్నది పెద్ద మాటల నాయకులను కాదు.. ప్రజల హృదయాన్ని వినగల వ్యక్తిత్వాలను. అలాంటి యువత పెరిగితేనే మన దేశ భవిష్యత్తు దృఢంగా నిలుస్తుంది. రాబోయే కాలంలో ఆమె చూపించిన ఈ మార్గం మరింతగా యువతకు దిశానిర్దేశం చేస్తుందని నమ్మవచ్చు.

# కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా ఎలుక రామస్వామి



**అక్షర విజేత ఇల్లంతకుంట :** కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి గ్రామానికి చెందిన ఎలుక రామస్వామిని నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఆదేశానుసారం ఎలుక రామస్వామిని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎలుక రామస్వామి మాట్లాడుతూ తన నియామకమానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యకర్తలను సమీకరించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# కార్తీక మాస మహా రుద్ర యాగం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ఎమ్మెల్యే రేవూరి

## మహా రుద్ర యాగ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి







**అక్షర విజేత: హనుమకొండ/పరకాల :** ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు నవంబర్ 17వ తారీకు (సోమవారం) నాడు నిర్వహించనున్న మహా రుద్ర యాగ ఏర్పాట్లను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అధికారులు, నిర్వాహకులు, సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీటి, ఫైర్ సేఫ్టీ,అన్నదానం,వంటి సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అంతకుముందు బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కావున భక్తులు అధిక సంఖ్యలో ఈ మహారుద్రయాగ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# అమీన్ పూర్ సాయి భగవాన్ కాలనీ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు..





**అమీన్ పూర్, నవంబర్ 16 అక్షర విజేత పటాన్చెరు :** అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి భగవాన్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా వనభోజనాలను ఆదివారం నాడు ఇక్రిశాట్ లో నిర్వహించారు. కుల , మతాలకు అతీతంగా నిర్వహించిన ఈ వేడుకలో కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. రవీందర్ రెడ్డి, రాజ్ దీపక్ సింగ్, శ్రీకాంత్ రెడ్డి, రాజశేఖర్, సతీష్ తదితరులు నిర్వహించిన ఈ వనభోజన కార్యక్రమం కాలనీ ఏకతకు ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుత కార్తీక మాసం వచ్చిందంటే మా కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా భక్తి పాటలు ఆలపించి,సామూహికంగా భోజనాలు చేశారు. అనంతరం ఆటలు ఆడుతూ పాటలు పాడారు .అందరితో కలసి జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. పచ్చని వాతావరణంలో చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని, ఆధ్యాత్మికతతో పాటు వినోదాన్ని ఆస్వాదించారు. భక్తి పాటలు, సరదా ఆటలు, ప్రార్థనలతో కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా సాగింది. ఇక ముందు కూడా కాలనీ ఏకతను పెంపొందించే మరిన్ని కార్యక్రమాలను స్వచ్ఛందంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ నివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని వనభోజనాలను విజయవంతం చేశారు.

# తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు స్వచ్ఛంద పదవీ విరమణ



**అక్షర విజేత ఖమ్మం:-** టి ఎస్ ఎం ఈ ఎస్ ఏ సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న షేక్. హసన్ యూనియన్ కార్యక్రమలో వ్యక్తిగత కారణాల వల్ల సమయాన్ని కేటాయించడం సాధ్యం కాకపోవడంతో స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకున్నారని సభ్యులకు తెలియజేశారు. ఈ నేపథ్యంలో షేక్ సలీం, గౌరవ అధ్యక్షులు, షేక్ హస్సన్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్ డి జిలాని, జనరల్ సెక్రటరీ, ఆధ్వర్యంలో ఈ ఉదయం 11:00 గంటలకు నిర్వహించిన ఈసీ సమావేశంలో సభ్యులు ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. సంఘ నియమాలు మరియు విధానాల ప్రకారం నిర్వహించిన సభ్యుల సమావేశంలో, అందరూ ఏకగ్రీవంగా క్రింది పదవులను ఎన్నుకున్నారు: అధ్యక్షుడు: మొహమ్మద్ అస్లాం ఖాన్,అసోసియేట్ అధ్యక్షుడు: శేక్ యాకుబ్ పాషా,వైస్ ప్రెసిడెంట్ –I మొహమ్మద్ అబ్దుల్ గఫూర్, వైస్ ప్రెసిడెంట్ –I : షేక్ సొందు

**జాయింట్ సెక్రటరీ:-** షేక్ జానీ మియా,ఐటీ సెక్రటరీ:- ఎండ్ యాకుబ్ పాషా,ఐటీ కార్యదర్శి: శేక్ జాని.

# ముగిసిన 103 వ ధారూర్ మెథడిస్ట్ జాతర

## వచ్చే ఏడాది వరకు భక్తులకు మరిన్ని సౌకర్యాలు

## దారుర్ మేథడిస్ట్ జాతర చైర్మన్ బిషఫ్ ఏ.సిమెన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా దారూర్ మండల కేంద్రంకు సమీపంలో ఉన్న 103వ క్రిస్టియన్ జాతర అదివారంతో ముగిసిందని దారుర్ మేథడిస్ట్ జాతర చైర్మన్ బిషాఫ్ ఏ.సిమెన్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...103 సంవత్సరాలుగా జరుగుతున్న దారుర్ మేథడిస్ట్ క్రిస్టియన్ జాతర ఈ ఏడాది ఎంతో ఘనంగా జరిగిందన్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా షెడ్లు ఏర్పాటు చేశామన్నారు. భక్తులు దేవుని స్మరించుకునేందుకు దేశ విదేశాల నుంచి వచ్చారని చెప్పారు. వచ్చే ఏడాది జాతర మరింత సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. దేవుని పేరుతో భక్తులు సమర్పించిన కానుకలు దుర్వినియోగం కాకుండా చూస్తామని చెప్పారు. ప్రతి ఏడాది భక్తుల రద్దీ పెరుగుతుందని,దానికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిషాఫ్ అనిల్,మిస్టర్ విలియం కుమార్,ఈమనియల్,రెవరెండ్ ఎ.స్టీవెన్,సన్నీ,విక్కీ,మార్క్ తదితరులు ఉన్నారు.

# ఇంటి ముందు మినీ ట్రాన్స్ఫారం.!

## ప్రమాదమని తెలిసిన పట్టించుకోని గోపాల్పేట్ విద్యుత్ అధికారులు..!!

## జాతీయ దినపత్రిక అక్షర విజేత కెమెరాకు చిక్కిన చిత్రం

## ఎదుట్ల గ్రామంలో ఇది పరిస్థితి





**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి:** వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండల పరిధిలోని ఏదుట్ల గ్రామంలో ఓ ఇంటి ముందు మినీ ట్రాన్స్ఫారం ప్రమాదకరంగా మారి మూడు రోడ్లు కలిసే చోట ఇబ్బందికరంగా మారింది పైగా ఆ ఇంటి వాతావరణం లో ప్రమాదకరంగా ఉంది ఎప్పుడు ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి చిన్న చిన్న పిల్లలు అక్కడ ఆడుకుంటూ ఉంటారు స్కూల్ కూడా ఉంది అటుగా వెళ్లే బాటసారిలు ప్రధాన రహదారి కూడా ఉంది ఇదంతా మాకెందుకులే అనే విధంగా విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడం గామనార్యం వీటి పైన జిల్లా ఉన్నత అధికారులు చర్య తీసుకొని తగు పరిష్కారం చేస్తారని ఏదుట్ల గ్రామ వాసులు చేతులు జోడించి వేడుకుంటున్నారు. ఈ విషయం జాతీయ దినపత్రిక అక్షర విజేత తమ కెమెరాలో బంధించింది

# సనాతన ధర్మం,భక్తి భావాన్ని పెంపొందించాలి





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** శ్రీ సంతోషిమాత దేవాలయం నూతన కమిటీ సనాతన ధర్మం, ప్రజల్లోభక్తి భావాన్ని పెంపొందించాలని శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానం అనుబంధ దేవాలయాల ధర్మాధికారి ఏం.ఎల్.ఆర్ గుప్తా తెలిపారు. ఆదివారం శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానం అనుబంధము గా ఉన్న సూర్యాపేట శ్రీ సంతోషిమాత దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం శ్రీ సంతోషిమాత దేవాలయ ఆధ్యాత్మిక గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన నూతన కమిటీ చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన దేవాలయ కమిటీ ఐకమత్యంగా దేవాలయ అభివృద్ధి కి సహకరించాలన్నారు. ఏలాంటి అవినీతి,పక్షపాతం లేకుండా కమిటీ సేవలు అందించాలన్నారు. దేవాలయ గౌరవ సలహా దారులుగా సీనియర్ న్యాయవాది జే.శశిధర్ గౌరవ అధ్యక్షులు గా నూక వెంకటేశం గుప్త అధ్యక్షులుగా బ్రహ్మాండ్ల పల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి గా పబ్బా ప్రకాశరావు కోశాధికారి గా కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు గా పాలవరపు రామమూర్తి, తాళ్లపల్లి రామయ్య కన్వీనర్ గా నరేంద్రుని విద్యాసాగర్ రావు కో కన్వీనర్ గా బోనగిరి విజయ్ కుమార్ సహాయ కార్యదర్శులుగా యమా వెంకటేశ్వర్లు, గోపారపు రాజు, బ్రాహ్మణుల పల్లి బాలచంద్రుడు సంయుక్త కార్యదర్శులుగా ఉప్పల రమేష్, బ్రాహ్మండ్ల పల్లి దేవిదత్తు, దేవరశెట్టి సోమయ్య మహంకాళి ఉపేందర్ సభ్యులుగా బెలిదే శ్రీనివాస్, బ్రాహ్మణులపల్లి మనోహర్, పుష్పగిరి సేవాదళం సభ్యులుగా రత్నమాల, బి.సంతోష్, బజ్జూరి శ్రీనివాస్, చింత వెంకన్న, ముదిరెడ్డి లింగారెడ్డి , చేపూరి సంతోష్ రామ్ కుమార్, దేవరశెట్టి శ్రీకాంత్ లు ప్రమాణ స్వీకారం చేశారు.

# లాటరీల పేరుతో ఆర్థికపరమైన మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు

## నరసింహా ఐపీఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** స్థిరాస్తి భూములకు లాటరీలు నిర్వహిస్తూ ఆర్థికపరమైన మోసాలకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లాలో అక్కడక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మరికొంతమంది వ్యవస్థీకృతంగా ఏర్పడి "1000 కట్టు, ఫ్లాటుపట్టు" అంటూ లాటరీ నిర్వహిస్తున్నారని ఇది చట్టపరంగా నేరమని ఎస్పీ తెలిపారు. ఇది వ్యవస్థీకృతమైన ఆర్థిక మోసం అని అన్నారు. ఇలాంటివి పోలీసు దృష్టికి రావడంతో కొంతమందిని ఇలాంటివి మోసపూరితమైన ఆర్థిక నేరమని హెచ్చరించామని మల్ల ఇలాంటి నేరాలకు ఎవరైనా పాల్పడితే అలాంటి వారుపై చట్ట పరంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలిపారు. ఇలాంటి లాటరీలకు ప్రజలు డబ్బు కట్టి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.

# బీసీ రిజర్వేషన్లను చట్టపరంగా ఇవ్వాలి

## బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ లింగయ్య యాదవ్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** బీసీలకు 42% విద్య ,ఉద్యోగ, రాజకీయ రంగాలలో కల్పించాలని బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ వీరబోయిన లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు.

**ఈ సందర్భంగా లింగయ్య యాదవ్ మాట్లాడుతూ**

బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్స్ పార్టీ పరగం వద్దు చట్ట పరంగా ఇవ్వాలన్నారు. స్థానిక సూర్యాపేట జిల్లా కేంద్రంలో 60 పీట్ల రోడ్ లో మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది . అదేవిధంగా బీసీలకు రిజర్వేషన్లపై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి , కాంగ్రెస్ పార్టీ వచ్చే పార్లమెంట్ సమావేశాలలో పార్లమెంటులో ప్రైవేట్ బిల్ పెట్టాలన్నారు ,లేని పక్షంలో ఢిల్లీలోని ఏఐ సి సి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం . దేశానికి స్వతంత్రం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఏలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదు , బీసీ అభివృద్ధి చెందుతూనే ఈ దేశం అభివృద్ధి చెందుతుందన్నారు . ఈ ర్యాలీ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు మహేష్ చారి, బీసీ యువజన సంఘం నేత రమేష్ యాదవ్,వీరేష్, మేడిపల్లి వంశీ, దాసరి శశాంక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# అనాధాశ్రమానికి రూ .6 లక్షల విలువగల వాహన వితరణ చేసిన ఎమ్మెల్యే

## గొప్ప మనసు చాటుకున్న ఎమ్మెల్యే.

## ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేసిన అన్నదాశ్రమ నిర్వాహకులు.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. చిట్యాల చేయూత అనాధాశ్రమానికి తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు సాయి రెడ్డి, వెంకటమ్మ జ్ఞాపకార్థం రూ 6 లక్షల విలువ గల వాహనాన్ని అందించారు. కన్నతల్లిదండ్రులను సరిగా చూసుకొని ఈరోజుల్లో తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆశ్రమానికి వాహనాన్ని అందించి ఎమ్మెల్యే తన గొప్ప మనసును చాటుకున్నారని చేయూత అనాధాశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి. వాపోయారు. చేయూత అనాధాశ్రమం నుంచి గ్రామాలలోని అనాధ వృద్ధులకు భోజనాన్ని అందించేందుకు ఈ వాహనాన్ని ఉపయోగించినట్లు నిర్వాహకుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. మానవత్వం గల ఇలాంటి గొప్ప నాయకులు కలకాలం ప్రజాసేవలోనే ఉండాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, చిన్నమందడి మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, అంకుర్ వెంకటరెడ్డి, ఆర్యభవన్ శ్రీనివాస్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారికి ఆదిత్య కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, లక్కాకుల సతీష్, సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్ల బోనస్‌ను రైతు ఖాతాలో వెంటనే జమ చేయాలి

## టిఆర్ఎస్ ఆత్మ కమిటీ మాజీ అధ్యక్షులు మెదక్ సాయి రెడ్డి






**అక్షర విజేత మెదక్ :** యాసంగి, వానకాలం రెండు సీజన్లలో సన్న వరి సాగుకు ప్రకటించిన బోనస్ రైతుల ఖాతాల్లో వీలైనంత త్వరగా జమ చేయాలని మెదక్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ ఆత్మ కమిటీ మాజీ అధ్యక్షులు సాయి రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. క్వింటాల్ కు రూ. 500 చొప్పున ు యాసంగికి రూ. 500, చొప్పున వానకాలానికి మరో రూ. 500 కలిపి, మొత్తం రూ. 1000 బోనస్‌ను అందజేస్తే రైతులకు పెద్ద ఉపశమనం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పలు ప్రాంతాల్లో సన్న వరి సాగు రైతుల ముఖ్య ఆదారాం. వర్షాభావం, ఖర్చుల పెరుగుదల, శ్రమతో కూడిన వ్యవసాయ విధానంలో రైతులు పండించిన ధాన్యానికి బోనస్ రూపంలో ప్రభుత్వం చేస్తున్న సాయాన్ని వారు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. వ్యవసాయానికి వచ్చిన ఖర్చులను సర్దుబాటు చేసుకుని, కొత్త సాగు పనులు ప్రారంభించేందుకు ఈ బోనస్ రైతులకు బలమైన ఆర్థిక తోడ్పాటు అవుతుందని అన్నారు. రైతులు పంట పండించడమే కాకుండా, వర్షాలు, కార్మికులు, విత్తనాలు, ఎరువులు వంటి అనేక అంశాలను ఎదుర్కొంటారని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో ధాన్యం అమ్మకాల అనంతరం రావాల్సిన బోనస్ త్వరగా అందితేనే వ్యవసాయ చక్రం సజావుగా కొనసాగుతుందని చెప్పారు. సాయి రెడ్డి మాట్లాడుతూ "రైతులు అన్నదాతలు. వారు ఆరోగ్యంగా, ఆర్థికంగా బలంగా ఉంటేనే రాష్ట్రపు అభివృద్ధి బలపడుతుంది" అని అన్నారు. రైతులకు బోనస్ సమయానికి అందిస్తేఅప్పు భారం తగ్గుతుంది తదుపరి పంట ప్రణాళికలు సాఫీగా సాగుతాయి కుటుంబ అవసరాలు తీర్చుకోవచ్చు మార్కెటింగ్‌పై నమ్మకం పెరుగుతుంది అన్నారు

# దళిత యువకు డు రాజ శేఖర్ ను దారుణ హత్య చేసిన నిందితులను ఎన్కౌంటర్ చేయాలి

## రాజ శేఖర్ తండ్రి ఎర్ర మల్లేష్ ని పరామర్శించిన

## షాద్ నగర్ దళిత నేతలు జాంగారి రవి, సింగపాగ అనిల్ కుమార్.



**అక్షర విజేత షాద్నగర్ :** ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన రాజ శేఖర్ అతని తమ్ముడు చంద్రశేఖర్ అదే గ్రామానికి చెందిన బీసీ అమ్మాయిని కులాంతర వివాహం చేసుకున్నాడని అమ్మాయి తండ్రి కావలి వెంకటేష్ ఇంకా గుర్తుతెలియని వ్యక్తులు ఈ నెల 12 బుధవారం రోజు అర్ధ రాత్రి 11 గంటలకు అతని ఇంటి నుంచి బలవంతంగా తీసుకెళ్లారు. రాజశేఖర్ కుటుంబ సభ్యులు 100కి ఫోన్ చేసి సమాచారం మరియు పిర్యాదు చేశారు. ఈరోజు రాజశేఖర్ మృతదేహం మహబూబ్ నగర్ అడవుల్లో దొరికింది అతన్ని పూర్తిగా కాల్చివేశారు. ఎల్లంపల్లి కావాలి. వెంకటేష్ మరియు హత్యచేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయడంతో ,పాటు బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా రాజ శేఖర్ తండ్రి ఎర్ర మల్లేష్ ని దళిత నేతలు జాం గారి రవి, సింగ పాగ అనిల్ కుమార్ పరామర్శించారు కుల అహంకారం తో దళిత యువకున్ని దారుణ హత్య చేసిన దోషులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పోలీసులను షాద్ నగర్ దళిత యువ నేత జాంగారి రవి , సింగ పాగ అనిల్ కుమార్, సింగ పాగ రవి, రాజ్ కుమార్, పురుషోత్తం డిమాండ్ చేశారు..

# దళిత యువకుడి హత్యను నిరసిస్తూ ఎల్లంపల్లి గ్రామానికి బీఎస్పీ పార్టీ నాయకులు రాక

హత్య చేసిన నిందితులను తక్షణమే పోలీసులు అరెస్టు చేయాలి.

సమాజంలో కులవివక్షత ఉందనడానికి ఈ హత్యా సాక్ష్యం.

కులమని రోగంతో ఒక మనిషిని మరొక మనిషి చంపుతున్నారు. సమాజంలో ఉన్న అన్ని కుల సంఘాలు రాజకీయ పార్టీలు స్పందించాలి.

ఈ హత్య కు సంబంధించిన సంఘటనను ఖండించడానికి ప్రతి గ్రామం నుండి దళిత యువకులు, అంబేద్కర్ యువజన సంఘాలు, పార్టీలకతీతంగా దళిత నాయకులు, బీసీ, ఎస్సీ ,ఎస్టీ సంఘాలు తరలిరావాలి.

హత్యకు ముందు మృత్యుడి కిడ్నాప్ ను 100 నెంబర్ ద్వారా కుటుంబ సభ్యులు సమాచారం ఇచ్చిన పోలీసులు ఎందుకు స్పందించలేదు.

పోలీసుల రక్షణ దళితులకు ఉండదా..?

ఎల్లంపల్లి గ్రామ యువకుడు ఎర్ర రాజశేఖర్ పరువు హత్యపై బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ ఆగ్రహం.



**అక్షర విజేత షాద్నగర్ :** ఎల్లంపల్లి గ్రామ యువకుడు రాజశేఖర్ హత్యను నిరసిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడి తమ్ముడు చంద్రశేఖర్ ఆ గ్రామానికి చెందిన కాగుల వెంకటేష్ కూతురుతో వివాహం చేస్తుందని అక్కస్సుతో, పగ పెంచుకొని, రాజశేఖర్ ను కిడ్నాప్ చేసి, నవ పేట పరిధిలోని అడవుల్లో పెట్రోల్ పోసి అంటి పెట్టి, హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని, హత్యకు ముందు మృతుడ్ని నిందితులు కిడ్నాప్ చేస్తే వారి కుటుంబ సభ్యులు పోలీసులకు 100 ద్వారా సమాచారం ఇచ్చినా పోలీసులు ఎందుకు రక్షించలేదని ఆయన ప్రశ్నించారు, ఇలాంటి హత్యలు ఆగాలంటే ప్రతి గ్రామం దళిత యువకులు ఖండించడానికి సిద్ధం కావాలన్నారు, సమాజంలో వివక్షేత ఉందనడానికి ఈ హత్య సాక్ష్యం అన్నారు, ఒక హిందువును మరో హిందువును కులం అనే రోగంతో హత్య చేస్తే హిందూ సంఘాలు, ప్రజా సంఘాలు, స్పందించాలి, ఈ హత్యను నిరసిస్తూ ప్రతి గ్రామం నుండి అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు , రాజకీయ పార్టీ నాయకులు స్పందించాలని, కులం అనే రోగంతో ఒక మనిషిని మరొక మనిషి చంపడం అనేది ఆటవిక ఆలోచన అని, తక్షణమే నిందితులను చట్ట ప్రకారం అరెస్టు చేసి, ఫాస్ట్ కోర్టుల ద్వారా వేగవంతంగా విచారణ చేసి ఉరిశిక్ష విధించాలన్నారు..

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే.

మాజీ సర్పంచ్ తల్లి మృతి



**అక్షర విజేత ఏదుల :** ఏదుల మండలం చీర్కపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మాజీ సర్పంచ్ స్వామి తల్లి నారమ్మ మృతి చెందడంతో ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు ఈ సందర్భంగా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు నారమ్మ మృతికి గల కారణాలను మనుమడు గడ్డిగోపుల వెంకటస్వామి ని అడిగి తెలుసుకున్నారు 95 సంవత్సరాల వయసు గల నారమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు కార్యక్రమంలో రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, యూత్ ప్రెసిడెంట్ మల్లేష్, సురేష్ గౌడ్, రాంచందర్,చిర్కపల్లి గ్రామ అధ్యక్షులు, పరుశరాములు, రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి సంఘం పేదలకు చేయుత

బోల్లి బత్తుల దేవదాస్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి నిరుపేద చేనేత కార్మికులు ఆడెపు జగదీష్ బింగి ఆంజనేయులు దేవసాని పోశెట్టి కుటుంబాలకు ఆదివారం రోజు సుమారు 5000 రూపాయల విలువగల బియ్యము నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది. పద్మశాలి సంఘం పాలకవర్గం ప్రమాణ స్వీకారం తరువాత తొలి సహాయం అందజేయడం జరిగిందని పద్మశాలి అధ్యక్షుడు బోల్లిబత్తుల దేవ దాసు అన్నారు. మునుముందు ఇంకా అనేక కార్యక్రమాలు చేపడతామని అన్నారు. పద్మశాలి కుల బంధువులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి కష్టసుఖాలలో,పాలుపంచుకుంటామన్నారు. కుల బంధువులందరూ మమ్ములను ఆశీర్వదించి గెలిపించినందుకు వారికి మేము రుణపడి ఉంటామన్నారు.వారికి మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అనేక రకాలైన సేవా కార్యక్రమాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు.కోట కిషోర్,ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లంరాజు. కోశాధికారి దేవసాని హనుమాన్ దాస్ సహాయ కార్యదర్శి పాశికంటి శ్రీనివాస్,సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షులు గాడిపల్లి అనూప్. జిల్లా ప్రచార కార్యదర్శి గాడిపల్లి బలరాం,రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి కుడికాల రమేష్ .గజ్వేల్ యువజన అధ్యక్షుడు తలకొక్కుల ప్రేమ్ కుమార్. యువజన ప్రధాన కార్యదర్శి అనుమాండ్ల నాగరాజు నేత యువజన సంఘ ఉపాధ్యక్షులు సబ్బుని చంద్రమౌళి. దేవసాని వాసుదేవ్ ,సిద్దిపేట్ జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి, పద్మశాలి ముఖ్య సలహాదారుడు తల కొక్కుల మధుసూదన్,మంగళ్పల్లి సత్యం,విష్ణు, నర్సింలు,భాస్కర్ ప్రసాద్.నల్ల శివకుమార్. మరియు పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు విజయవంతం చేశారు.

# నిందితులను బహిరంగ ప్రదేశంలో కాల్చి చంపాలి..!

కుల దురహంకార హత్యకు ప్రజల ఎదుట శిక్షే న్యాయం!

"నిర్దోషి రాజశేఖర్‌ను సజీవంగా కాల్చిన ఘాతుకులకు మరణదండన!"

షాద్ నగర్ ఎస్సీ సెల్ నాయకుడు ఎర్రోళ్ల జగన్ ఫైర్.



**అక్షర విజేత షాద్‌నగర్ :** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో జరిగిన దారుణ హత్య కేసులో నిందితులను బహిరంగ ప్రదేశంలోనే ప్రజల ముందు కాల్చి చంపాలని ఎస్సీ సెల్ నాయకుడు ఎర్రోళ్ల జగన్ డిమాండ్ చేశారు. "కుల దురహంకారంతో నిర్దోషి ఎర్ర రాజశేఖర్ (28)ను అపహరించి, గుత్తలు కట్టేసి, నవాబ్‌పేట అడవుల్లో సజీవంగా కాల్చి చంపిన ఘాతుక గ్యాంగ్‌కు కనిపించే శిక్ష ఇవ్వాలి. బహిరంగంగా కాల్చి చంపితేనే సమాజంలో న్యాయ భయం పుడుతుంది" అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆయన మాట్లాడుతూ %-% తమ్ముడు చంద్రశేఖర్ ప్రేమ వివాహం కారణంగా అమ్మాయి తండ్రి కావలి వెంకటేశ్ నేతృత్వంలోని గ్యాంగ్ రాత్రి 11 గంటల సమయంలో రాజశేఖర్‌ను ఇంటి ముందు నుంచి అపహరించి, శివారు ప్రాంతంలో కట్టేసి, అడవుల్లో కాల్చి చంపినట్టు తెలిపారు. "ఇది ప్రేమకేసు కాదు, కుల నరమేధం! ప్రత్యక్ష సంబంధం లేని నిర్దోషిని టార్గెట్ చేసి చంపారు" అని మండిపడ్డారు. నిందితులపై వెంటనే పీడీ యాక్ట్ పెట్టాలి.

# పుస్తక పఠనంతో మేధో వికాసం

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు

గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. బాలమ్మ











**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పుస్తక పఠనంతో మేధో శక్తి పెరుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శనివారం జిల్లా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ పాఠ్యపుస్తకాలనే కాకుండా గ్రంథాలయంలో లభించే వివిధ పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థి దశలోనే పుస్తకా పఠనం అలవర్చుకోవాలని అన్నారు. నిరుద్యోగ యువత పోటీ పరీక్షలలో రాణించి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పుస్తక ప్రదర్శనలో నచ్చిన బుక్ టాకింగ్ సెషన్ నిర్వహించారు. పాఠకులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. బాలమ్మ, అసిస్టెంట్ లైబ్రేరియన్లు శ్యాంసుందర్ రెడ్డి, ఎం.వి రంగారావు, కె. విజయభాస్కర్, పి.సృజన, డి. భవాని సిబ్బంది నిర్మల, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్ శ్రీశ్రీ కాలనీలో పర్యటించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని శ్రీశ్రీ కాలనీలో నెలకొన్న నీటి సమస్యలు, మౌలిక వసతుల ఇబ్బందులు గురించి కాలనీ ప్రజలు వివరించగా, ఎమ్మెల్యే వాటిని త్వరగా పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ మాటతో కాలనీ వాసుల్లో ఆనందం వ్యక్తమైంది.ఈ పర్యటనలో శ్రీశ్రీ నగర్ కాలనీ ప్రధాన నాయకులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే కి వివరించారు.ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ అధ్యక్షుడు నవీన్ గౌడ్ బద్రుద్దీన్ డివిజన్ యువ నాయకుడు గోగికార్ శివకుమార్ ,కృష్ణ, కిట్టు, మరియు ఇతర కీలక నాయకులు పాల్గొన్నారు.కాలనీ వాసుల్లో శ్రావణ్ కుమార్ , అనిల్ గారు కాలనీ సమస్యలను ఎమ్మెల్యే కి తెలియజేశారు.ఎమ్మెల్యే శ్రీశ్రీ నగర్ కాలనీ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని మరోసారి భరోసా ఇచ్చారు.

# నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

ఇసుక బావి మల్లన్న దేవాలయం ఆవరణలో నూతన గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జి.ఎం.ఆర్





**అమీన్పూర్ అక్షర విజేత :** నూతన దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ ఇసుక బావిలో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున మల్లన్న స్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మించ తలపెట్టిన గదులు మరియు షెడ్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తులసి రెడ్డి, దామోదర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసు కుటుంభం మంచి సోదరున్ని కోల్పోయింది, చాలా బాధాకరం, దురదృష్టకరం

జిల్లా ఎస్పీ కె.నరసింహ సూర్యాపేట







రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ శీలం కమలాకర్ మృతి దేహానికి ప్రభుత్వ ఆస్పటల్ నందు పూలమాల వేసి నివాళి ఘటించారు జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ కమలాకర్ మృతి చెందడం చాలా బాధాకరం, ఈ సంఘటన చాలా దురదృష్టకరం, కమలాకర్ మంచి సర్వీస్ రికార్డు కలిగిన వ్యక్తి, ఒక మంచి పోలీస్ కోల్పోయాం అని ఎస్పీ నరసింహ ఆవేద వ్యక్తం చేశారు, కమలాకర్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం అని, కమలాకర్ ఆశయాలు, ఆలోచనలు ముందుకు తీసుకెళతాము అన్నారు, పోలీసు సిబ్బంది అనుక్షణం ప్రజల రక్షణలో, సమాజ రక్షణలో ప్రాణాలు పణంగా పెట్టీ నిరంతరం పని చేస్తున్నారు. విధుల నిర్వహణలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఎస్పి వెంట డి ఎస్ పి ప్రసన్న కుమార్, సి ఐ నాగేశ్వరరావు, సి ఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ ఉన్నారు

# అట్టహాసంగా విశ్వకర్మ ఉద్యోగుల వన సమారాధన

సందడి చేసిన విశ్వకర్మ బంధువులు

పారంపర్య వైద్యులు

రామడుగు వీరభద్రాచారికి ఘన సన్మానం



**అక్షర విజేత ఖమ్మం:-** విశ్వకర్మ ఉద్యోగుల వన సమారాధన అట్టహాసంగా జరిగింది. ఖమ్మం లోని చెరుకూరి వారి తోట లో ఆదివారం విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈవేడుకలకు విశ్వకర్మ బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి సందడి చేశారు. తొలుత విశ్వకర్మ భగవానుడి పూజ, మహాశివుడి అభిషేకం అనంతరం విశ్వకర్మ భగవానుడి జండా ఆవిష్కరణ చేశారు. వివిధ రంగాలలో సామాజిక సేవలను నిర్వహిస్తున్న విశ్వకర్మ ప్రముఖులను ఘనంగా సత్కరించారు. దీనిలో భాగంగా ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య వైద్యులు వైద్య రామడుగు వీరభద్రాచారి దంపతులను ఘనంగా సన్మానించారు. గత 45 సంవత్సరాలుగా ఆయుర్వేద సిద్ధ హెూమియోపతి ప్రకృతి వైద్యులుగా పలు రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఎందరో రోగులకు వైద్య సేవలను అందిస్తున్నందుకుగాను, ఎందరో ఆత్మహత్య ప్రేరేపితులకు తన ఉచిత కౌన్సిలింగ్ ద్వారా జీవితం పట్ల ప్రతికూలమైన ఆలోచనల నుండి బయటపడేసి, సానుకూలమైన ఆలోచనలను కలిగించి కొత్త జీవితంలోనికి అడుగిడేందుకు కృషి చేస్తున్నందుకు గాను రామభద్ర ఆయుర్వేద మూలికా యోగ పీఠం ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు ఆయుర్వేద ఇమ్యూనిటీ చుక్కల మందు "స్వర్ణ బిందుప్రాసన" చుక్కల మందును ఉచితంగా అందిస్తున్నందుకుగాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ బాధ్యులు విశ్వనాధుల పాపాచారి, కన్నోజు గురుబ్రహ్మం, పమ్మి వెంకటేశ్వరరావు,శ్రీ విశ్వ జ్యోతిర్లింగ పీఠం,ఖమ్మం పీఠాధిపతులు బ్రహ్మర్షి రామడుగు నరసింహాచార్య స్వామి, నాగలక్ష్మి , వజ్రాల కిరీటి చారి, రామడుగు ఆదిశేషు, సరికొండ మణిభూషణాచారి, తదితరులు పాల్గొన్నారు.


# ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక

గన్ను కన్న పెన్ను గొప్పదనే అద్భుత చిత్రంవేసి

సమాజం శ్రేయస్సు కోసం పాటుపడే విలేకరులకు అంకితం ఇచ్చిన

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

టీ పొడితో వినూతన చిత్రం చిత్రించి ఆవిష్కరణ






**అక్షర విజేత గజ్వేల్ :** జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా గన్ను కన్న పెన్ను గొప్పదని ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ల కదలిక అని టీ పొడిని ఉపయోగించి అరచేతిలో కలం, మైకు పట్టుకునే అరుదైన చిత్రం చిత్రించి నిప్పు లాంటి నిజాన్ని ప్రపంచానికి తెలియజేసే విలేకర్లకు ఈ చిత్రం అంకితం ఇచ్చారు. భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తి రంగంలోనూ, కళా రంగంలోనూ అన్ని విధాలా ప్రోత్సహించి నేడు రామకోటి నామాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రోజు లక్షల మంది భక్తులు చదువు రాకపోయినా కూడ కోట్లాది సంఖ్యలో రామ నామాలను లిఖిస్తున్నారంటే దానికి మూల కారకులు నన్ను ఇంతగా అభిమానించిన నా ఆత్మీయ పాత్రికేయులే అన్నారు. అందుకే వారికి నాలో ఉన్న కళకు పదును పెట్టి చిత్రం చిత్రించి వారికి అంకితం ఇచ్చానని తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

బీసీ ఐక్య వేదిక మెదక్ జిల్లా కోకన్వీనర్ డీ. నాగేందర్ గౌడ్



**అక్షరవిజేత, నర్సాపూర్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ ఐక్యవేదిక మెదక్ జిల్లా కోకన్వీనర్ డి. నాగేందర్ గౌడ్ స్పష్టంచేశారు.ఆయనమాట్లాడుతూ తెలంగాణలో ఉన్నటువంటి అగ్రకుల పార్టీలకు నవీన్ యాదవ్ గెలుపు కనువిప్పు అని అన్నారు. తెలంగాణలో 2028 కళ్ళ బీసీ రాజ్యాధికారానికి దగ్గరలో ఉన్నామనడానికి ఇది ఒక ఉదాహరణ అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను 42 శాతం ప్రకటించిన తర్వాతనే ఎలక్షన్ జరపాలని, లేనియెడల 2028లో అగ్రకుల పార్టీలకు తగిన బుద్ధి చెప్పక తప్పదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బీసీలకు 42 శాతాన్ని ప్రకటించి స్థానిక సంస్థలకు వెళ్ళాలని డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ నీ కానీ కేటీఆర్, హరీష్ రావు పేర్లు కానీ ఉచ్చరించే హక్కు కల్వకుంట్ల కవితకు లేదు!

## జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పుణ్యాన ఎంపి గా, ఎమ్మెల్సీ గా ఎన్నికయి పార్టీని విమర్శిండమ్ ఆమె దిగజారుడు రాజకీయనికి నిదర్శనం అని అన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ కూతురు కాబట్టే ఇన్ని రోజులు ఓపిక పట్టమని వివరించారు. గతంలో లిక్కర్ కేసులో, జైలుకు వెళ్లడంతోనే, 2023లో పార్టీ అధికారం కోల్పోవడం జరిగిందని అన్నారు. పార్టీలో, ఉద్యమంలోఎంతో మంది నాయకులు ఉన్నా కేసీఆర్ కూతురు కాబట్టే అవకాశాలు వచ్చిన, నాయకులందరు అధిష్టానం నిర్ణయాన్ని శీరసవహించామని అన్నారు, కేసీఆర్ లేకపోతే కవిత అడ్రస్ ఉండదని, ఉద్యమాలగడ్డ మెదక్ వచ్చి కేటీఆర్ ను, హరీష్ రావు ను విమర్శిడం ఆమె చౌకబారుతనానికి నిదర్శనం అని అన్నారు. హరీష్ రావు కు రెడ్డిపల్లి, చిప్పల్ తుర్తి లో 400ఎకరాల్లో ఫార్మ్ హౌస్ ఉందని విమర్శిడం చూస్తుంటే మతిభ్రమి%శీ%చిదని అన్నారు. హరీష్ రావు ప్రజల్లో ఉన్న వ్యక్తని, మీ లాగా పార్ట్ టైమ్ పొలిటిషన్ కాదని అన్నారు హరీష్ రావు కు ఫార్మ్ హౌస్ ఉందని నిరూపించకపోతే కవిత ను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికయినా అవగాహనాతో మాట్లాడాలని సూచించారు.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీ బలియమైన శక్తిగా ఎదిగిందని, నర్సాపూర్ నియోజకవర్గంలో రాబోవు రోజుల్లో స్థానికసంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురావేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# సేవా భావంతో సమాజానికి మేలు చేయాలి

## అదనపు ఎస్పీ మహేందర్








**అక్షరవిజేత,పాపన్నపేట :** సేవాభావంతో సమాజానికి మేలు చేసే విధంగా కృషి చేయాలని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ సూచించారు. ఆదివారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం పాపన్నపేట మండలం మల్లంపేట గ్రామంలో ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలింటరిగా చాలా విషయాలు తెలుసుకోవడానికి ఈ క్యాంప్ ఉపయోగపడుతుందన్నారు. నేను కూడా ఎన్ఎస్ఎస్ శిబిరంలో వాలింటర్ గా 13 క్యాంప్ లలో పాల్గొన్నానని, క్యాంప్ లో నేర్చుకున్న విషయాల వల్లనే ఈ రోజు ఈ హెూదాలో ఉన్నానని అన్నారు.సామాజిక సేవ ద్వారా విద్యార్థులలో సానుకూల దృక్పథం, ఆత్మవిశ్వాసం, నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు సేవాభావంతో సమాజానికి మేలు చేయాలని క్యాంపులోని వాలంటీర్లకు సూచించారు. జాతీయ సమైక్యత, అడ్వెంచర్ క్యాంపులు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వివిధ జాతీయ, రాష్ట్ర స్థాయి కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం లభిస్తుందన్నారు.మొదటి రోజు గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామ విషయాలను సామాజిక అంశాలు అవగాహన అని వివరించారు. ఈ క్యాంప్ వారం రోజులు 50 మంది వాలెంటర్లు ఎన్ఎస్ఎస్ పిఓ ఇక్కడే బస చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ చైర్మన్ నర్సింలు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జూలకంటి శ్రీనివాస్, కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ ఎస్.సంతోష్ కుమార్, జువాలజీ లెక్చరర్ బి.ప్రవీణ్ సార్, అధ్యాపక అధ్యాపకేతర బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి- మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి



**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అట్కరి గోపాల్ రావు కుమారుడు రాజాశేఖర్ వివాహం కీర్తనతో ఇటీవల జరిగింది. ఆదివారం మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మండల నాయకులతో కలిసి ఆరేపల్లి గ్రామానికి చేరుకొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ ఎస్ బాల గౌడ్, సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు జగన్,తాజా మాజీ సర్పంచ్ లు శ్రీనాథ్ రావు, మల్లేశం, మాజీ ఏడుపాయల డైరెక్టర్ కాశమల శ్రీనివాసరావు,మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్,మాజీ కౌన్సిలర్లు మామిళ్ళ ఆంజనేయులు, ఆర్కే శ్రీనివాస్, గడ్డమీద కృష్ణ గౌడ్, ఆరెపల్లి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, నాయకులు అట్కరి బాలాజీ రావు, రామచంద్రరావు,లక్ష్మణరావు, మస్కరి.మల్లేశం,దావుల.రాజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సదానంద మఠం (బసవ కళ్యాణ్) పీఠాధిపతిగా శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి



**అక్షరవిజేత,పాపన్నపేట :** కర్ణాటక రాష్ట్రం లో గల సదానంద మఠం (బసవ కళ్యాణ్) 79 వ పీఠాధిపతిగా శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారిని ప్రకటించారు. సదానంద మఠం (బసవ కళ్యాణ్) 79 వ పీఠాధిపతిగా నియమించడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారిని సదానంద మఠం పీఠాధిపతిగా రావడం అరుదైన గౌరవం దక్కిందని స్వామివారి భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రంలో నూతన దేవాలయాల నిర్మాణాలతో పాటు అనేక దేవాలయాల పురాతనమైన దేవాలయాలను పునర్ నిర్మించడంతోపాటు భక్తి మార్గంలో భక్తులను మార్గదర్శకము ఉండడంతోపాటు అనేక సూచన చేసే స్వామివారికి బస్వ కళ్యాణ్ పీఠాధిపతిగా స్వామివారికి రావడం ఆనందంగా ఉందని స్వామివారి భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి

## జిల్లా బీసీ జేఏసీ కోఆర్డినేటర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ

## టీ జే ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** బీసీ జేఏసీ డిమాండ్. బీసీలకు విద్య ,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంటులో బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనే ప్రధాన డిమాండ్తో రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఉదయం ఏడు గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దలచెరువు ట్యాంక్ బండ్ నుండి ఎంజీ రోడ్డు లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వరకు బీసీ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో రన్ ఫర్ సోషల్ జస్టిస్ (మార్నింగ్ వాక్) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా బీసీ జేఏసీ కోఆర్డినేటర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ, టీజేఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు లు మాట్లాడుతూ.... బీసీలకు న్యాయబద్ధంగా రావలసిన జనాభా దామాషా ప్రకారం మేం ఎంతో మాకు అంత వాటాకై గత 40 సంవత్సరాల నుంచి పోరాటాలు చేస్తున్నామని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ 42% రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు మోసం చేసి జూబ్లీహిల్స్ గెలుపుతో అతి ఉత్సాహంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆలోచన చేస్తే ఎట్టి పరిస్థితుల్లో బీసీ సంఘాలు ఊరుకునేది లేదని అన్నారు. ఎన్నికలను బహిష్కరిస్తామని, అంతేకాకుండా మరో తెలంగాణ ఉద్యమాన్ని తలపించే విధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను ఏకమై 48 గంటల రాష్ట్ర బందును నిర్వహించి రాష్ట్రాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అఖిలపక్ష రాష్ట్ర రాజకీయ నాయకులను ఢిల్లీకి ప్రధాని మోడీ వద్దకు తీసుకెళ్లి వారితో మాట్లాడి ఒప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా కాంగ్రెస్ ఇండియా కూటమితో రాహుల్ గాంధీతో మాట్లాడించి ఇషితకాల పార్లమెంట్ సమావేశంలో బీసీల 42% రిజర్వేషన్ల పై చర్చించాలని అన్నారు. ఇట్టి బి సి బిల్లును కేంద్రంలో అధికారం ఉన్న ప్రధానమంత్రి మోడీ కూడా తెలంగాణలో రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడిన బీసీ వర్గాలను దృష్టిలో పెట్టుకొని బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి పెట్టి ఆమోదం తెలిపి చట్ట సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బిసి వర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగుంట్ల అయోధ్య, ఆకుల లవకుశ, నేరెళ్ల మధు, బీసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్రా సంపత్ నాయుడు, నారబోయిన వెంకట్, కునుకుంట్ల సైదులు, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, కోడి లింగ యాదవ్, తన్నీరు వాసుదేవ్, కందాల భాస్కర్, చిలువేరు నరసింహారావు, కోన యాదగిరి, మట్ట రమేష్ యాదవ్, పేరూరి రమణ, గట్ల సిద్ధప్ప, పల్స సైదులు గౌడ్, బత్తుల రమేష్, దూలం నగేష్, మిట్ట కోల యుగంధర్, బత్తుల దశరథ, పోలబోయిన కిరణ్, బడుగు లక్ష్మీనారాయణ విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మరో కుల దురహంకార హత్య

## తమ్ముడి ప్రేమ.. అన్నకు శాపం..

## సోదరుడి ప్రేమకు బలైన ఎర్ర రాజశేఖర్..

## ప్రేమించిన యువకుడి అన్నను కిడ్నాప్ చేసి హత్య

## ఎల్లంపల్లి" ప్రేమ కథలో విషాదం..

## నవాబ్ పేట శివారులో ఎర్ర రాజశేఖర్ "దారుణ హత్య"

## పరువు హత్య పై అట్టుడుకుతున్న గ్రామం

## నిందితులను బహిరంగంగా ఉరి తీయాలి - దానక్క సంగమేశ్వర్ డిమాండ్.





**అక్షర విజేత షాద్నగర్ :** తమ్ముడి ప్రేమ అన్నకు శాపంగా మారింది.. సోదరుడు ప్రేమించిన పాపం అతని మెడకు చుట్టుకుంది. ఫలితంగా తమ్ముడిని ప్రేమించి పెళ్లి చేసుకున్న యువతి తండ్రి చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఎర్ర రాజశేఖర్ కుటుంబంలో విషాదం ఇది. ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఎర్ర రాజశేఖర్ తమ్ముడు చంద్రశేఖర్ గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని ప్రేమించాడు. ఆ అమ్మాయిని ఈ మధ్యకాలంలో హైదరాబాదుకు లేవదీసుకుపోయాడు. అయితే ఆ కోపాన్ని మనసులో పెట్టుకున్న యువతీ తండ్రి కాగు వెంకటేశ్ మరికొందరితో కలిసి అతని సోదరుడు ఎర్ర రాజశేఖర్ ను టార్గెట్ చేశాడు. గ్రామ శివారులో అతడిని స్పృహ తప్పేలా తీవ్రంగా కొట్టి కాళ్ళ చేతులు కట్టి నవాబుపేట శివారులో అటవీ ప్రాంతానికి తరలించి అక్కడ సజీవ దహనం చేశారు. ఈ ప్రేమ వ్యవహారంతో ఏమాత్రం సంబంధం లేకపోయినప్పటికీ యువకుడిని దారుణంగా హతమార్చడం ఇక్కడ విషాదం. ఈ వ్యవహారం షాద్ నగర్ పరిధిలో సంచలనం సృష్టించింది. మరణించిన రాజశేఖర్ గ్రామానికి చెందిన దళిత ఎర్ర మల్లేష్ కుమారుడు. ఈ మల్లేష్ కు నలుగురు కొడుకులు ఉండగా అందులో మూడో కుమారుడు మృతుడు రాజశేఖర్. నాలుగో కుమారుడు చంద్రశేఖర్. ఇతని తండ్రి మల్లేష్ గతంలో నాగర్ కర్నూల్ ఎంపీ పదవికి పోటీ చేశాడు. ఇతనికి ముగ్గురు భార్యలు ఉండగా ఇద్దరు భార్యలు చనిపోయారు. ఒక భార్య ఉంది. దళిత కుటుంబానికి చెందిన ఇతని కుమారుడు యాదవ కుటుంబానికి చెందిన భవాని అనే అమ్మాయిని ప్రేమించి లేవ తీసుకుపోయిన వ్యవహారంలో గ్రామంలో ఈ ఇరు కుటుంబాల మధ్య గొడవ ముదిరినట్టు తెలుస్తుంది. ఆ కసిని మనసులో పెట్టుకొని ఈ దారుణానికి ఒడిగట్టినట్లు అర్థమవుతుంది.

**నిందితులను బహిరంగంగా ఉరి తీయాలి: దానక్క సంగమేశ్వర్**

ఎల్లంపల్లి గ్రామం పరుఖ్ నగర్ మండలం అతని తమ్ముడు చంద్రశేఖర్ అదే గ్రామానికి చెందిన బీసీ అమ్మాయిని కులాంతర వివాహం చేసుకున్నాడని అమ్మాయి తండ్రి కావలి వెంకటేష్ ఇంకా గుర్తుతెలియని వ్యక్తులు ఈ నెల 12 బుధవారం రోజు అర్ధ రాత్రి 11 గంటలకు అతని ఇంటి నుంచి బలవలంతమూగ తీసుకెళ్లారు. రాజశేఖర్ కుటుంబ సభ్యులు 100కి ఫోన్ చేసి సమాచారం మరియు పిర్యాదు చేశారు. ఈరోజు రాజశేఖర్ మృతదేహం మహబూబ్ నగర్ అడవుల్లో దొరికింది అతన్ని పూర్తిగా కాల్చివేశారు. ఎల్లంపల్లి కావాలి. వెంకటేష్ మరియు హత్యచేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయడంతో పాటు బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. పోలీసుల నిరక్ష్యవైఖరిని తీవ్రంగా ఖండి స్తున్నామని, వెంటనే దోషులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు..

# పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకం










## ప్రజల విశ్వాసాన్ని పొందిన పత్రికా రంగం

## తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి

## ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు

**అక్షర విజేత ఖమ్మం :** ప్రజాస్వామ్య దేశంలో పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకం అని, బ్రిటీష్ కాలం నుండి పత్రికా రంగం ప్రజల విశ్వాసాన్ని పొందిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం 'జాతీయ పత్రిక దినోత్సవ' వేడుకలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిర్రా రవి, గుద్దేటి రమేష్ బాబు లు మాట్లాడుతూ... అనాదిగా పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకంగా ఉండి వారు అందిస్తున్న వార్తలు పత్రిక రూపంలో ప్రజల మన్నులను పొందుతున్నాయని అన్నారు. 1966లో జస్టిస్ జె.ఆర్ ముధోల్కర్ నేతృత్వంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ఏర్పడిందని, అదే ఏడాది నవంబరు 16 నుంచి ఇది పనిచేయడంప్రారంభించిందని, ఏటా ఇదే తేదీన 'జాతీయ పత్రికా దినోత్సవం'గా కొనసాగుతూ వస్తుందని అన్నారు. జర్నలిస్టులు బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జర్నలిస్టులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, జర్నలిస్ట్ నాయకులు కూరపాటి నరేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, ఎస్.డి యాదగిరి, శ్రీధర్, రోజా, ఉల్లోజు రమేష్, పెంటి వెంకటేశ్వర్లు, పులి శ్రీనివాస్, ఉపేందర్, కొండల్, కెమెరామెన్ శంకర్, శంకర్, పానకాలరావు, జీవన్ రెడ్డి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల్లో సారం ఎంత ...?





**అక్షర విజేత, నర్సాపూర్ :** నేటి ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థులు అభ్యసిస్తున్న చదువుల్లో సారం ఎంత? ఇదేం ప్రశ్న అని మాత్రం ఆశ్చర్య పోవాల్సిన పనిలేదు. ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నవంబర్ 17నఅంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం సందర్భంగా %--%విజేత" దినపత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం. మారుతున్న కాలానికి, టెక్నాలజీకి అనుగుణంగా విద్యా వ్యవస్థ అప్డేట్ అయి ఉపాధికి మార్గం చూపే విధంగా రూపుదిద్దుకోవడం అవసరమే కానీ ప్రస్తుత విద్యా వ్యవస్థ మొత్తం మర మనుషులను తయారు చేస్తుందనడం లో ఏమాత్రం సందేహం లేదు. ప్రస్తుత విద్యా వ్యవస్థ ఒక డాక్టర్ని, ఒక ఇంజనీర్ ని, ఒక లాయర్ ని తేలికగా తయారు చేస్తుంది. కానీ ఒక నైతిక విలువలు ఉన్న మనిషిగా మాత్రం తయారు చేయలేక పోతుంది అనేది నిర్వివాదాంశం. ఎల్ కె జి నుండి ఇంజనీరింగ్ వరకు ఫీజులు వసూలు చేస్తూ బలవంతంగా సబ్జెక్టులను విద్యార్థుల పైన రుద్దుతూ తమ సంస్థలో చదివితే విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని ప్రకటనలు గుప్పించుకోవడం విద్యాసంస్థలకు అలవాటైపోయింది. ఇక ఫస్ట్ క్లాసు ర్యాంకులు వస్తేనే ఉత్తమ భవిష్యత్తు ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై వత్తిడితీసుకురావడంసర్వసాధారణమైంది. కానీ చదువుల్లో సారం ఎంత అసలు చదువు లక్షణం, లక్ష్యం ఏమిటి అనేది మాత్రం ఎవ్వరు గుర్తించలేని పరిస్థితిలో ప్రస్తుతం సమాజం ఉందనే చెప్పాలి. ప్రస్తుత విద్యా విధానంలో సబ్జెక్టులు బోధించడం తప్ప నైతిక విలువలు, సృజనాత్మకత తో కూడిన విద్య అందించాలనే శ్రద్ధ ఎవరికీ లేకపోవడం అత్యంత బాధాకరమైన విషయం. విద్య అనేది మనిషిలో ఉన్న పరిపూర్ణతను వెలికి తీయడమే అసలైన విద్య అని స్వామి వివేకానంద అభిప్రాయపడ్డారు. ఇది కేవలం పుస్తక పరిజ్ఞానం కాకుండా వ్యక్తిత్వం నిర్మాణం, నైతిక విలువలు, ఆత్మస్థైర్యం, సృజనాత్మకతతో కూడిన వ్యక్తిత్వం, భయం నుండి విముక్తి వంటి లక్షణాలను విద్య వ్యవస్థ పెంపొందించాలని ఆయన ఎప్పుడో చెప్పారు. ప్రస్తుత ఆధునిక విద్య వ్యవస్థ విద్యార్థులకు ఆత్మవిశ్వాసం మనిషిలో ఉన్న పరిపూర్ణతను వెలికితీయడంలోవిఫలమవుతుందని, నిజమైన విద్య ఓ వ్యక్తిని నైతిక విలువలు అనే పునాదుల మీద, తన కాళ్ళ మీద తాను నిలబడేలా చేయాలని అలాంటిది ప్రస్తుత విద్య వ్యవస్థ విఫలమవుతుందని స్వామి వివేకానంద ఆనాడే చెప్పారు. ఇప్పటికే చదువుల పేరిట, ఉపాధి పేరిట సొంత ఊళ్లను వదిలి నగరాలకు, పట్టణాలకు వలస బాట పట్టడంతో సమిష్టి కుటుంబాలు కాస్త వ్యష్టి కుటుంబాలుగా మారాయి. దీంతో కుటుంబ వ్యవస్థ పై విద్యార్థులకు ఏమాత్రం అవగాహన లేకుండా పోతుంది. ఉమ్మడి కుటుంబాలు అందులో ఉండే గౌరవ మర్యాదలు, సరదా సంతోషాలన్నీ సినిమాలకే పరిమితం అయ్యాయి. ఇప్పటికే ఎవరినైనా పలకరించాల్సి వస్తే మనవాళ్లు పరాయి వాళ్ళు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ అంకుల్స్ ఆంటీలే. మున్ముందు ఇలాగే కొనసాగితే పరిస్థితి ఏంటి అనేది ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మారుతున్న కాలానికిఅనుగుణంగా విద్యను అభ్యసించడం తప్పు కాదు కానీ నైతిక విలువలకు తిలోదకాలు ఇవ్వడం మాత్రం సమాజానికి మంచిది కాదు. ఇప్పటికే ఉన్నత చదువులు చదివి ప్యాకేజీలు అంటూ విదేశాలలో, దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలలో చేర్పిస్తున్న సంఘటనలు ఎన్నో చూస్తున్నాం. ఇదే వ్యవస్థ ఇలాగే కొనసాగితే మున్ముందు మరిన్ని అనాధాశ్రమాలు పెరుగుతాయే తప్ప సమాజంలో మానవతా విలువలు మొత్తం నశిస్తాయి. ఇకనైనాప్రభుత్వాలు, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు అందరు కూడా ఆలోచించి సమాజంలో నైతిక విలువలు, సంస్కారంతో కూడుకున్న విద్యకు ప్రాధాన్యత నిచ్చి పెద్దపీటవేస్తే మంచి సమాజాన్ని మనం చూడవచ్చు. ఆ దిశగా అందరూ ఆలోచించి ఆచరిస్తారని, అలాంటి సమాజం మున్ముందు రావడానికి ఇప్పటినుండే అందరూ కార్యోన్ముకులు అవుతారని ఆశిద్దాం.

# కమ్మవారి కష్టం ప్రపంచం గుర్తించిన వేళ








**అక్షర విజేత ఖమ్మం:-** కార్తీక మాస సందర్భంగా కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చేరుకూరి వారి మామిడితోటలో నిర్వహించిన వనసమారాధన కార్యక్రమం సందడిగా జరిగింది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో కుటుంబాలు తరలివచ్చి పూజలు, వనభోజనాల్లో పాల్గొని కార్యక్రమానికి విశేష స్పందన చూపించారు. మామిడితోట మధ్య ప్రత్యేకంగా అలంకరించిన పూజా మండపం, దీపాలతో తీర్చిదిద్దిన దేవాలయ వాతావరణం కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్మ కులం ఎక్కడ ఉన్నా అక్కడ అభివృద్ధి జరుగుతుందని, కృషి, నిబద్ధత, పట్టుదల వల్లే అన్ని రంగాల్లో కమ్మవారు గుర్తింపు పొందుతున్నారని అన్నారు. వ్యవసాయాన్ని పునాది చేసుకుని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలపరిచిన వర్గం కమ్మవారేనని గుర్తుచేశారు. గ్రామీణాభివృద్ధి, సాగు విస్తరణ, సామాజిక సేవల్లో కమ్మ సంఘాలు చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని తెలిపారు. ఎంఎల్సీ తాతా మధు మాట్లాడుతూ వ్యవసాయం నుంచి ఐటీ వరకు ప్రతి రంగంలో కమ్మవారి ముద్ర స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రపంచంలోని ఏ దేశానికెళ్లినా కమ్మవారు ఎదిగి తమ ప్రతిభను చాటుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. కష్టం అనేది కమ్మ కుల లక్షణమని, అదే ఈ వర్గాన్ని ముందుకు నడిపే శక్తి అని పేర్కొన్నారు. యువత చరిత్రను తెలుసుకుని సమాజాభివృద్ధిలో బాధ్యతగా పాల్గొనాలని సూచించారు.కార్యక్రమానికి మాజీ ఎంఎల్సీ పొట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. వనసమారాధనలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన రుద్రాభిషేకం, దీపారాధన, వనపూజలు పాల్గొన్న వారిని ఆకట్టుకున్నాయి.కుటుంబసభ్యులు కలిసి పూజలు చేయడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పిల్లల కోసం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల కోలాటాలు, హారతులు కార్యక్రమానికి మరింత అందాన్ని తెచ్చాయి. పాల్గొన్నవారందరికీ సంఘం తరఫున వనభోజనం అందించారు. వనసమారాధన కార్యక్రమంలో కమ్మ మహాజన సంఘం అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్ణాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, డా. పోతినేని భూమేశ్వర్‌రావు, కోలేటి నవీన్, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ తదితర సంఘ పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల



వనదుర్గాదేవికి ఘనంగా బోనాలు

## దుర్గమ్మను దర్శించుకున్న భక్తజనం




**అక్షరవిజేత,పాపన్నపేట :** తెలుగు రాష్ట్రాలలో అత్యంత ప్రసిద్ధిచెంది దేదీప్యమానంగా వెలుగొందుతున్న శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత ఆలయానికి ఆదివారం రోజు భక్తులు పోటెత్తారు. వనదుర్గమ్మ వివిధ రకాల పుష్పాలతో, ఫలాలతో శోభాయమానంగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీకమాసం సందర్భంగా భక్తులు వేలాదిగా తరలి రావడంతో ఏడుపాయల భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం విశేషముగా తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు, కుంకుమార్చన, విశేశాలంకరణ పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం మంగలవాయిద్యం, గర్భాలయంలో కొలువుదీరిన వనదుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకాలు నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు పార్థీవశర్మ నేతృత్వంలో అర్చక బృందం ప్రత్యేకంగా అత్యంత సుందరంగా వివిధ రకాల పుష్పాలతో ఫలాలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు పార్థీవశర్మ, మురళీధర్,పవన్ శర్మ తదితర అర్చకులు విశేషాలంకార పూజలు నిర్వహించారు. అమ్మవారు కోటి సూర్యప్రభ కాంతులతో దీపాల మధ్య బంగారు వనదుర్గాదేవి అమ్మవారు దగదగలాడుతూ భక్త జనావళి కి దర్శనమిచ్చారు. డప్పుచప్పులు... బోనాల ఊరేగింపులు...శివసత్తుల శిగాలు, పోతారాజుల నృత్యాలు తో ఏడుపాయల ప్రాంతమంతా హోరెత్తింది. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ని దర్శించుకొని బోనాలు, ఒడిబియ్యం, కొబ్బరికాయలు, గాజులు, రవికలు, చీరలు,నిమ్మకాయలు, స్వీట్లు, ఫలాలు సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కొందరు భక్తులు కోళ్లు, మేకలు బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటక, తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. కొంతమంది భక్తులు సంతాన ప్రాప్తి కలగాలని మహిళలు అమ్మవారి సన్నిదిలోని సంతాన గుండంలో భక్తిప్రవత్తులతో పుణ్యస్నానాలు ను ఆచరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు.

# షాద్ నగర్ లోదళిత యువకుడి కుల దురహంకార హత్య

కిడ్నాప్ హత్య పెట్రోల్ పోసి నిప్పటించిన కులోన్మాదులు.

మోయినా బాద్ పోలీసుల వేధింపులు నిర్లక్ష్యం వల్లే ఈ హత్య.

ఎర్ర రాజశేఖర్ ను హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి.

కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు.

కులనిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి వహీద్.



**అక్షర విజేత షాద్నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందినదళిత యువకుడు ఎర్ర చంద్ర శేఖర్ ప్రేమ వివాహం చేసుకున్నాడని అతని సోదరుడు ఎర్ర రాజశేఖర్ ను కిడ్నాప్ చేసి హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టిన వధువు తండ్రి కావలి వెంకటేష్ పాత్రధారులు సూత్రధారులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, కుల నిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి వహీద్ రాష్ట్ర పోలీసు ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు . ఆదివారం షాద్ నగర్ నియోజక వర్గం ఎల్లంపల్లి గ్రామములో ఎర్ర రాజశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు అంతక్రియలో పాల్గొన్నారు షాద్ నగర్ చౌరస్తాలో జరిగిన భారీ రాస్తారోకోలో కేవీపీఎస్ కేఎన్పిఎస్ సామాజిక సంఘాల కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత నెల రోజుల క్రిందట ఎర్ర రాజశేఖర్ భవాని ప్రేమించుకుని చట్టబద్ధంగా మేజర్లు కావడంతో వివాహం చేసుకున్నారని దీనిని జీర్ణించుకోలేని వధువు తండ్రి కావలి వెంకటేష్ మొయినాబాద్ పోలీసుల సహాయంతో పోలీస్ స్టేషన్లోని ఎర్ర చంద్రశేఖర్ తండ్రిపై అన్న జగన్ పై దాడి చేశాడని చెప్పారు ఆరోజు పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని పోలీసులు సైతం కొట్టారని అదే అలుసుగా తీసుకున్న కావలి వెంకటేష్ ఈ కులాంతర వివాహానికి ఎర్ర రాజశేఖర్ పూర్తిగా సహకరించాడనే ఉద్దేశంతో మాటుగాసి మాట్లాడుకుందాం రా అని పిలిచి నవాబుపేట ఏరియాలో విపరీతంగా కొట్టి హత్య చేసి సజీవ దహనం చేయటం మానవ మృగాలుగా క్రూర హత్యకు పాల్పడ్డారని చెప్పారు రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు 142 కు చేరుకున్నాయని పోలీసుల యొక్క నిర్లక్ష్యం పోలీసులు చట్టాన్ని ఉల్లంఘించడం వల్ల జరుగుతున్న వరుస కుల దురహంకార హత్యల్లో భాగమేనని చెప్పారు కుల దురహంకారంతో మానవ మృగాలుగా ప్రవర్తిస్తూ నవ యువకులను బలి తీసుకుంటున్నారని చెప్పారు ఇటీవల కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కోడలునీ మామ హత్య చేయటం, షాద్ నగర్ లో అన్నను హత్య చేయటం దారుణమన్నారు. ఈ కుల దురహంకార హత్యలను రాష్ట్ర ప్రభుత్వం ఉపేక్షిస్తుందన్నారు కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయడం లేదన్నారు. ఈ హత్యలో కేవలం వధువు తండ్రి ఒక్కడే కాదని ఈ హత్య వెనుక అనేకమంది ఉన్నారని చెప్పారు ఇలాంటి కుల దురాహంకారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు ఇప్పటికైనా పోలీసులు తమ ప్రవర్తన మార్చుకొని చట్టబద్ధంగా మేజర్తైన ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు పోలీసుల రక్షణ వైఫల్యం కారణంగా జరుగుతున్న హత్యలను నివారించాలని చెప్పారు ముందర నుంచి మేజర్ అయిన ప్రతి యువతి యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకుని స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిందన్నారు దానిని ఎలా ఉల్లంఘిస్తారని చెప్పారు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని డిమాండ్ చేశారు బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలన్నారు రాజశేఖర్ జీవిత సహచరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆమె కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కిడ్నాప్ కేసు మాత్రమే కాకుండా హత్యానేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . కుల దురహంకార హత్యలు జరిగినప్పుడు ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం వల్ల ఈ హత్యలు పెట్రేగిపోతున్నాయన్నారు ఈ కార్యక్రమంలో ఆలిండియా సమతా పార్టీ ప్రెసిడెంట్ దానక్క సంగమేశ్వర్ కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం ప్రకాష్ కరత్ కుల నిర్మూలన సంఘం ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు..

## ఔటర్ సర్వీస్ రోడ్డులో గుర్తు తెలియని మృతదేహం

సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్న పోలీసులు, క్లూస్ టీం.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డులో గుర్తు తెలియని మృతహాన్ని పోలీసులు గుర్తించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం బొంగుళూర్ సమీపంలో ఔటర్ రింగ్ రోడ్ ఏక్సిట్ 12 నుండి ఆదిబట్ల వెళ్లే సర్వీస్ రోడ్డు పక్కన ఒక వ్యక్తి మృతదేహం ఉన్నట్లు సమాచారం రావడంతో ఆదిభట్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు జరుపుతున్నారు. క్లూస్ టీం వివరాలను సేకరిస్తోంది. మహేశ్వరం అదనపు డీసీపి సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం ఏసీపి రాజు, అధిబట్ల సిఐ రవికుమార్, పోలీసు సిబ్బందితో కలసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## విశ్వబ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన కార్యక్రమం విజయవంతం




**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా రామన్నపేట స్థానిక మామిడి తోటలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీకమాస వనభోజనలు మరియు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం ఏర్పడిన తర్వాత విశ్వబ్రాహ్మణులు పాత్ర చాలా ముఖ్యమని తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత్ చారితో సహా చాలామంది అమరులు అయ్యారు, విశ్వబ్రాహ్మణులకు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున అనేక రకమైన గుత్తి నైపుణ్య కార్యక్రమాలను శ్రీకారం చుట్టింది అని, ఆయన అన్నారు. ముఖ్య నాయకులు పద్మాచారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కానుంచి కూడా విశ్వబ్రాహ్మణులు పోరాటం విశ్వనీయమని తగిన గుర్తింపు మాకు కేటాయించాలని ఆయనఅన్నారుఈకార్యక్రమంలో , కేసోజువీరాచారి, బచ్చులపద్మాచారి, దేచ్చినాల, రామాచారి, వాసుదేవచారి, రామాచారి, నాగేశ్వరరావు తాటికొండ రవీంద్ర చారి మురళీమోహన్,చిత్తోజ్ రమేష్ చిన్నోజు పుల్లయ్య,కృష్ణమాచారి కుటుంబ సమేతంగా పిల్లలు పెద్దలు, ఆటపాటలతో సంబరాల నడుమ డీజేతో నృత్యాలు కొనసాగించారు.

## మీడియా మిత్రులు అందరికీ జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు

మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ..



**అక్షర విజేత, మేడ్చల్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ విలేకరుల శ్రేయస్సు, అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కాంగ్రెస్ పార్టీ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది,అండగా ఉంటాం. ఏ స్వార్థం లేకుండా మంచి, చెడులను ఎత్తి చూపి సమాజ శ్రేయస్సు కోరుకునే పాత్రికేయ మిత్రులందరికీ జాతీయ పత్రికా దినోత్సవం శుభాకాంక్షలు.నిజం కోసం నిబద్ధతగ సమాజ అభ్యున్నతికి అంకితంగా ప్రజల గొంతుకగా పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకూ నా హృదయపూర్వక అభినందనలు.సమాజంలో జరుగుతున్న నిజాలను వెలుగులోకి తెస్తూ ప్రతి పౌరుడికి సమాచారం అందించే పత్రికారంగం ప్రజాస్వామ్యానికి ఆధారం.ఈ జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా పత్రికారంగం కోసం అలుపెరగక సేవ చేస్తున్న మీ అందరికీ శుభాకాంక్షలు. కౌడే మహేష్ కురుమమాజీ కౌన్సిలర్ మేడ్చల్ మున్సిపాలిటీ.

## ఎర్రుపాలెం బాయ్స్ హాస్టల్ విద్యార్థుల వనమహోత్సవం




**అక్షర విజేత ఎర్రుపాలెం :** కార్తిక మాస వనసమరాదనను పురస్కరించుకొని స్థానిక బాలుర వసతిగృహం విద్యార్థులు ఆదివారం సీతయ్య మామిడి తోట లో వన మహోత్సవమును ఘనంగా జరుపుకున్నారు. సంక్షేమ శాఖ ఖమ్మం జిల్లా ఆదేశానుసారముగా హెచ్ డబ్ల్యు ఓ కనకపుడి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులను అతి జాగ్రత్తగా తీసుకొని వెళ్లి తీసుకొచ్చారు. విద్యార్థులకు విందును ఏర్పాటు చేసి అనంతరం కుస్తీ పోటీలు,ఆటపాటలు, నృత్యాలలో ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. అక్కడ మామిడి తోట అంతా ఆహ్లాదకరమైన వాతావరణ నెలకొంది. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి వార్డెన్ ప్రభాకర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ట్యూటర్ గోపి హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పెన్షనర్ల మహాధర్నా జయప్రదం చేయండి

## పెన్షనర్లకు ఎస్జిపిఏటి పిలుపు





**అక్షర విజేత ఖమ్మం :** ఉద్యోగ విరమణ చేసిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లింపులు చేయటంలో నిర్లక్ష్యవైఖరికి నిరసనగా హైదరాబాద్ లో పెన్షనర్లు పెద్దసంఖ్యలో సోమవారం ధర్నాచేస్తున్నారని, ధర్నాలో పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్ పెన్షనర్లకు విజ్ఞప్తి చేసారు. గత ఇరవై నెలలుగా ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్లు తమకు రావలసిన బకాయిలు కోసం వేయికళ్ళతో ఎదురుచూసినా ఫలితం లేకపోవటం తో పెన్షనర్లు మానసిక ఆందోళన చెందుతున్నట్లు, ఫలితంగా పలువురు పెన్షనర్లు తనువు చాలించారని పుల్లయ్య, రవికుమార్ తెలిపారు. పెన్షనర్ల సమస్యలపై అధికారులకు విన్నవించామని, మంత్రులను కలిసామని, జిల్లా కేంద్రాలలో ఎస్జీపిఏటి ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించామని, అయినప్పటికీ ప్రభుత్వ వైఖరిని పెన్షనర్లు అందరూ ముక్త కంఠంతో నిరశిస్తున్నారని, ఇప్పటికైనా పాలకులు పెన్షనర్ల బకాయిల చెల్లింపులో వైఖరిని మార్చుకొని తక్షణం చెల్లింపులు చేయాలని పుల్లయ్య, రవికుమార్ కోరారు. ఉద్యోగ విరమణ చేసిన వేలాది మంది రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల మనోవేదన, అర్తనాదాలు, మరణవార్తలు జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను మసక బారుస్తున్నాయని,ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు పెన్షనర్ల బకాయిల చెల్లింపుల సమస్య మహా ఉద్యమంగా మారకముందే పరిష్కరించాలని ఎస్జిపిఏటి జిల్లా నాయకులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్ కోరారు.

# మున్నూరు కాపుల “వన సమారాధన”లో శెట్టిరంగారావు



**అక్షర విజేత ఖమ్మం:** ఏన్కూర్ మండలం మున్నూరు కాపు “వన సమారాధన “చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు మరియు సీనియర్ మున్నూరు కాపు నాయకులు కనకం జనార్ధన్ పాల్గొని మాట్లాడుతూ చాలా ఉత్సాహపూరిత వాతావరణంలో మున్నూరు కాపులంత ఏకమయ్యి ఐక్యతతో స్నేహ భావంతో మెలగడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.. ఈ కార్యక్రమానికి ఏన్కూర్ మండలం అధ్యక్షులు కొవ్వూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కాసిన్ని శ్రీనివాస రావు, ఆవుల నర్సయ్య, తోట రామచంద్రయ్య, పిన్ని వెంకట నారాయణ, పేలప్రోలు వరశంకర ప్రసాద్, ముదిగొండ నరసింహారావు, సైదులు, పాశం నరసింహారావు మరియు మున్నూరు కాపు ఏన్కూర్ మండల సోదరులు-సోదరీమణులు పాల్గొన్నారు.

# చర్లపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడుగా నేమూరీ మహేష్ గౌడ్



**అక్షర విజేత, కాప్రా చర్లపల్లి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గా నేమూరీ మహేష్ గౌడ్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం సిరి గార్డెన్ లో జరిగిన సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షం లో ప్రకటించడం జరిగిందీ.

## సీనియర్ జర్నలిస్టు రాఘవులు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క

**అక్షర విజేత, గణపురం :** గణపురంసీనియర్ జర్నలిస్టు కవి రచయిత, దివంగత సీనియర్ జర్నలిస్టు ముక్కెర రాఘవులు గౌడ్ ఏకైక కుమార్తె గౌతమి, వెంకటేశ్ ల వివాహ వేడుక భూపాలపల్లి మండలం మొరంచ పల్లి విజయ బాలాజీ గార్డెన్స్ లో జరగగా రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రితోపాటు ప్రముఖులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ లు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ దిగుమతి శాఖ అధ్యక్షుడిగా : వడ్డే వెంకటేశ్వర్లు గెలుపు

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా లో నూతనంగా నిర్వహించనా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎలక్షన్లో ఖమ్మం రూరల్ మండలం పోలిశెట్టింగూడెం గ్రామ వాసి వడ్డే వెంకటేశ్వర్లు చాంబర్ ఆఫ్ కామర్స్ దిగుమతి శాఖ అధ్యక్షుడిగా గెలుపొందారు, ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కళ్యాణపు రామారావు, షేక్ సైదా, వడ్డె కొండయ్య, మాసారపు శ్రీనివాసరావు, చెరుకు రవి, జంగం వెంకన్న, ఎస్ కే యాకూబ్, భాష, వెంకటేష్, చిన్న శ్రీనివాసరావు, కొమ్మూరు నరేష్ తదితరులు అభినందనలు తెలియజేశారు.



# భలే.. కృష్ణుడి కమనీయ గానాల విందు.. ఆద్యంతం భలే పసందు..!

### అలరించిన సూపర్ స్టార్ కృష్ణ పాటల గానామృతం..

### ప్రత్యేకంగా నిలిచిన గాయనీ గాయకుల పాటలు..

### శ్రీ సరస్వతి కళాపీఠం ఆధ్వర్యంలో కార్యక్రమం..

### సూపర్ స్టార్ కృష్ణకు ఘన నివాళి..





**అక్షర విజేత షాద్నగర్ :** ముఖ్య అతిథులుగా ఎండి ఖాదర్ గోరి, దిడ్డి రాంబాబు, ప్రొడ్యూసర్ సిరాజ్, కృష్ణ అభిమానులులి ఎస్.ఎస్.కే.పి అధినేత్రి మధిర రోజా తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమం.. డొక్కా సీతమ్మ సినిమాలో “రోజా మదిర”కు పాట పాడే అవకాశం కల్పించిన ప్రొడ్యూసర్స్ సిరాజ్, ఖాదర్ గోరి ఘణా ఘన సుందరా అంటూ భక్తిపారవశ్యంలో ముంచెత్తారు.. నమస్తే సుస్వాగతం.. అంటూ అభిమానులను ఆహ్వానించారు.. విశాల గగనంలో చందమామను చూస్తూ.. చుక్కల తోటలో విహారింప చేశారు.. చాంగు భళా బాగుంది కదా తమ జోరు.. అంటూ అభిమానులు మెచ్చేలా.. వందనాలు.. వందనాలు అంటూ ప్రేక్షకులు చప్పట్లు కొట్టేలా సాగిన సూపర్ స్టార్ “భలే కృష్ణుడి” గానామృతం ఆద్యంతం కన్నుల విందు చేసింది.. శ్రీ సరస్వతి కళాపీఠం (ఎస్.ఎస్.కే.పి) ఆధ్వర్యంలో నిర్వాహకులు ఈలపాట గాన కోకిల రోజా మధిర, ఎంవిజీవి రావు దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్ స్టార్, నట శేఖర్ కృష్ణ సినిమాలోని అద్భుతమైన పాటలను కళాకారులు ఆవిష్కరించారు. ప్రముఖ ఈల గాయనీయమని రోజా మధిర, కళాకారుడు, గాయకుడు జర్నలిస్టు ఎం.డి ఖాజాపాషా (కేపీ)తోపాటు రత్న కుమారి, రమణి, మాధవి, శ్రీరాణి, చందన, జనశ్రీ రెడ్డి, రామానంద, ప్రసాద్, కృష్ణ విహారి, మోహన్, ప్రణయ్, చిరంజీవి, క్రాంతి, ప్రేమ్ రాజ్, ట్రాక్ సుదర్శన్ తదితరులు ఆలపించిన పాటలు ఎంతగానో అలరించాయి. ముందుగా సూపర్ స్టార్ కృష్ణకు నివాళులు అర్పించిన ముఖ్య, విశిష్ట అతిథులు కృష్ణ మహేష్ ప్రజా సేన ఆల్ ఇండియా అధ్యక్షులు ఎండి ఖాదర్ గోరి, మరో సీనియర్ అభిమాని మాజీ కార్పొరేటర్ దిడ్డి రాంబాబు, డొక్కా సీతమ్మ సినీ ప్రొడ్యూసర్ సిరాజ్, పద్మాలయ స్టూడియో పిఆర్ఓ శర్మ, విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు భావనారాయణ, విశిష్ఠాధితులు పరుచూరి విజయలక్ష్మి, విదుషిమని ప్రసూన ఇంకా హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల నుండి కృష్ణ ముఖ్యమైన అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సినీ రంగానికి సూపర్ స్టార్ కృష్ణ ఆయన చేసిన సేవలను, సినీ రంగంలో ఆయన సాహసాలను కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆల్ ఇండియా కృష్ణ ప్రజాసేన అధ్యక్షులు ఎండి ఖాదర్ గోరి మాట్లాడుతూ చిన్నతనం నుండి సూపర్ స్టార్ కృష్ణ గారు అంటే తనకు ఎంతో అభిమానం అని, ఆయన పాటలు ఎన్నిసార్లు విన్న పరవశించి పోతుంటానని అన్నారు. కృష్ణ 3వ వర్ధంతిని పురస్కరించుకొని ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు. హీరో కృష్ణ పాటలను ఆలపించిన ప్రతి ఒక్కరిని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. శ్రీ సరస్వతి కళాక్షేత్రం నిర్వాహకురాలు త్రిబుల్ ఆర్ఎం లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ముందుగా సూపర్ స్టార్ కృష్ణకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**ఈ పాటలూ.. పంచామృతమే..**

హీరో కృష్ణ గారి పాటలు మాత్రమే కాకుండా ఇతర పాటలతో కూడా కెపి అలరించారు. ఇతర గాయని మణులు కూడా ఆయా పాటలకు తమ గాత్రాన్ని అందించారు. శ్రీరాణి కలిపి పాడిన సూపర్ స్టార్ కృష్ణ పాటలు ఎంతగానో అలరించాయి. గాయని గాయకులు అనేక పాటలు పాడి ఆకట్టుకున్నారు. అదేవిధంగా సోలోగా ముద్దమందారం సినిమాలోని ముద్దుకే ముద్దొచ్చే మందారం.. అనురాగ దేవత నీవే, నవ్వుతూ బతకాలి రా తమ్ముడు పాటలతో పాటు ప్రసాద్ పాడిన నా పేరు బికారి, వంటి పాటల ద్వారా ఆకట్టుకున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగు సినీ రంగానికి సేవలు అందించి ఉన్నత స్థాయికి తీసుకువెళ్లిన సూపర్ స్టార్ కృష్ణకు గాన కళాకారులంతా కలిసి ఆయన పాటల రూపంలో ఇచ్చిన ఘన నివాళి ఓ మధురానుభూతిగా మిగిలిపోతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

**డొక్కా సీతమ్మలో రోజా మధిరకు ఛాన్స్**

కార్యక్రమానికి హాజరైన డొక్కా సీతమ్మ సినిమా ప్రొడ్యూసర్స్ సిరాజ్, ఎండి ఖాదర్ గోరిలు రోజా మధిరకు ఒక పాట పాడే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు కార్యక్రమంలో ప్రకటించారు. సూపర్ స్టార్ కృష్ణ గారి పాటలను ఎంతో అద్వితీయంగా పాడి ఆయనకు అంకితం చేయడం వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకోవడం ఎంతగానో నచ్చిందని శ్రీ సరస్వతి కళా పీఠం నిర్వాహకులకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడు శ్రీ సరస్వతి కళా పీఠానికి కృష్ణ మహేష్ ప్రజాసేన సంఘం తరపున సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. తమ నిర్మిస్తున్న డొక్కా సీతమ్మ సినిమాలో రోజా మదిరకు ఒక పాట పాడే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జర్నలిస్టు కేపీకి, రోజా మధిరకు రాబోయే తదుపరి చిత్రాలలో నటనకు అవకాశం కల్పిస్తామని తెలిపారు.

**పాటల పూతోటలో ఎస్.ఎస్.కే.పి బృందం..**

ఏ పాట పాడిన తన అద్భుతమైన గానంతో అలరించడం గాయని గాయకుల ప్రత్యేకత. అలాంటిది ఎంతగానో ప్రజలు అభిమానించే సూపర్ స్టార్ కృష్ణ పాటలు అంటే ఇంకా వేరే చెప్పాలా.. ప్రతి పాటతో తమదైన శైలిలో మ్యాజిక్ పై గాన బృందంతో కలిసి అభిమానులను అలరించారు. కార్యక్రమంలో భాగంగా అందరూ ఎంచుకున్న పాటలు కూడా కృష్ణ కెరియర్ లోనే ఆల్ టైం హిట్స్. ముందుగా భక్తతుకారం సినిమాలోని ఘణా ఘన సుందర భక్తి పాటతో మొదలుపెట్టిన తరువాత కిరాయి కోటిగాడు సినిమాలోని నమస్తే సుస్వాగతం పాటతో హీరో కృష్ణ పాటలకు శ్రీకారం చుట్టారు. గాయని రోజాతో కలిసి ఈ పాటను ఆలపించారు. ఇక తర్వాత మహాబలుడు సినిమాలోని విశాల గగనంలో చందమామ పాటను గాయని రత్న కుమారితో కలిసి ఆలపించారు. గాయని మాధవి తో కలిసి కురుక్షేత్రం సినిమాలోని మ్రోగింది కళ్యాణ వీణ, పచ్చని కాపురం సినిమాలోని వెన్నెలైనా చీకటైనా.. చుట్టాలున్నారు జాగ్రత్త సినిమాలోని రెక్కలు తొడిగి రెపరెపలాడి.. నెంబర్ వన్ సినిమాలోని సాంగ్ చాంగ్ భళా బాగుంది కదా తమ జోరు.. ఏజెంట్ గోపి చిత్రంలోని హంస భలే రామచిలక ఓలమ్మి.. మాటలతో ఆకట్టుకున్నారు. శ్రీరాణితో కలిసి చుక్కల తోటలో ఎక్కడున్నావో పాటతో పాటు సింహాసనం చిత్రంలోని వాహ్వా నీ యవ్వనం.. ప్రజారాజ్యం చిత్రంలోని గోపాలుడు వస్తే గోపెమ్మ నవ్వే.. వంటి పాటలు పాడారు.. ఆకాశంలో ఒక తార రోజా మధిరతో పాడగా అదే విధంగా ఇలా గానంతో అన్నదమ్ముల సవాల్ నాకోసమే నీవున్నది పాట అలరించారు. ఇక సోలోగా కుమార రాజా సినిమాలోని అనురాగ దేవత నీవే.. మాయదారి మల్లిగాడు సినిమాలోని నవ్వుతూ బ్రతకాలి రా.. పాటలతో దుమ్మురేపారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి కళా పీఠం తరపున ముఖ్య అతిథులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు అదేవిధంగా గాయని గాయకులకు ఎండి ఖాదర్ గోరి ప్రత్యేక సన్మానాలు చేసి అభినందించారు..

# ప్రజా తీర్పును గౌరవించడం నేర్చుకోండి

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా తీర్పును గౌరవించడం నేర్చుకోవాలి అని తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యపేట జిల్లా కేంద్రంలోని పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం తక్కువ, కోట్లకు కోట్లు సంపాదించుకోవడం ఎక్కువ అనే విధంగా బిఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వం పాలన చేసింది అని అన్నారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి 200 కోట్లు ఖర్చు చేసిందని, అధికారాన్ని దుర్వినియోగం చేసి గెలిచింది మీరు అని ఎద్దేవ చేశారు. ప్రజల మద్దతుతో గెలిచింది మేము అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సోషల్ మీడియాలో జూబ్లీహిల్స్ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ మీద ఎన్నో అబండాలు వేసిన చివరికి ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పిందని అన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనకు గెలుపు ఇదే నిదర్శనమని అన్నారు. తొందరలోనే లోకల్ బాడీ ఎన్నికలు పెడతారని తెలిపారు. గ్రామాలలో సర్పంచుల పదవులు అయిపోయి రెండు సంవత్సరాలు అవుతుందని, దాని వలన నిధులు రాక గ్రామాలు అభివృద్ధి లో ముందుకు వెళ్లడం లేదు అని తెలిపారు. బీసీలకు వ్యతిరేకంగా పనిచేసేది బిజెపి ప్రభుత్వం అని అన్నారు.





జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో వల్లల నవీన్ యాదవు ను అఖండ మెజార్టీ తో గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నేను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఏడు బూతులలో ప్రచారం చేశామని ఆ బూతులో మంచి మెజార్టీ కూడా వచ్చిందని తెలిపారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత ప్రెస్ మీట్ లో జగదీశ్వర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, వేలకోట్లు ఎలా సంపాదించారో బహిర్గతం చేస్తుందని తెలిపారు. మీరు ప్రతిపక్ష హెూదాలో ఉండి మీ సహకారాన్ని అందించండి, మీ సహకారాని మేము స్వాగతిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు గట్టు శీను, ఊర రామ్మూర్తి, , మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, నేరెళ్ల మధు, దేవేందర్,భైరబోయిన శ్రీను, తండు శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, కుంచం అంజయ్య, యాట వెంకన్న, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆగని అక్రమ షెడ్ల నిర్మాణం అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం









**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ మున్సిపాలిటీ లోని బౌరంపేట్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు అక్రమ షెడ్డు నిర్మాణం కొంత కాలం క్రితం మున్సిపల్ అధికారులు అక్రమంగా నిర్మించిన షెడ్డు నిర్మాణాన్ని కూల్చివేశారు. అయితే, అదే స్థలంలో ఇప్పుడు మళ్లీ యథేచ్ఛగా నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణంపై ఇప్పటికే చర్యలు తీసుకున్నప్పటికీ, మరలా అదే పనులు జరుగుతున్నా దుండిగల్ మున్సిపల్ అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముడుపులు ఇస్తేనే సక్రమం ఈయకపోతే అక్రమం..! ప్రభుత్వం ఇచ్చే జీతం కన్నా%%. సొంత ఆదాయంపైనే మక్కువ..!భారీ షెడ్డు నిర్మాణం కొనసాగుతుండటం ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. “అక్రమ నిర్మాణం కూల్చినా కూడా మళ్లీ ఎవరి అనుమతితో నిర్మాణం సాగుతోంది? మున్సిపల్ అధికారులు ఎందుకు మూగవోళ్లు అవుతున్నారు?” అని స్థానికులు మండిపడుతున్నారు. వెంటనే చర్యలు తీసుకుని జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాన్ని ఆపాలని, సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు మున్సిపల్ పరిధిలో నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు మాత్రం అనుమతులు లేని అక్రమ షెడ్డు అడ్డుకట్ట వేయకపోతే మాత్రం భవిష్యత్ లో తీరని నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సమాజ శ్రేయస్సుకోసం పాటుపడే పత్రిక విలేకరులకు జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు!



## తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా!!

**అక్షర విజేత, శివంపేట:** సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే మండల పత్రిక విలేకరులకు జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు అని శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని ఆర్థిక రాజకీయ సామాజిక తదితర అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ మంచి చెడులను ఎత్తిచూపి ఏ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు నే కోరుకుంటారు అని తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు.



# రంగరంగ వైభవంగ ఖమ్మం జిల్లా కుమ్మరుల “వన భోజన “"మహోత్సవం





### శ్రీ దక్ష ప్రజాపతి మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరం ఎమ్ వెంకటాయపాలెం సమీపంలోని దరిపల్లి అనంతరాములు మామిడి తోటలో ఖమ్మం జిల్లా కుమ్మరుల కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆనందోత్సాహాలతోనిర్వహించుకున్నరు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల కుల బంధువులు దక్ష ప్రజాపతి శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ వారు నిర్వహించిన కార్తీక సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఆనందోత్సాహాలతో ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడిపి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనభోజన కమిటీ అధ్యక్షులు దరిపల్లి కిరణ్ , ఉపాధ్యక్షులు మొగిలిచర్ల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ళ వెంకటరమణ, శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ బాధ్యులు ప్రోగ్రాం ఆర్గనైజర్ కానుగుల రాధాకృష్ణ ,నాంపల్లి పాపారావు ఇలాసాగరపు ప్రసాద్, కొలిచలం చిరంజీవి కొత్తపల్లి సర్వయ్య, దరిపల్లి భాస్కర్, రాచర్ల రాజు, పోరళ్ల కృష్ణ, గుమ్మిడెల్లి సైదారావు, కానుగుల వేణు, శాతరాజు పల్లి చందు, వరికొల్లు నగేష్, వరికొల్లు లక్ష్మీనారాయణ, సలహాదారులు కొల్లూరి పరుశురాములు, ఎల్ఐసి భద్రయ్య పాల్గొని ముఖ్యఅతిథిగా హాజరైన వనజీవి రామయ్య సతీమణి జానమ్మను సన్మానించారు.

# పుట్టిన ఊరి రుణం తీర్చుకుంటున్న గవర్నర్ సన్నీ రెడ్డి

### కిషన్ నగర్ గ్రామాభివృద్ధికి కదిలిన సన్నీ రెడ్డి

### రూ. లక్షలతో కాంపౌండ్ వాల్ వినాయక మండపం అభివృద్ధి కృషి.

### హర్షం వ్యక్తం చేస్తున్న కిషన్ నగర్ గ్రామస్తులు.



**అక్షర విజేత షాద్నగర్ :** తాను జన్మించిన గ్రామాభివృద్ధికైన తోడ్పాటునందిస్తూ రుణం తీర్చుకుంటున్నాడు ఓ యువకుడు.గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్నాడు.గ్రామంలో భక్తిభావాన్ని పెంపొందించేందుకు ఆలయ నిర్మాణానికైన ఖర్చులో వినాయక మండపానికి, గెస్ట్ హౌస్, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి విరాళాన్ని అందిస్తానని హామీ ఇచ్చాడు.మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఆ యువకుడు ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని నేడు ఉన్నత స్థాయికి చేరాడు. ప్రస్తుతం అమెరికాలోని స్టేట్ యూనివర్సిటీ గవర్నర్ గా సేవలందిస్తున్నాడు. గ్రామం నుంచి ఒక గవర్నర్ ఉండడం చాలా సంతోషమని గ్రామస్తులు అభినందిస్తున్నారు.2024 నవంబర్ లో జరిగిన ఎన్నికలో రిపబ్లికన్ పార్టీ తరుపున బరిలో నిలిచి 2.4 ( 24 లక్షల ) మరియు 70,000 ఓట్ల తేడా తో గెలుపొందారు గవర్నర్ అయినప్పటికీ తన పుట్టిన ఊరినీ మర్చిపోలేదు గ్రామానికి చెందిన శివాంజనేయుల దేవస్థానం ఆవరణలో వినాయకుని మండపం కాంపౌండ్ వాల్ నిర్మించడానికి హామీ ఇచ్చి మాట ప్రకారం ఈరోజు శంకుస్థాపన చేశారు.గ్రామానికి ఎలాంటి అభివృద్ధి పనులకైన ఆయన నా సపోర్ట్ ఉంటుంది అని తెలిపారు.అదే విధంగా గ్రామ మాజీ ఎంపీటీసీ కట్ట వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ బద్దుల శ్రీశైలం శాలువాతో సన్మానించి కిషన్ నగర్ గ్రామానికి చెందిన సన్నీ రెడ్డి అమెరికాలోని వెన్ స్టేట్ యూనివర్సిటీ గ్రవర్నర్ గా ఎన్నికవడం కిషన్ నగర్ గ్రామానికి తెలంగాణ రాష్ట్రానికి యావత్ భారత దేశానికి గర్వ కారణం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి, స్నేహితులు వడ్ల చెన్నయ్య చారి,కాశీనాద్, గ్రామ పెద్దలు మల్లారెడ్డి,సాదు సంజీవరెడ్డి,. తిరుపతి రెడ్డి, ఎరువ వెంకట కృష్ణ రెడ్డి,వంగ లక్ష్మ రెడ్డి,ఎడమ కృష్ణ రెడ్డి,మంకల చంద్రం,వంగ కృష్ణ రెడ్డి, మిద్దెల మల్లా రెడ్డి,ఎడమ గోవర్ధన రెడ్డి,సాదు రంగ రెడ్డి, ఎరువ జనార్ధన్ రెడ్డి,వంగ సత్యనారాయణ రెడ్డి,మిద్దెల మాధవ రెడ్డి, విత్యల నరసింహ,తేజ్యా నాయక్,ఎడమ ప్రభాకర్ రెడ్డి,ఎడమ లక్ష్మ రెడ్డి,జంగం విజయ్,గ్రామ యువకులు మిద్దెల విక్రమ్ రెడ్డి,సాదు రవికాంత్ రెడ్డి,ఎడమ శ్రీపత్ రెడ్డి,కాంతల రాజు,మిద్దెల ప్రదీప్ రెడ్డి, దేశం ప్రవీణ్ రెడ్డి, దేశం ప్రశాంత్ రెడ్డి,చిలకమారి యోగి,ఎడమ కిరణ్ రెడ్డి,సాదు రేవంత్ రెడ్డిప్రసాద్ గౌడ్. చిట్యాల నర్సింలు మరియు మనోహర్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

# సీనియర్ జర్నలిస్టు రాఘవులు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క





**అక్షర విజేత, గణపురం:**గణపురంసీనియర్ జర్నలిస్టు కవి రచయిత, దివంగత సీనియర్ జర్నలిస్టు ముక్కెర రాఘవులు గౌడ్ ఏకైక కుమార్తె గౌతమి, వెంకటేశ్ ల వివాహ వేడుక భూపాలపల్లి మండలం మొరంచ పల్లి విజయ బాలాజీ గార్డెన్స్ లో జరగగా రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రితోపాటు ప్రముఖులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ లు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# గాంధీనగర్,జంగాలపల్లి నాలుగు లైన్ల బిటి రోడ్డుకు శంకుస్థాపన




**అక్షరవిజేత, గణపురం :** గణపురం మండలం గాంధీనగర్ నుంచి జంగాలపల్లి వరకు 20 కోట్ల రూపాయలతో నాలుగు లైన్ల బిటి రోడ్డు నిర్మాణానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుఆదివారం శంకుస్థాపన చేశారు.మేడారం జాతర లోపు నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే గణపురం మండల కేంద్రంలో 18 కోట్లతో చేపట్టే బీటీ రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. అనంతరం గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆ దేవాలయంలో ఆదివారం జరిగిన విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనభూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. అనంతరం వారు మాట్లాడుతూ సీతారామచంద్ర స్వామి దేవాలయం అభివృద్ధి కొరకు తన వంతు సహకారం కృషి అందిస్తానని తెలిపారు.

# వైద్యుల నిర్లక్ష్యం వల్ల వ్యక్తి మృతి

### కోళ్ల డిసిఎం ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలతో ఉష ఆస్పత్రిలో చేరిన పెంటయ్య.

### అందుబాటులో లేని డాక్టర్లు, క్రింది స్థాయి ఉద్యోగులచే వైద్యం.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం : -** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి అనుబంధ గ్రామమైన మనోరమబాద్ కు చెందిన హనుమండ్ల పెంటయ్య (55) వృత్తి సెంట్రింగ్ లేబర్ ఆదివారం ఉదయం ఇబ్రహీంపట్నం వచ్చిన ఆయన, మంచాల రోడ్డులో వెళుతుండగా కోళ్ల డిసిఎం ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు చికిత్స నిమిత్తం ఇబ్రహీంపట్నంలోని ఇషా హాస్పిటల్ లో చేర్పించారు. సరైన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో, ఆసుపత్రిలో ఉన్న కిందిస్థాయి సిబ్బంది చికిత్స అందించడంతో అస్వస్థతకు గురై అతను మృతి చెందాడు. వైద్యం వికటించడంతోననే మృతి చెందాడంటూ మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు, మున్నీరవుతున్నారు.

# ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం

### వేణుగోపాలస్వామి ఆలయంలో ఆర్యవైశ్యుల ప్రత్యేక పూజలు

### ఘనంగా కార్తీక వన భోజనాలు





**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండల ఆర్యవైశ్య సంఘం- మహిళా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాల విందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని నాగసానిపల్లి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతనంగా ఏర్పాటు ఐన ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారం చేశారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కొత్త వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా బెజగం విఠలేశ్వర్, కోశాధికారిగా గడ్డం రాజు, మహిళ మండల సంఘం అధ్యక్షురాలుగా కొత్త సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా సిద్ధంశెట్టి స్వప్న, కోశాధికారిగా కొత్త శివ జ్యోతి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులందరూ పెద్ద ఎత్తున పాల్గొని కార్తీక వనభోజనాలు విందు స్వీకరించారు.

# ఆరు లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు..



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని ఆరో వార్డులోని నందమూరి నగర్లో ఆరు లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసినట్లు బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖర్జున్ తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని వార్డులు, ప్రతి లైనులో భూగర్భ డ్రెనేజ్ సదుపాయం కల్పించడానికి కృషి చేస్తామన్నారు. గతంలోట్యాంకర్ల తో త్రాగునీటి సరఫరా చేయగా ప్రమాదాలు తీసుకున్నాయని, ఈ సమస్యను ఆనాటి సీఈఓ సుజాత గుప్తా దృష్టికి తీసుకువెళ్లగా ఆమె వెంటనే కోటి రూపాయల తో పైపులైన్ కోసం నిధులు మంజూరు చేసిందన్నారు. 2008లో బోర్డు ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత సుమారు 80 మందికి వృద్ధాప్య మ దివ్యాంగుల పింఛన్లు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండగలా అన్నకూట మహోత్సవం




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** తాడు బందు హనుమాన్ దేవాలయంలో అన్నకూట మహోత్సవం కన్నుల పండుగగా సాగిందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. మహోత్సవంలో భాగంగా దివ్య జ్యోతి సందర్శనం ప్రత్యేకతను సంతరించుకుందని ఆయన తెలిపారు.అన్నకూట మహోత్సవంను పురస్కరించుకొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్ధించారు. పూజల అనంతరం ఆలయ అధికారులు, పూజారులు ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను సత్కరించి వేదపండితులచే ఆశీర్వచనం అందించారు.

# వైభవంగా అన్నకూట మహోత్సవం




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ నియోజకవర్గం తాడ్ బండ్ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ అన్నకుట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ఈవో నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్, సీఈవో అరవింద్ కుమార్ ద్వివేది ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. పూజల అనంతరం ఆలయ పూజారులు ఆశీర్వచనం అందజేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు తెలిపారు.

# నార్త్ అమెరికా పద్మశాలి అసోసియేషన్ 12వ వార్షికోత్సవ వేడుకలు




**అక్షర విజేత: హన్మకొండ :** నార్త్ అమెరికా పద్మశాలి అసోసియేషన్ 12వ వార్షికోత్సవ వేడుకలు సెప్టెంబర్ 19,20 తేదీలలో యునైటెడ్ స్టేట్స్ వర్జీనియాలో జరిగాయి.ఈ ఉత్సవాలకు తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి,ఢీంబాయ్ టీవీ సీఈఓ వేముల సదానందం నేత అతిథిగా హాజరైన సందర్భాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన కార్తికమాస సామూహిక వనభోజనాలు ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర అటవీ,దేవాదాయ,పర్యావరణ శాఖల మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ శాలువ కప్పి, మెమోంటో అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,అఖిల భారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్,వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆడెపు రవిందర్,గోరంటాల రాజు,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్,పద్మశాలి సంఘం నాయకులు గుండు పూర్ణచందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా కమిటీ సమావేశం

### రాబోయే కార్యాచరణపై చర్చ



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ఆదివారం బర్కత్పూర్లోని బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో సమావేశమై రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలు, పోరాటాలు, ప్రజాసమస్యలపై ఉద్యమ ప్రణాళికలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. పార్టీ బలోపేతం, బూత్ స్థాయి కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలను బాధ్యతగా తీసుకుని పరిష్కార దిశగా పార్టీ కట్టుబడి పనిచేయాలని ఈ సమావేశంలో నేతలు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా, మండల, డివిజన్ స్థాయిలోని కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడాలకు సహకారం-జంపన ప్రతాప్



**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో :** క్రీడా పోటిల్లో ప్రతిభ కనబరచిన చిన్నారులకు కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రాన్ జంపన ప్రతాప్ ఘనంగా సత్కరించారు. క్రీడాకారులకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.రంగారెడ్డి జిల్లాలో 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో స్థానిక విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో రేజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్, కరణ్ సింగ్, శివ, అరుణ్ యాదవ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్ల్యూజేఐ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ఆర్గనైజింగ్ కార్యదర్శి గా ఎనగందుల రవీందర్,కార్యవర్గ సభ్యులుగా గుడికందుల దాసు





**అక్షర విజేత:చిగురుమామిడి :** డబ్ల్యూజేఐ జర్నలిస్టు యూనియన్ కరీంనగర్ జిల్లా సర్వసభ్య సమావేశం ఆదివారం కరీంనగర్‌లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా చిగురుమామిడి మండలం నుండి ఎనగందుల రవీందర్ డబ్ల్యూజేఐ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా,గుడికందుల దాసు జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.సమావేశానికి హాజరైన సభ్యులు నూతనంగా ఎన్నికైన నాయకులను అభినందిస్తూ శు భాకాంక్షలు తెలిపారు. యూనియన్ అభివృద్ధి, జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని ఎన్నికైన రవీందర్, దాసు తెలిపారు. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి వారు కృతజ్ఞత తెలిపారు.

# ఎమ్మెల్యే పిఏగా పనిచేస్తున్న ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మైలారం గ్రామంలో ప్రభుత్వ స్కూల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రూరల్ ఎమ్మెల్యే పిఏ గా పనిచేస్తున్నారని వారి పైన జిల్లా ఉన్నతాధికారులు, విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో కోటగల్లి నీలం రామచంద్ర భవన్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు పీఏలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు పని చేయొద్దని విద్య హక్కు చట్టం, సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను దిక్కరించి పిఏగా పనిచేస్తున్నాడని, పిఏగా పనిచేయడానికి ప్రభుత్వం నుంచి ఏమైనా అనుమతి ఉందా అని ప్రశ్నించారు. రాష్టంలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, పేద విద్యార్థులు పాఠాలు చెప్పాల్సింది పోయి ప్రభుత్వ ఉపాధ్యాయుడు అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటూ పీఏ గా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. గతంలోనే సంబంధిత ఎంఈఓ కు, డీఈవో కు విషయాన్ని చేరవేశామని ఇప్పటివరకు చర్యలు చేపట్టలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్తూనే ఉపాధ్యాయులను పీఏ గా పెట్టుకోవడం ఏంటని ప్రశ్నించారు. విధులు నిర్వహించకుండా లక్ష రూపాయలు జీతం తీసుకుంటున్న శ్రీనివాసరెడ్డి పై చర్యలు చేపట్టాలని లేనిచో ఆందోళన కార్యక్రమలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు నిఖిల్, మనోజ్, నగర అధ్యక్ష కార్యదర్శులు సిర్రం పవన్ కుమార్, డి.సాయి కిరణ్, నాయకులు రాజేష్, శంకర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సమతా నగర్లో బాలల దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సమతా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు స్థానికులు తెలిపారు. ఈ వేడుకలకు ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నట్లు వివరించారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించగా గెలిపించిన విజేతలకు బహుమతులను అందజేశారు. భావి భారతీయులు వారే అని వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ముద్ద నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా చైల్డ్ సైకాలజికల్ మమత ఏలూరి పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు లోకాదాస్ నాగేశ్వరరావు, సుధన్ రెడ్డి, రేణుక, రాకేష్, కాలనీ సభ్యులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# రాంకీ పవర్ ప్లాంట్ కాజీపల్లి, గడ్డపోతారం పల్లెలను ఖైదు చేస్తున్న ఘాటైన కాలుష్యం

## తాండా ప్రజల "బతుకుదెరువు" కోసం మంగళగానం జీవన పోరాటం తీవ్రం

**అక్షర విజేత, దుండిగల్:-** దుండిగల్ తండా లో నివసిస్తున్న తాండా ప్రజలు నేడు అసలైన మృత్యుంజయుల్లా జీవనం కోసం పోరాటం చేస్తున్నారు.తాము శ్వాస తీసుకుంటున్న గాలే విషంగా మారడంతో,తాగుతున్న నీళ్లు మలినాలకెక్కడంతో,వాసనలతో ఊపిరి ఆడని పరిస్థితుల్లో ప్రజలు రోజూ ఎదుర్కొంటున్నది చావుతో పోరాటం. "ఊపిరి ఆడదు%ౌ% కళ్లు తెరవలేం%ౌ% పిల్లలు, పెద్దలు రోగాలతో అలమటిస్తున్నారు.ప్రభుత్వం ఉందో లేదో అసలు తెలియని పరిస్థితి."అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతుచిక్కని రోగాలు %-% అర్థం కాని మరణాలు రాంకీ పవర్ ప్లాంట్, అలాగే కాజీపల్లి గడ్డపోతారం పరిధిలోని ఎస్ ఎం ఎస్, కేకులే, సరేకా వంటి రసాయన సంస్థల నుంచి వెలువడుతున్న ఘాటు వాయువులు గ్రామాల్ని ముంచెత్తుతున్నాయి. దీని ప్రభావం భయంకరంగా మారింది.గర్భస్రావాలు భారీగా పెరుగుతున్నాయి క్యాన్సర్ కేసులు ఆందోళనకర స్థాయికి చేరుకున్నాయి శ్వాసకోశ సమస్యలు, చర్మ వ్యాధులు, కళ్ల సమస్యలు అధికం పశువులు వరుసగా చనిపోవడం పంటలపై దుష్ప్రభావం తీవ్రమవడం. "పీసీబీ చూడదు%ౌ% ప్రభుత్వం స్పందించదు" "పర్యావరణ నియంత్రణ మండలి (%ూజదీ%) కన్నెత్తి చూడటం లేదు.ఎంత కంప్లైంట్ చేసినా ఫలితం లేదు."పిల్లలు, మహిళలు, వృద్ధులు అందరి ఆరోగ్యాన్ని ఈ కాలుష్యం నాశనం చేస్తుందనే తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. "ఈ సమస్య తాండాలకే కాదు 10 కిలోమీటర్ల పరిధి అంతా ప్రమాదంలో" ఉంది స్థానిక ప్రజలు చుట్టుపక్కల గ్రామాలకు ఒకే విజ్ఞప్తి చేస్తున్నారు"ఇది మా సమస్య మాత్రమే కాదు కనీసం పది కిలోమీటర్ల పరిధిలో ఉన్న అందరికీ ప్రమాదం. వ్యక్తిగతంగా కాదు.. అందరం కలిసి నిలబడాలి." "మన ప్రాంతాలను రక్షించుకోవాలి అందరం ముందుకు రావాలి"పర్యావరణాన్ని నాశనం చేస్తున్న ఈ కంపెనీల అసలు బండారాన్ని బయట పెట్టే సమయం వచ్చిందని ప్రజలు పిలుపునిస్తున్నారు."రాంకీ పవర్ ప్లాంట్‌తో పాటు ఎస్ ఎం ఎస్ , కేకులే, సరేకా లాంటి విషవాయువులు వెదజల్లే కంపెనీల దుర్మార్గాలను బయటపెట్టాలి. మన ప్రాంతాలను మనమే కాపాడుకోవాలి."స్థానిక తాండాలు ప్రజల జీవన హక్కు కోసం పోరాట యాత్ర మొదలుపెట్టాయి.ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం ఈ పోరాటంలో స్వరం కలపాలని దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ విజ్ఞప్తి చేసారు



# అంతర్ రాష్ట్ర ట్రాన్స్ ఫార్మర్ కాయిల్స్ దొంగల ముఠా అరెస్ట్



40 కిలోల కాపర్ కాయిల్స్ . . .రూ.5.5లక్షల నగదు స్వాధీనం

విలేకరుల సమావేశంలో పోలీసు కమిషనర్ సాయిచైతన్య

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అంతర్ రాష్ట్ర ట్రాన్స్‌ఫార్మర్ కాయిల్స్ దోపిడీ ముఠాను ఇందల్వాయి వద్ద పట్టుకొని 40 కిలోల కాపర్ కాయిల్స్, రూ.5.5లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. ఆదివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ వివరాలు వెల్లడించారు. గత సంవత్సరం కాలం నుంచి నిజామాబాద్ జిల్లా లోని ఇందల్వాయి, ధర్పల్లి, డిచ్‌పల్లి, జక్రాన్‌పల్లి, మెండోరా, ముప్కాల్, మోర్తాడ్, మోపాల్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, నవీపేట్, వర్ని, మండలాల్లో



ఈ ముఠా కార్యకలాపాలు నిర్వహిస్తూ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసంచేసి అందులోని కాపర్ కాయిల్స్ చోరీ చేస్తున్నారు. అంతరాష్ట్ర దొంగల ముఠా లోని ఏడుగురు సభ్యులలో నుంచి ఐదుగురిని శనివారం అరెస్టు చేశామని, అలాగే దొంగలించిన కాపర్ కాయిల్స్ ను కొన్న ముగ్గురు వ్యక్తులను కూడా అరెస్ట్ చేశామన్నారు. నిందితులు నిజామాబాద్ జిల్లా లోని పై పోలీస్ స్టేషన్ పరిధిలలో 101 ట్రాన్స్ ఫార్మర్ లను పగులగొట్టి అందులో ఉన్న కాపర్ కాయిల్స్ ను చోరీ చేయగా 44 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నిజామాబాద్ ఏసీపీ రాజ వెంకట రెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ టీం లను నియమించగా శనివారం ఇందలవాయి మండల పరిధిలో గన్నారం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానం వచ్చి నిందితులను పట్టుకున్నారు. మహారాష్ట్రకు చెందిన తుంబారె సుధాకర్, ఉత్తర ప్రదేశ్ కు చెందిన హర్బీర్ శర్మ, ఏపీ కి చెందిన అలీ మహమ్మద్, యడాల వెంకటేశ్వర్లు , మహబూబ్ నగర్ కుచెందిన శానపల్లి రవీందర్ అనే నిందితులను పట్టుకున్నారు. అలాగే కాపర్ కాయిల్స్ కొనుగోలు చేసిన వ్యాపారులు, లింగప్ప, గాజుల శ్రీ శైలం, మహమ్మద్ హైదర్ అలీ లను అరెస్ట్ చేశారు. అనంతరం వారి వద్ద నుంచి 40






కేజీల కాపర్ కాయిల్స్, రూ. 5 లక్షల 50 వేల నగదు, రెండు స్కూటీ లు, 6 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసి కోర్ట్ ముందు హాజరుపర్చారు. ఈకేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించిన ఏసీపీ రాజ వెంకట రెడ్డి డిచ్ పల్లి సీఐ వినోద్, ఇందల్వాయి ఎస్సై సందీప్, డిచ్ పల్లి ఎస్సై షరీఫ్, జక్రాన్ పల్లి ఎస్సై మహేష్, సిబ్బందిని సీపీ అభినందించారు.

# విద్యే ప్రజలకు వెలుగునిచ్చే దీపం



విద్యాదానం అన్నిటికంటే గొప్పది

విద్యార్థుల భవిష్యత్తు కోసం స్కిల్ యూనివర్సిటీ

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** విద్య సర్వరోగ నివారిని . . . ప్రతి సమస్యకు పరిష్కారం విద్యలోనే ఉందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. తొర్లికొండ గ్రామ ఉపాధ్యాయుడు జెస్సు వినోద్ కుమార్ పదవీవిరమణ మహోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయుడిగా ఆయన చేసిన సేవలను ప్రశంసిస్తూ ప్రజల మనసులు దోచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి మాట్లాడతూ అన్ని దానాల కెల్ల విద్యా ధానం గొప్పదని, తల్లిదండ్రుల తర్వాత పిల్లల జీవితాలను మార్చేది గురువులేనని, ఉపాధ్యాయ వృత్తి ఒక మహోన్నతమైన సేవా యజ్ఞమని తెలిపారు. అత్యాధునిక ఉద్యోగాల ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే స్కిల్స్ తప్పనిసరి అని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీను ఏర్పాటు చేసిందని ఆయన స్పష్టం చేశారు. మన విద్యార్థులు ఎక్కడికెళ్లినా తమ ప్రతిభతో ,నైపుణ్యాలతో ఉద్యోగాలు సంపాదించగలగాలని ఇదే మా ప్రభుత్వ లక్ష్యమని భూపతిరెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో విద్యా రంగం నిర్లక్ష్యానికి గురై, విద్యార్థులు చెడు అలవాట్ల బారిన పడ్డారని ఆయన విమర్శించారు. పెండింగ్ బకాయిలను సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రాధాన్యతగా పరిష్కరిస్తోందని పేర్కొన్నారు. పదవీవిరమణ పొందిన జెస్సు వినోద్ కుమార్‌ను అభినందిస్తూ తెలంగాణ ఉద్యమ కాలంలో తనతో కలిసి పోరాడిన రోజులను ఎమ్మెల్యే స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు జెస్సువినోద్ దంపతులు, బిజెపి పార్టీ రాష్ట్ర నాయకుడు అల్జాపూర్ శ్రీనివాస్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి ,మాజీ డిసిఎంఎస్ చైర్మన్





మునిపల్లి సాయి రెడ్డి, మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు జి. రాజేందర్, మండల కాంగ్రెస్ పార్టిఅధ్యక్షుడు జి చిన్నారెడ్డి, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, పిఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులునాయకులు అంకం నరేష్,ముఖ్య వ్యాఖ్యాత పోలస రాములు, వివిధ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్లోని పార్కుల అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల

నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి కార్పొరేటర్ బన్నాల..





**అక్షరజేత,ఉప్పల్ చిలకనగర్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ మండలం చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ సీనియర్ సిటిజన్స్ పార్క్ లో, ఫ్రీడమ్ పార్కులో, నార్త్ కళ్యాణ్ పూరి పార్కులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను హార్టికల్చర్ విభాగమ అధికారులతో కలిసి పర్యవేక్షించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ ఫ్రీడమ్ పార్కులో గజబు చుట్టూ ఫ్లోరింగ్ పనులను, ఫ్రీడమ్ పార్కులో నూతన బోర్ ఏర్పాటు మొదలగు పనులను నిర్ణీత సమయంలో పూర్తిచేసి ప్రజలకు వీలైనంత త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని జిహెచ్ఎంసి ఆర్టికల్చర్ విభాగం అధికారులను ఆదేశించడం జరిగింది.నార్త్ కళ్యాణ్ పూరి లోని పార్కులో స్ట్రీట్ లైట్స్ కి అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను అన్నిటిని వెంటనే తొలగించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని పార్కులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని తెలపడం జరిగింది. కార్యక్రమంలో బాలాజీ ఎంక్లేవ్ అసోసియేషన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి ,ఓంకార్ సింగ్, వేణుగోపాల్ రెడ్డి, హార్టికల్చర్ విభాగమ అధికారులు బాలు,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ, ముద్దం శ్రీనివాస్ యాదవ్ ఫోటో బాలు,జగన్ శ్యామ్ ,బంటి గౌడ్ , మొదలగు వారు పాల్గొన్నారు.

# డబ్ల్యూజేఐ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా ఎనగందుల రవీందర్,కార్యవర్గ సభ్యులుగా గుడికందుల దాసు





**అక్షర విజేత:చిగురుమామిడి :** వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జర్నలిస్ట్ యూనియన్ కరీంనగర్ జిల్లా సర్వసభ్య సమావేశం ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా చిగురుమామిడి మండలం నుండి ఎనగందుల రవీందర్ డబ్ల్యూజేఐ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ,గుడికందుల దాసు జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.సమావేశానికి హాజరైన సభ్యులు నూతనంగా ఎన్నికైన నాయకులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ అభివృద్ధి, జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని ఎన్నికైన రవీందర్, దాసు తెలిపారు. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి వారు కృతజ్ఞత తెలిపారు.

# కొబ్బరి బోండం చెరకు రసం సమ్మర్‌లో ఏది బెస్ట్ డ్రింక్



వేసవి ఎండల్లో ఎటు చూసినా కొబ్బరి నీరు, చెరకు రసం బండ్లు కనిపిస్తాయి. ఈ రెండు పానీయాలు విభిన్న ఆరోగ్య లాభాలను అందిస్తాయి. కొందరు దాహం తీర్చుకోవడానికి నీటితో పాటు పండ్ల రసాలు, శీతల పానీయాలు తాగుతారు. అయప్పటికీ, వేసవిలో ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారు కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలను ఎంచుకుంటారు. కూల్ డ్రింక్స్‌తో పోల్చితే ఈ రెండు శరీరానికి ఉత్తమం. అయినప్పటికీ, ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుందో తెలుసుకోవాలి. ఈ పానీయాలు దాహాన్ని తీర్చడమే కాక, శరీరానికి అనేక పోషక ప్రయోజనాలను అందిస్తాయి. వేసవి ఎండలు మండుతున్నప్పుడు శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం అవసరం. కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలు దాహం తీర్చడమే కాక, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ రెండింటిలో ఏది వేసవిలో ఉత్తమ ఎంపిక? పోషక విలువలు, ఆరోగ్య లాభాల ఆధారంగా విశ్లేషిద్దాం.

### కొబ్బరి నీరు..

కొబ్బరి నీరు (100 మి.లీ.) సుమారు 19 కేలరీలు కలిగి తక్కువ శక్తిని అందిస్తుంది. పొటాషియం (250 మి.గ్రా.), సోడియం (45 మి.గ్రా.), మెగ్నీషియం (25 మి.గ్రా.) వంటి ఎలక్ట్రోలైట్‌లు సమృద్ధిగా ఉంటాయి. చక్కెర 3-4 గ్రాములు మాత్రమే కలిగి బరువు నిర్వహణ, మధుమేహం ఉన్నవారికి అనుకూలం. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ కొద్దిగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. వేసవిలో చెమటతో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. చర్మాన్ని తేమగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. కార్బోహైడ్రేట్స్ (3.7 గ్రా.) తక్కువగా ఉండటం వల్ల త్వరిత శక్తి అందించదు.

### చెరకు రసం..

చెరకు రసం (100 మి.లీ.) సుమారు 70-80 కేలరీలు అందిస్తుంది. సహజ చక్కెరలు (13-15 గ్రాములు) ఎక్కువగా ఉండి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇనుము (0.4 మి.గ్రా.), కాల్షియం (11 మి.గ్రా.), పొటాషియం (150 మి.గ్రా.) కలిగి రక్త ఆరోగ్యం, రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్స్, విటమిన్ బి కాంప్లెక్స్ కొద్దిగా ఉంటాయి. వేసవిలో అలసట నివారించడానికి రిఫ్రెష్‌మెంట్ డ్రింక్‌గా ప్రాచుర్యం. అధిక చక్కెర కంటెంట్ రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం, కేలరీలు పరిమితం చేసేవారికి అనుచితం. అతిగా తీసుకుంటే బరువు పెరుగుటకు కారణమవుతుంది. నీటి శాతం (90%) ఎక్కువగా ఉండి హైడ్రేషన్‌కు తోడ్పడుతుంది.

### పోషకాల్లో ఏది బెస్ట్..?

కొబ్బరి నీరు అధిక ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 600-700 మి.గ్రా., సోడియం 45 మి.గ్రా.) కలిగి శారీరక శ్రమ, వేడి వాతావరణంలో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. తక్కువ చక్కెర (11 గ్రా./కప్పు), కేలరీలు (45 కేలరీలు/కప్పు) కలిగి బరువు నియంత్రణకు అనువైనది. చెరకు రసం నీటి శాతం (90%) ఎక్కువగా ఉన్నప్పటికీ, తక్కువ ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 200-300 మి.గ్రా., సోడియం 10-20 మి.గ్రా.) కలిగి హైడ్రేషన్‌లో కొంత నెమ్మదిగా పనిచేస్తుంది. అధిక చక్కెర (30-40 గ్రా./కప్పు), కేలరీలు (150-200 కేలరీలు/కప్పు) కలిగి త్వరిత శక్తిని అందిస్తుంది. మధుమేహం ఉన్నవారికి రక్త గ్లూకోస్ స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది.

### ఎవరికి ఏది సరిపోతుంది?

కొబ్బరి నీరు రోజువారీ హైడ్రేషన్, తక్కువ చక్కెర అవసరమైనవారికి, మధుమేహం ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునేవారికి ఉత్తమం. శారీరక శ్రమ తర్వాత ఎలక్ట్రోలైట్‌లను పునరుద్ధరించడానికి అనువైనది. చెరకు రసం చురుకైన వ్యక్తులకు, అలసట సమయంలో త్వరిత శక్తి కోరుకునేవారికి అనుకూలం. అధిక చక్కెర కారణంగా వారానికి 3-4 సార్లు పరిమితంగా తీసుకోవడం మంచిది. రోడ్డు పక్కన తయారయ్యే చెరకు రసం విషయంలో పరిశుభ్రతపై శ్రద్ధ అవసరం.

# ఖాళీ కడుపుతో అరటిపండు ఇలా తింటే ఎవ్వరికీ తెలియని లాభాలు బోలెడు





అన్ని కాలాలు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఫ్రూట్ అరటి పండు. అందుకే దీనిని పేదవాడి యాపిల్ అని కూడా అంటారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే అద్భుత ఫలం అరటి పండు. అయితే, అరటి పండును కొన్ని రకాల పదార్థాలను కలిపి తినటం వల్ల ఎవరూ ఊహించని ఫలితాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటి పండు నల్ల మిరియాలు కలిపి తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది.

### 1 / 5

ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి.

### 2 / 5

నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు నంలువుగా విచ్చిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్చిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది.



### 3 / 5

అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది.

### 4 / 5

అరటి పండు- మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు. అరటి పండు మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు.

# మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు బొడ్డు చుట్టూ కొవ్వు కొవ్వొత్తిలా కరగాల్సిందే



మజ్జిగ శరీర వేడిని తగ్గించి బాడీని చల్లబరుస్తుంది. మజ్జిగ దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి అవసరమయ్యే సోడియం, క్యాల్షియంను అందిస్తుంది. ఇవి శరీరానికి శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉంచుతాయి. దీంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే, ఇన్ని లాభాలున్న మజ్జిగను అల్లంతో కలిపి తీసుకుంటే రెట్టింపు లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు.

### 1 / 5

అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.

### 2 / 5

అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది. అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది.

### 3 / 5

అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది. అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది.

### 4 / 5

పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు. పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు.

# ఫ్రీజ్‌లో తరచుగా ఐస్ పేరుకుపోతుందా ఇలా తొలగించండి బెస్ట్ ట్రిక్స్



వేసవి కాలంలో రిఫ్రిజిరేటర్ల వాడకం మరింత పెరిగింది. నీటిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌ను సాధారణంగా ఉపయోగిస్తారు. కానీ మీ ఫ్రిజ్ కొంచెం పాతదైతే, దాని ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవచ్చని మీరు చాలాసార్లు గమనించి ఉంటారు. ఈ సమస్య చాలా సాధారణం. కానీ ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయినప్పుడు దానిని తొలగించడం కష్టమవుతుంది. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం.

### 1 / 6

గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి. గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి.

### 2 / 6

డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శు భ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి.

### 3 / 6

మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు. మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు.

### 4 / 6

ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి. ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి.

### 5 / 6

ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది. ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది.

# చిన్నచూపు చూసేరు మందులకన్నా పవర్‌ఫుల్ బ్రహ్మాస్త్రం కాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు సైతం పరారే



వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు..

### ఈ వివరాలను తెలుసుకోండి..

వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. ఎన్నో పోషకాలు దాగున్న వెల్లుల్లిని రోజూ తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. ఎందుకంటే వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మీ రెగ్యులర్ డైట్‌లో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి..

### వెల్లుల్లి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..

వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ ఆరోగ్యానికి మంచిది. వెల్లుల్లిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇది జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.. అనేక ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని రక్షిస్తుంది. వెల్లుల్లి మన గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు వెల్లుల్లిని తీసుకోవాలి.. ఎందుకంటే ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి తినడం వల్ల కలిగే శోథ నిరోధక లక్షణాలు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు ఉన్నవారు ముఖ్యంగా వెల్లుల్లిని తమ ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కణ నష్టం నుండి రక్షిస్తుంది. ఆక్సీకరణ నష్టాన్ని కూడా నివారిస్తుంది. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో కూడా పోరాడుతుంది. వెల్లుల్లి జీర్ణ ఆరోగ్యానికి మంచిది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలకు మద్దతు ఇస్తుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. ఇది మంచి డీటాక్స్ లాగా పనిచేస్తుంది. వెల్లుల్లి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. చర్మ సమస్యలు, మొటిమలతో పోరాడుతుంది. ముఖం మీద ముడతలు తొలగిపోతాయి. వెల్లుల్లి వినియోగం జీవక్రియ రేటును పెంచుతుంది.

# దండకారణ్యంలో కార్పొరేట్ యుద్ధం


'మావోయిస్టులపై అంతిమ యుద్ధం' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను చేపట్టింది. అడవంతా పోలీసు క్యాంపులతో నింపేసింది. వేలాది పారామిలటరీ బలగాలు, గ్రేహౌండ్స్ దళాలతో దండకారణ్యాన్ని కొన్ని రోజులుగా జల్లెడ పడుతున్నది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆయుధాలతో అడవి అణువణువునూ శోధిస్తున్నది. ఆదివాసీ గూడేలను తగలబెడుతున్నది. నిర్దాక్షిణ్యంగా ఎన్‌కౌంటర్ పేరిట పచ్చని అడవిలో నెత్తురుటేర్లను పారిస్తున్నది. మావోయిస్టులను.. అమాయక ఆదివాసీ తెగలను ఊచకోత కోస్తున్నది. మారణహోమాన్ని సృష్టిస్తున్నది. మానవహక్కుల హననానికి పాల్పడుతున్నది. హింసతో, అణచివేతతో అడవిలో కల్లోలం రేపుతున్న ఏడాది జనవరిలో ప్రారంభమైన ఆపరేషన్ కగార్‌లో అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 500 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారంటే ఎంతటి భీతావహ పరిస్థితి నెలకొన్నదో అర్థం చేసుకోవచ్చు. మానవ హక్కుల ఉల్లంఘన ఏ తీరుగా సాగుతున్నదో ఒక అంచనాకు రావచ్చు. మరోవైపు దండకారణ్యంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని, ఆదివాసులపై జరుగుతున్న దాడిని నిలిపివేయాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ పౌరసమాజం నుంచి అంతే స్థాయిలో డిమాండ్ పెల్లుబుకుతున్నది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రజతోత్సవ సభలో లక్షలాది జనం సాక్షిగా వేదికపై నుంచి పిలుపునివ్వడంతో రాజకీయవర్గాల్లోనూ ఒక కదలిక ప్రారంభమైంది. కానీ, కేంద్రం మాత్రం మావోయిస్టు నిర్మూలనే కాదు, అడవిలో మానవ మాత్రుడు ఉండకూడదనే ధ్యేయంతోనే ముందుకు సాగుతున్నట్టుగా స్పష్టంగా తెలిసిపోతున్నది. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతున్నది. మరింతకీ ఈ మావోయిస్టులు ఎవరు? ఎక్కడినుంచి వచ్చారు? అడవుల్లో ఎందుకు మగ్గుతున్నారు? ఆయుధాలు ఎందుకు చేపట్టారు? ఆదివాసులతో వారికి అనుబంధమెక్కడది? వారికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకున్న వైరమేమిటి? స్వజాతి జనులపై ఎందుకోసం.. ఎవరికోసం ఈ హింస? ఎవరి వికాసానికీ రక్తపాతం? ఆపరేషన్ కగార్ ఆంతర్యమేంటి? ఎవరికి లాభం? మరెవరికి నష్టం? అనే మౌలిక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వాటికి జవాబులు కూడా సుస్పష్టం. మావోయిస్టులు దిగంతాల నుంచి ఊడిపడలేదు. శత్రుదేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులు కాదు. ఈ భారతావని బిడ్డలే. మన సోదరీ సోదరులే. ప్రభుత్వాలకు, వాళ్లకు, మనకు మధ్య ఉన్నది కేవలం సిద్ధాంత వైరుధ్యమే. అది శాంతిభద్రతల సమస్య కాదు. ఒక రాజకీయ ఉద్యమం. దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ వివక్షే దానికి కారణం. సూటిగా చెప్పాలంటే భారత రాజ్యాంగంలోని ఆదేశిక స్రూతాల అమలు కోసం ఒక వర్గం తరాలుగా సాగిస్తున్న సాయుధ పోరాటం. బిర్సా ముండా, కుమ్రంభీమ్‌ల ఆశయాల ప్రతిరూపమే నూతన ప్రజాస్వామిక విప్లవం. మరెందుకు మావోయిస్టులపై ఈ ప్రభుత్వాల యుద్ధం అంటారా? దండకారణ్యం గర్భంలో దాగిన లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద కోసం. దశాబ్దాల కిందటనే మైనింగ్ మొదలైనా అదింకా దండకారణ్యమంతటికీ విస్తరించలేదు. అందుకు ప్రధాన కారణం దండకారణ్యాన్ని పొదివి పట్టుకున్న ఆదివాసీలు. ఆ అడవిబిడ్డలకు ఆలంబనగా నిలుస్తున్న మావోయిస్టులు. అందుకే ఖనిజ సంపద దోపిడీకి ఏ అడ్డు లేకుండా చేసుకునేందుకు కార్పొరేట్‌శక్తులు, వాటి అడుగులకు మడుగులొత్తుతున్న కేంద్ర ప్రభుత్వ పాలకులు ఆ ఆదివాసీలు, మావోయిస్టుల ఏరివేతకు కుట్రపూరిత ప్రణాళికలకు సైతం దశాబ్దాల కిందటే తెరలేపాయి. ప్రపంచంలోనే అపారమైన, అత్యంత అరుదైన ఖనిజ నిల్వలకు చిరునామా మన భారతదేశం. అందులోనూ ప్రధానంగా దండకారణ్య ప్రాంతం. మన దేశంలో అటవీ విస్తీర్ణం 2.29 మిలియన్ చ.కి.మీ. ఆ మొత్తం విస్తీర్ణంలో మధ్య భారతంలోని దండకారణ్యం 9.60 శాతం. ఇక ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, పశ్చిమబెంగాల్ తదితర అతిపెద్ద రాష్ట్రాల్లో లక్షలాది చదరపు కిలోమీటర్ల పరిధిలో దండకారణ్యం విస్తరించి ఉన్నది. తెలంగాణ ప్రాంతంలో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలు, ఏపీలో తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఆ పరిధిలోకి వస్తాయి. ఈ అటవీక్షేత్రం లక్షల కోట్ల విలువైన ఖనిజ నిక్షేపాల నిలయం. ఈ దేశ జాతి సంపద. దాని విలువ దశాబ్దకాలం కిందటనే రూ.9 వేల లక్షల కోట్లని ఒక ప్రాథమిక అంచనా. ఇప్పుడది అంతకు రెట్టింపు. ఆ ఖనిజ సంపదపై దశాబ్దాల కిందటనే సామ్రాజ్యవాదుల కన్ను పడింది. 1968లో జపాన్‌కు చెందిన బైలదిల్లా కంపెనీ మైనింగ్ ప్రారంభించి ఇనుప రజను కొల్లగొట్టడం మొదలుపెట్టింది. ఆ తర్వాత టాటా పోస్కో, ఎస్సార్ జిందాల్, రియో టింటో, బీహెచ్‌ఐ, మిట్టల్, వేదాంత రీసోర్సెస్ వంటి విదేశీ కార్పొరేట్ సంస్థలు జతకలిశాయి. ఇప్పుడు ఆ ఖనిజ సంపద దోపిడీకి అదానీ, అంబానీ తదితర దేశీయ కార్పొరేట్ శక్తులు క్యూ కట్టాయి. ఆయా కంపెనీలకు జాతి సంపదను గంపగుత్తగా దోచిపెట్టేందుకు ఢిల్లీ పెద్దలు ఒప్పందాలు చేసుకున్నారు, చేసుకుంటూనే ఉన్నారు. రాబోయే మూడు దశాబ్దాల్లోగా అక్కడి ఖనిజసంపద యావత్‌ను కొల్లగొట్టే లక్ష్యంతో బడా పారిశ్రామికవేత్తలు, వారి కనుసన్నల్లో నడుస్తున్న కేంద్రం ముందుకు సాగుతున్నట్టు స్పష్టంగా తెలిసిపోతున్నది. అదిప్పుడు మరింత విశ్వరూపం దాల్చింది. కాంగ్రెస్ హయాంలో 90వ దశకంలో జన జాగరణ్ పేరిట మొదలైన ఊచకోత ఆ తర్వాత 2005లో సల్వాజుడుంగా రూపాంతరం చెందింది. ఆపై గ్రీన్‌హంట్‌గా, ఆపరేషన్ సమాధాన్ పేరిట ముందుకువచ్చింది. ఇప్పుడు ఆపరేషన్ కగార్ పేరిట కేంద్రం ఏకంగా అంతిమయుద్ధం ప్రకటించింది. యుద్ధరీతులు మారాయేమో కానీ దమననీతి మాత్రం మారలేదు. రూపమేదైనా వాటి లక్ష్యం ఒక్కటే. మైనింగ్ విస్తరింత. అందుకే అడవి పొత్తిళ్ల నుంచి ఆదివాసీల తరిమివేత. మావోయిస్టుల ఏరివేత. అదిప్పుడు విశ్వరూపం దాల్చింది. కార్పొరేట్ శక్తుల కోసం సాగిస్తున్న ఆపరేషన్ కగార్‌ను ఆపాలని, శాంతిచర్చలకు తాము సిద్ధమని మావోయిస్టులు ఇప్పటికే ప్రకటించారు. ఆ శాంతి కోసం దేశ మేధావివర్గం కూడా గళం విప్పుతున్నది. తాజాగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటనతో రాజకీయవర్గాల్లోనూ కదలిక వచ్చింది. అయినప్పటికీ కేంద్రం మాత్రం శాంతిచర్చల ఊసే ఎత్తడం లేదు. ఈ నేపథ్యంలోనే దండకారణ్యంలో శాంతి కోసం ఇప్పుడు పౌర సమాజం కూడా డిమాండ్ చేయాలి. ఎందుకంటే ఆదివాసీల విస్థాపన తర్వాత.. మావోయిస్టులను ఏరివేశాక జరగబోయేది ప్రకృతి వినాశనమే. దండకారణ్యాన్ని ఛిద్రం చేయడమే. పోయేది అడవే కదా? అడవిబిడ్డలే కదా? అని అనుకుంటే అంతకంటే పొరపాటు మరొకటి ఉండదు. భారతదేశంలో ఎక్కడా లేని జీవ వైవిధ్యానికి ఆలవాలం దండకారణ్యం. అనేక నదుల జన్మస్థానం. విస్తారమైన వర్షపాతానికి మూలధారం. భూగర్భజలాల పెంపులోనూ ఈ పర్వతశ్రేణులే కీలకం. లక్షల ఏండ్ల పర్యావరణ సమతుల్యతకు కేంద్రం. మరి ఖనిజ వనరుల కోసం అడవిని నరికేసి, పర్వతాలను పిప్పిచేశాక మిగిలేదంతా క్షామం. అంతేనా మైనింగ్ వ్యర్థాలతో నీరు, గాలి కాలుష్యం. వెరసి అడవంచు గ్రామాల్లో మానవ మనుగడే ఒక ప్రశ్నార్థకం. ఇదేమీ ఊహాజనితం కాదు. అమెజాన్ అడవిని నాశనం చేసుకొని నేడు తీవ్ర కరువు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న బ్రెజిల్ దేశం ఓ సజీవ సాక్ష్యం. కరువు కాటకాలతో అల్లాడుతున్న ఆఫ్రికా ఖండంలో ఒక్కొక్క దేశం చరిత్ర చెప్తున్న సత్యం. మన దేశ నడిబొడ్డులో ఆ వినాశనం ఇప్పటికే మొదలైంది. అది క్రమంగా విశ్వరూపం దాల్చుతున్నది. అందుకే ఇప్పుడు శాంతికోసమే కాదు, భవిష్యత్తు తరాల భద్రత కోసమూ గళం విప్పాలి. కదం కదపాలి. అడవిని, ఆ అడవిని వెన్నంటి కాపాడుతున్న అడవి బిడ్డల పోరాటానికి బాసటగా నిలవాలి. అది అత్యావశ్యం. మరీ ముఖ్యంగా తెలంగాణ కర్తవ్యం. ఎందుకంటే రాష్ట్ర వరదాయినిగా నిలిచే గోదావరి జలాలకు ప్రాణాధారం. ప్రాణహిత జన్మస్థానం ఆ దండకారణ్యమే.

# మరో పోరాటానికి నాంది



ఉమ్మడి రాష్ట్ర పాలనలో తెలంగాణ సమాజం నాటి పాలకుల అలసత్వంతో అణచివేతకు గురైంది. కరువు- కాటకాలతో భూములు బీళ్లు వారడం, అతివృష్టి-అనావృష్టి, ఆకలి, అప్పులు, దారిద్ర్యం వెంటాడింది. మరోవైపు పంటకు కనీస గిట్టుబాటు ధర లేక రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారు. వందల మీటర్ల లోతు వరకు బోర్లు వేసినా, బావులు తవ్వినా నీటి చుక్క దొరకని దుస్థితి. తెలంగాణ ఎడారిని మరిపించింది. ఆంధ్రా వలసవాద పాలనలో మన బతుకులేమిటో, మన గమనం ఏమిటో తెలియని అయోమయ పరిస్థితి. ఈ నేపథ్యంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను చూసి ఆవేదన చెంది ఒక వేగుచుక్కలాగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వచ్చారు. తెలంగాణ భౌగోళిక, చారిత్రక, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అణచివేతలను వివిధ కోణాల్లో అధ్యయనం చేసి ఉద్యమ వ్యూహాలను రూపొందించుకోవడంలో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారు. చివరకు తన పదవులకు రాజీనామా చేసి 2001 ఏప్రిల్ 27న జలదృశ్యం వేదికగా టీఆర్ఎస్‌ను స్థాపించి, ప్రజలను ఉద్యమ పథంలో నడిపారు. చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ ఎంత నిబద్ధతతో పని చేశారో.. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికతో అంతే నిబద్ధతతో కృషి చేశారు. ఒకనాడు ఆంధ్రా పాలకులు వ్యవసాయం దండగ అన్న చోటే వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మిషన్ భగీరథ, 24 గంటల నాణ్యమైన నిరంతర విద్యుత్తు, ఐటీ, పారిశ్రామికరంగాల్లో వృద్ధి, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాల కల్పన, కులవృత్తులకు చేయూత, ఆసరా పింఛన్లు అందజేశారు. దశాబ్దం పాటు కొనసాగిన కేసీఆర్ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయి. వినూత్న పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పును తీసుకొచ్చారు. కానీ, గత దశాబ్ద కాలంగా జరిగిన అభివృద్ధి 16 నెలల కాంగ్రెస్ పాలనలో తిరోగమనం చెందడం బాధాకరం. శాంతియుతంగా సుదీర్ఘ కాలం పోరాటం చేసి, తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన స్వరాష్ట్రాన్ని సాధించి, దశాబ్దం పాటు అధికారంలో ఉండి తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలు జరుపుకొంటున్న వేళ దగాపడిన తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఈ రజతోత్సవ సభ మరో పోరాటానికి నాంది పలుకనున్నది.

# పచ్చని పల్లెల్లో రాజకీయాల చిచ్చు



పల్లెటూరు అంటేనే ప్రకృతి సోయగాలు, అందమైన జీవితం, ఆనందాయక జీవనం, పరస్పర సహకారం, స్నేహబంధాలకు నిలయం. గడిచిన తరాల పల్లె ప్రజలు భేదాభిప్రాయాల కంటే బంధాలు, బంధుత్వాలకు ఎక్కువ విలువిచ్చేవారు. కానీ, రాను రాను కొన్ని పల్లెల్లో రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువైంది. కొందరు నేతలు తమ స్వార్థం కోసం పల్లె ప్రజలను కులాలుగా, వర్గాలుగా విడగొడుతున్నారు. వారిలో వారికే చిచ్చుపెట్టి పగలు, ప్రతీకారాలతో కొట్టుకుచచ్చేలా చేస్తున్నారు. తద్వారా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడేలా చేస్తున్నారు. పల్లె గడ్డపై రాజకీయ చిచ్చు నెమ్మదిగా వ్యాపించి, ఐక్యతను చీల్చే విషంలా మారి కల్మషమెరుగని మనుషుల మధ్య విద్వేషాన్ని పెంచుతున్నది. ప్రతి ఎన్నికతో పాటే పల్లెల్లో విభేదాలు, పగలు, ప్రతీకారాలు పెరుగుతున్నాయి. వర్గాలుగా విడిపోయిన ప్రజలు చిన్నచిన్న విషయాలపైనా గొడవ పడుతున్నారు. చివరికి ప్రాణాలు తీయటానికి కూడా వెనకాడని పరిస్థితికి వచ్చారు. ఒకే ఊరిలో రెండు వర్గాలు, రెండు ధ్వజాలు. ఒకే ఉత్సవానికి వేర్వేరు వేదికలు ఉండటం.. మిత్రులుగా ఉన్నవారు శత్రువులుగా, శత్రువులుగా ఉన్నవారు మిత్రులుగా మారడం చూస్తున్నాం. కొన్నిసార్లు బంధువులను కూడా బద్ధ శత్రువులుగా మారుస్తున్నాయి పల్లె రాజకీయాలు. చాలా చోట్ల గ్రామ పంచాయతీ సమావేశాలు అభివృద్ధి చర్చల కోసం కాకుండా పరస్పర ఆరోపణలకు అడ్డాగా మారుతున్నాయి. పంచాయతీ కార్యాలయం ఎదుట జరిగే సమావేశాల్లో అభివృద్ధి ప్రణాళికల గురించి కంటే పార్టీల గొడవలు, కార్యకర్తల కొట్లాటలు, ఎవరు ఏ పార్టీకి చెందినవారనే విషయాలే ప్రధానాంశాలు అవుతున్నాయి. పల్లెలో పార్టీకో పెద్ద రాజకీయ నాయకుడు, అతని కింద చిన్న నాయకులు.. వారి పంతమే నెగ్గాలనే ఆలోచనలు.. వెరసి గ్రామాభివృద్ధి కుంటుపడి రాజకీయ కక్షలు పెరుగుతున్నాయి. ఈ వర్గ విభేదాల కారణంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ, ముఖ్యంగా అర్హులైన వారికి చేరడం లేదు. నిత్యావసర సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కొందరికే పరిమితమవుతున్నాయి. పథకాలు అర్హులైన, అవసరమైన వారి దరి చేరకుండా ఈ వర్గ రాజకీయాలు అడ్డుకుంటున్నాయి. చాలామంది వృద్ధులు, మహిళలు, పేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. ఒకప్పుడు గ్రామాభివృద్ధి కోసం కలలు కన్న యువత రాజకీయ అసహనంతో అట్టుడుకుతున్నారు. వారి హృదయాల్లో నూతన ఆశలు మొలకెత్తాల్సిన సమయంలో నిరాశ, నిస్పృహలు అలుముకుంటున్నాయి. ఊరంతా కలిసికట్టుగా ఎదగాలనే కలలు.. 'మా వర్గమే గెలవాలనే కుటిల కాంక్షలో కనుమరుగైపోతున్నాయి. ఒక పార్టీ గెలిచి మరో పార్టీ ఓడినప్పుడు గ్రామం గెలవదు. గ్రామం గెలవడం అంటే ప్రతి ఇంట్లో వెలుగు నిండటం.. ప్రతి కుటుంబంలో సంపద పెరగడం.. గ్రామంలో పిల్లలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందడం.. వృద్ధులకు గౌరవం లభించడం.. ప్రభుత్వ పథకాలు బలహీనవర్గాలకు అందడం. ఒక్కమాటలో చెప్పాలంటే గెలుపంటే సామూహిక అభివృద్ధి. రాజకీయాలు చేయడం, పార్టీలకు మద్దతుగా నిలవడం తప్పు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారానే తన భవిష్యత్తును నిర్ణయించే నాయకున్ని ఎన్నుకునే హక్కు ఓటరుకు ఉంది. కానీ, అది గ్రామస్థాయిలో వ్యక్తిగత పగ, ప్రతీకారాలకు సాధనంగా మారడం మాత్రం సరైనది కాదు. అందుకే పల్లె ప్రజలు విచక్షణతో మెలగాలి. పెద్ద పెద్ద నాయకులంతా బాగానే ఉంటారు. కానీ, గ్రామాల్లో సామాన్య కార్యకర్తలు మాత్రం కక్షలతో జీవిస్తుంటారు. ఇలా పగప్రతీకారాలు పెంచుకుంటూపోతే మనుషులు మాత్రమే కాదు, పల్లె కూడా నాశనమవుతుంది. వర్గ, కుల బలహీనతల్ని వదిలి, గ్రామాన్ని బతికించుకోవాలి. అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాక, గ్రామ సమష్టి శ్రేయస్సు కోసం రాజకీయాలు చేయాలి. తాత్కాలికమైన వాటి కోసం బంధాలను, స్నేహాలను దూరం చేసుకోవడం సరికాదు. రాజకీయం ఎప్పుడూ అభివృద్ధి కోసం ఉండాలి. అంతేతప్ప వినాశనానికి కాదు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే ఆస్కారం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ఈ రాజకీయ కక్షలను పక్కనపెట్టి.. పల్లెలో సౌభ్రాతృత్వాన్ని, సహకారాన్ని తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పల్లెను మళ్లీ పచ్చగా, సస్యశ్యామలంగా మార్చాలి. అభివృద్ధి మార్గంలో అందరూ కలిసికట్టుగా సాగడమే ప్రజాస్వామ్యానికి నిజమైన విజయం.

# డీలిమిటేషన్‌పై గొంతెత్తాలి



సంఖ్యాబలంతో లోక్‌సభ, రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు-2025ను ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింపజేసుకున్నది. జేడీయూ, టీడీపీ వంటి మిత్రపక్షాల సహకారం బీజేపీకి తోడైంది. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. అయితే వక్ఫ్ బిల్లు విషయంలో దూకుడుగా వెళ్లిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ.. డీలిమిటేషన్ విషయంలోనూ అలాగే వ్యవహరించే అవకాశమున్నది. ఎన్డీఏ, ఇండియా కూటములతో సంబంధం లేకుండా దక్షిణాది రాష్ట్రాలు కలిసికట్టుగా పోరాడకపోతే.. దక్షిణాది రాష్ట్రాలకు, ఇక్కడి ప్రజలకు తీరని నష్టం జరిగే ప్రమాదముంది. జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన జరిగితే లోక్‌సభ స్థానాల సంఖ్య భారీగా పెరుగుతుంది. అదే జరిగితే ఉత్తరాది రాష్ట్రాలు భారీగా లబ్ధి పొందుతాయి. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, భవిష్యత్తులో దక్షిణాది గళానికి విలువ లేకుండాపోతుంది. 1951-52లో దేశ జనాభా 36 కోట్లు కాగా, అప్పుడు లోక్‌సభ సీట్లు 489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశ జనాభా 54 కోట్లు. అప్పుడు సీట్ల సంఖ్యను 545కు పెంచారు. 1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను నియంత్రిస్తే లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో లోక్‌సభ సీట్ల సంఖ్యకు మరో 25 ఏండ్లపాటు 1971 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణ చేశారు. 2001లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా.. అప్పటి ప్రధాని వాజపేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు. లోక్‌సభ సీట్ల సంఖ్య పెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ 2026లో ఎలాగైనా నియోజకవర్గాలను పునర్విభజించాలని భావిస్తున్నది. జనగణనను పూర్తి చేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా? అనేది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉన్నది. ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం 80 లోక్‌సభ స్థానాలున్నాయి. పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్ల సంఖ్య 120కి చేరుకునే అవకాశం ఉంది. రాజస్థాన్, బీహార్, మధ్యప్రదేశ్ సహా ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగే ఆస్కారం ఉంది. 1952లో పార్లమెంట్ స్థానాల సంఖ్య 489 ఉన్నప్పుడు, అందులో దక్షిణాది వాటా 25.35 శాతం. 1967లో సీట్ల సంఖ్య 522కి కాగా, దక్షిణాది వాటా 24.13 శాతానికి పడిపోయింది. 1977లో సీట్ల సంఖ్య 545కు చేరగా, దక్షిణాది సీట్ల వాటా 23.85 శాతానికి పడిపోయింది. అయితే, ప్రస్తుతం డీలిమిటేషన్‌తో తెలంగాణలో లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 20కి మాత్రమే పెరుగుతాయి. ఏపీలో 25 నుంచి 28కి, తమిళనాడులో 39 నుంచి 41కి సీట్లు పెరిగే ఆస్కారం ఉంది. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదిలోని నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటే పార్టీ సులభంగా కేంద్రంలో అధికార పీఠాన్ని కైవసం చేసుకుంటుంది. దీంతో దక్షిణాది రాష్ట్రాలు తమ హక్కులను కోల్పోయే ప్రమాదముంది. ఇప్పటికే జాతీయ భాష అంటూ హిందీని రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. నిధుల విషయంలోనూ మొదటి నుంచీ అన్యాయం జరుగుతున్నది. ఈ తరుణంలో పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గితే దక్షిణాదిని కేంద్రం అస్సలు పట్టించుకోదు. డీలిమిటేషన్ వల్ల మనకు జరిగే అన్యాయంపై దక్షిణాదికి చెందిన మెజారిటీ రాజకీయ పార్టీలు ఏకమై జేఏసీగా ఏర్పడి పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే తమిళనాడులో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, పినరయి విజయన్, భగవంత్ మాన్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇందులో పాల్గొన్నారు. పలు తీర్మానాలను ఆమోదించి కేంద్రం ముందుంచారు. డీలిమిటేషన్‌ను మరో 25 ఏండ్లు వాయిదా వేయాలన్నది ఇందులో ముఖ్యమైనది. జేఏసీ రెండో సమావేశాన్ని తెలంగాణలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపిన టీడీపీ, జనసేనతోపాటు వైఎస్ఆర్‌సీపీ సైతం ఈ దక్షిణాది రాజకీయ పార్టీల జేఏసీలో యాక్టివ్‌గా కనిపించడం లేదు. సీట్ల వాటాలో దక్షిణాదికి నష్టం జరిగితే అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంటుందని ఆ రాష్ట్రంలోని రాజకీయ పార్టీల నాయకులు గుర్తించాలి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు దక్షిణాదికి అన్యాయం చేసే డీలిమిటేషన్‌పై పోరాడాలి. లేకపోతే ప్రజల ముందు ముద్దాయిలుగా నిలబడాల్సి ఉంటుంది.

# అధ్యక్షుడి ఎంపిక అంతర్మథనం




బీజేపీ అధ్యక్షుడి ఎంపికలో గతంలో ఆరెస్సెస్‌దే పెత్తనం సాగేది. అయితే, ఇదంతా 2014కు ముందు ముచ్చట. 2014, 2019 ఎన్నికల్లో మిత్రపక్షాల మద్దతు అవసరం లేకుండా బీజేపీని మోదీ సోలోగా ఎప్పుడైతే అధికారంలోకి తీసుకువచ్చారో అప్పట్నుంచి పరిస్థితి మారిపోయింది. కానీ, 2024లో సీన్ మళ్లీ రివర్స్ అయ్యింది. ఈ ఎన్నికల్లో బీజేపీకి మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో పార్టీ అధ్యక్షుడి ఎంపికలో మోదీ ప్రభావం నామమాత్రంగా మారడంతో.. తమ ఉనికిని చాటుకోవడానికి ఆరెస్సెస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. మరోవైపు తమకు నచ్చిన వ్యక్తిని అధ్యక్షుడిగా ప్రకటించాలని మోదీ-షా వర్గం పట్టుబడుతున్నది. వెరసి సంఘ్‌పరివార్ నేతలు, బీజేపీ నాయకుల మధ్య నెలకొన్న ఈ వివాదం కారణంగా బీజేపీ అధ్యక్షుడి ఎంపికలో తీవ్రమైన జాప్యం నెలకొన్నట్టు అర్థమవుతున్నది. బీజేపీ తర్వాతి అధ్యక్షుడు ఎవరన్న దానిపై ప్రస్తుతం సర్వత్రా చర్చ జరుగుతున్నది. ఆరెస్సెస్, బీజేపీ నాయకుల మధ్య కుదిరే ఏకాభిప్రాయంపై ఆధారపడే కమలం అధ్యక్షుడి ఎంపిక జరుగుతుందనేది గత అనుభవాలను బట్టి అర్థమవుతున్నది. అయితే, ఈసారి అందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తున్నది. మార్చి 30న నాగ్‌పూర్‌లోని ఆరెస్సెస్ కేంద్ర కార్యాలయంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఆరెస్సెస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ మెమోరియల్‌ను ఆయన సందర్శించారు. అదే సమయంలో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్‌తో మోదీ భేటీ అయ్యారు. దీంతో అధ్యక్షుడి ఎంపిక విషయంలో ఆరెస్సెస్-బీజేపీ మధ్య నెలకొన్న పొరపొచ్చాలకు ముగింపు పలకడంతో పాటు కొత్త అధ్యక్షుడి ఎంపిక త్వరలోనే జరుగుతుందని అందరూ భావించారు. అయితే, అలా జరగలేదు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్-భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో అధ్యక్షుడి ఎంపికకు మరింత సమయం పట్టేలా కనిపిస్తున్నది. 2020లో బీజేపీ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన జగత్ ప్రకాశ్ నడ్డా ఇప్పటికీ ఆ పదవిలో కొనసాగుతున్నారు. బీజేపీలో సాధారణంగా 'వన్ మ్యాన్, వన్ పోస్ట్' అనే నిబంధన ఉంటుంది. అయితే, ఈ సూత్రానికి అతీతంగా నడ్డా అధ్యక్ష పదవితో పాటు ఆరోగ్య మంత్రిగా, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా పలు పదవులను చేపట్టడం గమనార్హం. నిర్ణీత సమయంలో అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియను చేపట్టడం ఆ పార్టీలో ఓ ఆనవాయితీగా, నియమంగా ఉండేది. అయితే, ఈసారి అది గాడి తప్పినట్టు తెలుస్తున్నది. గత చరిత్రను చూసుకుంటే, ఆరెస్సెస్ ఎంపిక చేసిన వ్యక్తినే బీజేపీ అధ్యక్షుడిగా నియమించడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే, గడిచిన పదేండ్లలో చూడని విధంగా నిరుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో అధ్యక్షుడి ఎంపికలో తన ఉనికిని చాటుకోవడానికి, బీజేపీ నియంత్రణను తగ్గించడానికి ఆరెస్సెస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మరుసటి ఏడాది దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడుతో పాటు పశ్చిమబెంగాల్‌లో, ఆ తర్వాతి ఏడాది సంఘ్ పరివార్‌కు అడ్డాలుగా పిలిచే యూపీ, గుజరాత్ అసెంబ్లీలకూ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో పార్టీ క్యాడర్‌పై పట్టున్న విశ్వాసపాత్రుడిని అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని ఆరెస్సెస్ భావిస్తున్నది. ఈ క్రమంలోనే 2024 ఆగస్టులో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నివాసంలో అత్యున్నత స్థాయి భేటీ జరిగింది. ఈ సమావేశంలో జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ అగ్రనేత దత్తాత్రేయ హొసబాలే, ఆరెస్సెస్ సంయుక్త కార్యదర్శి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. సంస్థాగత నైపుణ్యాలు కలిగిన వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించాలని ఆరెస్సెస్ ప్రయత్నిస్తుండగా, మోదీ-షా ద్వయం మెప్పు పొందిన వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించాలని బీజేపీ పరివారం పట్టుబడుతున్నది. గడిచిన పదేండ్లలో బీజేపీ అధ్యక్షుడు పార్టీకి సంబంధించిన వ్యక్తిగా కంటే మోదీ ప్రభుత్వానికి సంబంధించిన వ్యక్తిగా ఎక్కువగా పని చేసినట్టు ఆరెస్సెస్ భావిస్తున్నది. అయితే, ఇప్పుడు ఎంపిక చేసే వ్యక్తి ప్రభుత్వం నీడలో కాకుండా స్వతంత్రంగా పనిచేయాలని సంఘ్ పరివార్ కోరుకుంటున్నది. అడ్మినిస్ట్రేటివ్, ఆర్గనైజేషనల్ స్కిల్స్ కలిగిన సంఘ్ నేత శివరాజ్‌సింగ్ చౌహాన్ లేదా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ లేదా బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి సంజయ్ జోషిని బీజేపీ తర్వాతి అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని ఆరెస్సెస్ భావిస్తున్నది. అయితే, దీనికి భిన్నంగా.. కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్ లేదా భూపేంద్ర యాదవ్ లేదా ధర్మేంద్ర ప్రధాన్‌ను అధ్యక్ష పీఠంపై కూర్చోబెట్టాలని బీజేపీ నాయకత్వం తలపోస్తున్నది. ఒకవేళ, దక్షిణాదికి అవకాశం ఇవ్వాలనుకుంటే.. తెలంగాణ నుంచి ఎవరో ఒకరికి లేదా మహిళకు అవకాశం కల్పించాలనుకుంటే ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరికి పట్టం కట్టాలని బీజేపీ భావిస్తున్నది. కాగా యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాలకు బీజేపీ అధ్యక్షులను నియమించాల్సి ఉన్నది. ఈ క్రమంలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపికపై ఆరెస్సెస్, బీజేపీ మధ్య చర్చలు త్వరలోనే కొలిక్కివచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది.

# ఇప్పుడు యూపీఐ ద్వారా వేగంగా డబ్బు పంపవచ్చు.. త్వరలో కొత్త అప్‌డేట్




లావాదేవీల జాప్యం, నెట్‌వర్క్ సమస్యల కారణంగా డబ్బు పంపలేకపోవడం వంటి సమస్యలను వినియోగదారులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిలో ఈ సమస్యలను పరిష్కరించడానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఒక కొత్త మార్పును ప్రవేశపెట్టబోతోందని తెలుస్తోంది.. (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) వ్యవస్థ భారతదేశంలో డబ్బు బదిలీలను చాలా సులభతరం చేసింది. ఈ పద్ధతికి బ్యాంకు ఖాతాలు, నంబర్లు మొదలైనవి అవసరం లేదు. కేవలం ఒక క్లిక్‌తో డబ్బు మనం పంపాలనుకుంటున్న వ్యక్తులకు చేరుతుంది. మీరు దీనితో కిరాణా దుకాణాల నుండి షాపింగ్ మాల్స్ వరకు ప్రతిచోటా చెల్లించవచ్చు. కానీ దీనిలో కొన్ని సమస్యలు ఉన్నాయి. లావాదేవీల జాప్యం, నెట్‌వర్క్ సమస్యల కారణంగా డబ్బు పంపలేకపోవడం వంటి సమస్యలను వినియోగదారులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిలో ఈ సమస్యలను పరిష్కరించడానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ) ఒక కొత్త మార్పును ప్రవేశపెట్టబోతోంది.

**వ్యవస్థలో రాబోయే మార్పులు:** ప్రస్తుతం లావాదేవీల స్థితిని తనిఖీ చేయడానికి, రివర్సల్స్ చేయడానికి 30 సెకన్లు పడుతుంది. కానీ బిజినెస్ టుడేలో ప్రచురితమైన ఒక కథనం ప్రకారం, కొత్త మార్పు తర్వాత ఇది కేవలం 10 సెకన్లకు తగ్గనుంది. దీని వలన డబ్బు పంపడం, స్వీకరించడం ఇకపై నెమ్మదించదు. లావాదేవీ వేగంగా జరుగుతుంది. అందుకే యూపీఐ వినియోగదారులకు మెరుగైన అనుభవం ఉంటుంది.

**సెకన్లలో డబ్బు పంపండి:** ఈ మార్పులు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జారీ చేసిన సర్క్యులర్‌లో వివరంగా ఉంది. దీని ప్రకారం.. డబ్బు పంపడం, స్వీకరించడం ప్రక్రియ 30 సెకన్ల నుండి 10 సెకన్లకు తగ్గనుంది. లావాదేవీలను ధృవీకరించే సమయం కూడా 15 సెకన్ల నుండి 10 సెకన్లకు తగ్గించబడుతుంది. భారతదేశంలో %ఖూ×% వృద్ధికి మద్దతు ఇవ్వడానికి, వినియోగదారులకు మెరుగైన అనుభవాన్ని అందించడానికి ఈ మార్పులు రూపొందించారు. ఈ కొత్త మార్పు జూన్ 16, 2025 నుండి అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది.

### యూపీఐ సర్వీస్ పై జీఎస్టీ?

నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2016లో వ్యవస్థను ప్రవేశపెట్టింది. ప్రారంభంలో ఈ పద్ధతి ద్వారా జరిగే అన్ని నగదు లావాదేవీలకు ఎటువంటి రుసుము వసూలు చేయదని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ.1000 దాటిన లావాదేవీలపై 18 శాతం జిఎస్‌టి విధించాలని పరిశీలిస్తున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. దీనిని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తన ట్విట్టర్ పేజీలో ఖండించింది. ఇది అబద్ధమని స్పష్టం చేసింది

# మీ కారు కూడా ఎక్కువ ఇంధనం వినియోగిస్తుందా ఇలా చేస్తే మైలేజ్ పెరుగుతుంది



మీ వాహనం మైలేజీని పెంచుకోవాలనుకుంటే ఇంజిన్‌ను క్రమం తప్పకుండా సర్వీస్ చేయించుకోండి. అలాగే అధిక వేగంతో డ్రైవింగ్ చేయడాన్ని నివారించండి. ఇది కాకుండా మీరు నూనె నింపినప్పుడల్లా నూనె నాణ్యత అధిక స్థాయిలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించండి.. రోజుల్లో పెట్రోల్, డీజిల్ కాకుండా ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను కూడా ఎంచుకుంటున్నారు. ప్రజలు %జుం%లను ఆశ్రయిస్తున్నారు. చాలా మంది ఇప్పటికీ పెట్రోల్, డీజిల్ వాహనాలపై ఆధారపడి ఉన్నారు. చాలా సార్లు వాహనాలకు ఎక్కువ ఇంధనం అవసరం కావడం ప్రారంభమై మైలేజ్ తగ్గడం తరచుగా కనిపిస్తుంది. వాహనాలు ఎందుకు ఎక్కువ పెట్రోల్, డీజిల్‌ను వినియోగిస్తాయో, తక్కువ మైలేజీని ఇస్తాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దీని వెనుక అనేక కారణాలు ఉన్నాయి. మీ కారు కూడా తక్కువ మైలేజీని ఇస్తుంటే దానికి గల కారణాలను తెలుసుకోండి.

పాత ఇంజిన్: మీ వాహనం ఇంజిన్ పాతదైతే, దాని మైలేజ్ తక్కువగా ఉండవచ్చు. కొన్నిసార్లు పాత ఇంజిన్లలో కూడా సమస్యలు వస్తాయి. దీనితో పాటు పిస్టన్, రింగులు, సిలిండర్ అరిగిపోవడం వల్ల కూడా మైలేజ్ తగ్గుతుంది. ఇంజిన్ నిర్వహణ చాలా ముఖ్యం, దానిని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి.

నాణ్యత లేని ఇంధనం: మీరు నాణ్యత లేని ఇంధనం ఉపయోగిస్తే అది మైలేజీని కూడా ప్రభావితం చేస్తుంది. అందువల్ల మీరు ఆయిల్ నింపినప్పుడల్లా, దాని నాణ్యత బాగుందని నిర్ధారించుకోండి. తద్వారా ఇంజిన్ కూడా ప్రయోజనం పొందుతుంది.

డ్రైవింగ్ అలవాట్లు: మీరు అధిక వేగంతో డ్రైవ్ చేస్తే అది ఇంజిన్‌పై ఎక్కువ ఒత్తిడిని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో ఇంజిన్‌కు ఎక్కువ ఇంధనం అవసరమవుతుంది. మైలేజ్ తగ్గుతుంది. ఇది కాకుండా మీరు పదే పదే బ్రేకులు వేస్తే లేదా వేగాన్ని తగ్గించి పదే పదే వేగాన్ని పెంచితే, అది మైలేజీపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

పరిష్కారం ఏమిటి?

మీ వాహనం మైలేజీని పెంచుకోవాలనుకుంటే ఇంజిన్‌ను క్రమం తప్పకుండా సర్వీస్ చేయించుకోండి. అలాగే అధిక వేగంతో డ్రైవింగ్ చేయడాన్ని నివారించండి. ఇది కాకుండా మీరు నూనె నింపినప్పుడల్లా నూనె నాణ్యత అధిక స్థాయిలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించండి

# పండ్లలో రారాజు మామిడి ఈ రకం పండు తినాలంటే ఆస్తులమ్ముకోవాల్సిందే కిలో ఎంతంటే



మామిడి పండు దాని ప్రకాశవంతమైన రూబీ-ఎరుపు రంగు, మృదువైన ఆకృతి, చాలా తీపిని కలిగి ఉంటుంది. ఈ మామిడి పండ్లు జపాన్‌కు చెందినవి.కానీ ఇటీవల భారతదేశంలో, ముఖ్యంగా కాశ్మీర్, బీహార్‌లలో కూడా పండిస్తున్నారు. మియాజాకి మామిడి ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మామిడి. కిలోగ్రాముకు రూ. 3 లక్షల వరకు ఉంటుంది. ప్రతి పండును జాగ్రత్తగా పెంచుతారు. అందువల్ల, ఇది ప్రపంచవ్యాప్తంగా ఒక హోదాకి చిహ్నంగా మారింది. పండ్లలో రారాజు మామిడి అంటారు. మామిడి పండ్లు బహుశా ఇష్టపడని వారంటూ ఉండరంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే దాదాపు అందరికీ ఇష్టమైన పండ్లు మామిడి. మామిడి సీజన్ వేసవి కాలం కోసం కోట్లాది మంది ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తూ ఉంటారు. ఆమ్ పన్నా నుండి ఆమ్రాస్ వరకు మామిడి సీజన్‌లో దేశవ్యాప్తంగా మామిడి పండ్లతో తయారు చేసే విభిన్న రకాల వంటకాలు ఉన్నాయి. భారతదేశం వెయ్యికి పైగా రకాల మామిడి పండ్లను ఉత్పత్తి చేసే దేశం కాబట్టి, భారతదేశం మామిడి పండ్లకు నిలయంగా పిలుస్తారు. కానీ, ఈ అరుదైన ప్రత్యేకమైన రకాల్లో కొన్ని భారీ ధర పలుకుతుంటాయి. అది ఎంతంటే.. కిలో మామిడి పండ్లు ధర లక్షల్లో ఉంటుంది. సాధారణంగా ఒక కిలో మామిడి పండ్ల ధర డిమాండ్‌ను బట్టి రూ.100 నుంచి 200 మధ్య ఉంటుంది. కానీ ఒక జాతిరకం మామిడి పండ్ల ధర కిలో రూ.3 లక్షల వరకు ఉంటుందంటే నమ్ముతారా? అవును మీరు విన్నది నిజమే. కిలో మామిడి పండ్ల ధర రూ.3 లక్షల వరకు మార్కెట్‌లో పలుకుతుంది. మియాజాకి మామిడి పండు దాని ప్రకాశవంతమైన రూబీ-ఎరుపు రంగు, మృదువైన ఆకృతి, చాలా తీపిని కలిగి ఉంటుంది. ఈ మామిడి పండ్లు జపాన్‌కు చెందినవి.కానీ ఇటీవల భారతదేశంలో, ముఖ్యంగా కాశ్మీర్, బీహార్‌లలో కూడా పండిస్తున్నారు. మియాజాకి మామిడి ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మామిడి. కిలోగ్రాముకు రూ. 3 లక్షల వరకు ఉంటుంది. ప్రతి పండును జాగ్రత్తగా పెంచుతారు. అందువల్ల, ఇది ప్రపంచవ్యాప్తంగా ఒక హోదాకి చిహ్నంగా మారింది

# ఇది మీకు తెలుసా పాన్ కార్డ్ పై రూ. 5 లక్షల రుణం




నేటి డిజిటల్ యుగంలో పాన్ కార్డ్ కేవలం గుర్తింపు కార్డు మాత్రమే కాదు, ఆర్థిక లావాదేవీలలో మీ విశ్వసనీయతకు రుజువుగా మారింది. పాన్ నంబర్ అనేది భారత ప్రభుత్వ ఆదాయపు పన్ను శాఖ జారీ చేసిన 10 అంకెల ఆల్ఫాన్యూమరిక్ గుర్తింపు సంఖ్య. ఇది పౌరుల ద్రవ్య లావాదేవీలను పర్యవేక్షిస్తుంది. ఇప్పుడు దాదాపు ప్రతి బ్యాంకు ఖాతాకు పాన్ కార్డును లింక్ చేయడం తప్పనిసరి అయ్యింది. ఇది రుణ సంస్థలు మీ %ఖీజ%ని ధృవీకరించడం సులభతరం చేసింది. ఆధార్ కార్డుతో లింక్ చేయడం వల్ల, పాన్ ప్రామాణికత, భద్రత మరింత పెరుగుతుంది. అందుకే ఇప్పుడు పాన్ కార్డు ఆధారంగా వ్యక్తిగత రుణం తీసుకోవడం సాధారణ, సులభమైన ఎంపికగా మారింది.

### పాన్ కార్డ్ లోన్ తీసుకునేటప్పుడు ఈ విషయాన్ని గుర్తుంచుకోండి

మీరు పాన్ కార్డ్ ద్వారా రూ. 5 లక్షల వరకు వ్యక్తిగత రుణం తీసుకోవాలనుకుంటే మీకు ప్రభుత్వం జారీ చేసిన పాన్, ఆధార్ కార్డ్ రెండూ అవసరం. రెండు కార్డులు ఒకదానికొకటి లింక్ చేయబడి ఉండటం ముఖ్యం. ఎందుకంటే లేకపోతే, రుణ ప్రక్రియ ఆలస్యం కావచ్చు. రెండు పత్రాలు లింక్ చేయబడితే, రుణం ఆమోదించినా 24 గంటల్లోపు మొత్తం మీ ఖాతాకు బదిలీ అవుతుంది. మీకు పాన్ కార్డ్ లేకపోతే లేదా అది ఆధార్‌తో లింక్ కాకపోతే మీకు రుణం లభించే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయి.

### రుణం కోసం ఈ పత్రాలు అవసరం:

పాన్ కార్డుపై రూ.5 లక్షల రుణం పొందడానికి ఈ కిందిపత్రాలు అవసరం:

గుర్తింపు రుజువుగా ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఓటరు.

చిరునామా రుజువుగా ఈ పత్రాలలో ఏదైనా ఒకటి.

గత మూడు నెలల బ్యాంక్ స్టేట్‌మెంట్‌లు.

ఫారం 16 తో ఇటీవలి రెండు నెలల జీతం స్లిప్ లేదా జీతం సర్టిఫికేట్.

### పాన్ కార్డ్ లోన్ ప్రత్యేక లక్షణాలు:

పాన్ కార్డుపై వ్యక్తిగత రుణం పొందే ప్రక్రియ చాలా సులభం. దీని కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దీనిలో ప్రాథమిక వివరాలను మాత్రమే పూరించాలి. పాన్ ద్వాం ప్రక్రియను పూర్తి చేయాలి. ఈ రకమైన రుణం తక్షణ ఆమోదం పొందుతుంది. అందుకే మీరు అత్యవసర పరిస్థితుల్లో కూడా త్వరగా డబ్బు పొందవచ్చు. మీరు వివిధ బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలను పోల్చినట్లయితే, మీరు వడ్డీ రేట్ల ప్రయోజనాన్ని కూడా పొందవచ్చు. దీని కోసం పత్రాల సంఖ్య కూడా చాలా తక్కువ. పాన్, ఆధార్ మాత్రమే సరిపోతాయి. అలాగే, తిరిగి చెల్లించడానికి అనువైన %జువీ×% సౌకర్యం ఉంటుంది. దీని కాలపరిమితి 6 నెలల నుండి 96 నెలల వరకు ఉంటుంది.

### పాన్ కార్డ్ లోన్ కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి?

ముందుగా మీరు పాన్ కార్డుపై వ్యక్తిగత రుణం ఇచ్చే బ్యాంక్ లేదా ఫైనాన్స్ కంపెనీని ఎంచుకోవాలి. దీని కోసం వడ్డీ రేటు, రుణ మొత్తం, తిరిగి చెల్లించే నిబంధనలు, సంస్థ విశ్వసనీయతను గుర్తుంచుకోవాలి. తరువాత సంబంధిత బ్యాంకు వెబ్‌సైట్‌కి వెళ్లి 'ఇప్పుడే దరఖాస్తు చేసుకోండి' అనే ఆప్షన్‌పై క్లిక్ చేయండి. మొబైల్ నంబర్, %ూ్యూ% నింపిన తర్వాత దరఖాస్తు ఫారమ్‌లో మీ పేరు, పాన్ నంబర్, పుట్టిన తేదీ, పిన్ కోడ్‌ను పూరించండి. ఇప్పుడు "ప్రొసీడ్" పై క్లిక్ చేసి, లోన్ మొత్తాన్ని, రకాన్ని (టర్మ్, ఫ్లెక్సీ టర్మ్, ఫ్లెక్సీ హైబ్రిడ్) ఎంచుకోండి. తరువాత లోన్ వ్యవధిని ఎంచుకుని, కేవైసీ వివరాలను పూరించడం ద్వారా ఫారమ్‌ను సమర్పించండి.

### అర్హత ప్రమాణాలు

పాన్ కార్డ్ లోన్ కోసం దరఖాస్తుదారుడు భారత పౌరుడై ఉండాలి. అతని వయస్సు 21 నుండి 60 సంవత్సరాల మధ్య ఉండాలి. పాన్ కార్డ్ కలిగి ఉండటం అవసరం. క్రెడిట్ స్కోరు బాగా ఉండాలి. అలాగే, శాశ్వత, సాధారణ ఆదాయ వనరు ఉండాలి. వ్యక్తి ఉద్యోగి అయినా లేదా స్వయం ఉపాధి పొందుతున్నా. అలాగే, రుణం నుండి ఆదాయం (%ఋ×%) నిష్పత్తి తక్కువగా ఉండాలి. ఉదాహరణకు, మీ నెలవారీ ఆదాయం రూ.50,000, మీ నెలవారీ రుణం, క్రెడిట్ చెల్లింపులు రూ.28,000 అయితే, 56% అవుతుంది. సాధారణంగా 40% కంటే తక్కువ మంచిదని పరిగణిస్తారు.

### పాన్ కార్డ్ ఎక్కడ ఉపయోగపడుతుంది?

పాన్ కార్డు రుణాలకు మాత్రమే కాకుండా, ఆదాయపు పన్ను చెల్లించడం, రూ.5 లక్షల కంటే ఎక్కువ విలువైన ఆస్తిని కొనుగోలు చేయడం, వాహనం కొనడం లేదా అమ్మడం, క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం, బ్యాంకు ఖాతా తెరవడం, షేర్లు మరియు బాండ్లలో రూ.50,000 కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టడం, అద్దెకు ఇవ్వడం, ఆన్‌లైన్ వ్యాపారం ప్రారంభించడానికి కూడా అనేక ముఖ్యమైన ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఉపయోగిస్తారు. పాన్ తప్పనిసరి.

# బంగారం ధర రూ.19,000 తగ్గుతుందా? కారణాలు ఏంటి



దిగుమతి ఒప్పందాలపై ట్రంప్ కాస్త భిన్నమైన వైఖరి తీసుకున్న తర్వాత ప్రపంచ మార్కెట్లు ఇప్పుడు స్థిరత్వాన్ని చూస్తున్నాయి. ఫలితంగా బంగారం ధర కూడా తగ్గింది. అందువల్ల ఈ పరిస్థితులన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే రాబోయే కాలంలో బంగారం ధర 80 వేలకు తగ్గవచ్చని అంచనా.. గత కొన్ని రోజులుగా బంగారం ధరలు స్థిరంగా పెరుగుతున్నాయి. బంగారం కూడా లక్ష దాటి కాస్త వెనక్కి వచ్చింది. అయితే, ఇప్పుడు బంగారం ధరలో తగ్గుదల చూస్తున్నాము. ఇంతలో భవిష్యత్తులో బంగారం ధర 19,000 రూపాయల వరకు తగ్గే అవకాశం ఉందని ఇప్పుడు వ్యక్తమవుతోంది. బంగారం 19 వేలు ఎందుకు చౌకగా మారవచ్చు? దాని వెనుక ఉన్న అసలు కారణం ఏమిటి?

### బంగారం చౌకగా మారవచ్చు:

కొన్ని రోజుల క్రితం బంగారం ధర తోలకు రూ. లక్ష దాటింది. అయితే, ఇప్పుడు బంగారం దాదాపు 7 నుండి 8 వేలు తగ్గింది. ఇంతలో బంగారం ధర రాబోయే నాలుగు నుండి ఆరు నెలల్లో దాని ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి నుండి 19,000 వరకు తగ్గవచ్చు.

### బంగారం ఎంత చౌక అవుతుంది?

రాబోయే నాలుగు నుండి ఆరు నెలల్లో బంగారం ధర రూ. 80,000 కు తగ్గే అవకాశం ఉందని కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో బంగారం ధర పది గ్రాములకు 80 నుండి 85 వేలకు చేరుకునే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంతో దిగుమతి ఒప్పందం పెంచడం వల్ల బంగారం ధరలు పెరిగాయి. దిగుమతి ఒప్పందాలపై ట్రంప్ కాస్త భిన్నమైన వైఖరి తీసుకున్న తర్వాత ప్రపంచ మార్కెట్లు ఇప్పుడు స్థిరత్వాన్ని చూస్తున్నాయి. ఫలితంగా బంగారం ధర కూడా తగ్గింది. అందువల్ల ఈ పరిస్థితులన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే రాబోయే కాలంలో బంగారం ధర 80 వేలకు తగ్గవచ్చని అంచనా.

### బంగారం ధరలు తగ్గడానికి కారణాలు ఏమిటి?

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బంగారం ధర నిరంతర హెచ్చుతగ్గులను చూసింది. జనవరిలో బంగారంలో పెట్టుబడిదారులు దాదాపు 21 శాతం రాబడిని పొందారు. బంగారం ఒక సంవత్సరంలో దాదాపు 32 శాతం రాబడిని ఇచ్చింది. దీని వెనుక చాలా కారణాలున్నాయి. ప్రపంచ ఉద్రిక్తతలు, భౌగోళిక రాజకీయ పరిస్థితులు బంగారం ధరల పెరుగుదలకు దారితీశాయి. అయితే ప్రస్తుతం ప్రపంచ ఉద్రిక్తతలు తగ్గాయి. రష్యా, ఉక్రెయిన్ మధ్య శాశ్వత కాల్పుల విరమణ కోసం అమెరికా ప్రయత్నిస్తోంది. అందువల్ల, బంగారం ధరలు పెరగడానికి ఉన్న అనుకూలమైన పరిస్థితులు ఇప్పుడు లేవు. అందుకే బంగారం ధర తగ్గుతోంది.

# రైల్వే కీలక నిర్ణయం రైలులో ప్రయాణించే ముందు ఇవి తెలుసుకోండి



అసౌకర్యం, భద్రతా సమస్యలను కలిగించే తరచుగా వచ్చే సమస్య రద్దీ. వెయిటింగ్ లిస్ట్‌లలో ఉన్న ప్రయాణికులను సాధారణ కోచ్‌లకే పరిమితం చేయడం ద్వారా ప్రయాణాన్ని మరింత వ్యవస్థీకృతంగా, ఆనందదాయకంగా మార్చాలని భారతీయ రైల్వేలు ఆశిస్తున్నాయి. ఒక ప్రయాణికుడు రైలు.. భారత రైల్వే మే 1 నుండి కొత్త నిబంధనలను అమలు చేసింది. కొత్త నిబంధనలు వెయిటింగ్ లిస్ట్‌లోని ప్రయాణికులను ప్రభావితం చేస్తాయి. కొత్త నిబంధనల ప్రకారం, వెయిటింగ్ టిక్కెట్లు ఉన్న రైలు ప్రయాణికులు ఇకపై స్లీపర్లు లేదా కోచ్‌లలో ప్రయాణించడానికి అనుమతి ఉండదని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది. నివేదిక ప్రకారం, వెయిటింగ్ లిస్ట్ టిక్కెట్లు ఉన్న ప్రయాణికులు, ఆన్‌లైన్‌లో లేదా కౌంటర్ నుండి కొనుగోలు చేసినా, సాధారణ (రిజర్వ్ చేయని) కోచ్‌లలో మాత్రమే ఎక్కవచ్చు. ఏసీ, స్లీపర్ క్యాబిన్లలో వారికి అనుమతి ఉండదు.

### నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా:

వెయిటింగ్ లిస్ట్ టిక్కెట్లతో రిజర్వ్ కోచ్‌లలో ప్రయాణించే వారిపై ఇప్పుడు చర్యలు తీసుకుంటామని నివేదించింది. స్లీపర్ కోచ్‌లలో ప్రయాణించే అటువంటి ప్రయాణికులకు జరిమానా విధించనున్నారు. అదే సమయంలో ఎయిర్ కండిషన్డ్ కోచ్‌లలో ప్రయాణించే ప్రయాణికులకు కూడా జరిమానా ఉంటుంది. నిబంధనలను ఉల్లంఘించిన వారి నుండి బోర్డింగ్ పాయింట్ నుండి తదుపరి స్టేషన్ వరకు ఛార్జీలను కూడా వసూలు చేస్తుంది. ఈ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ప్రయాణ టికెట్ ఎగ్జామినర్లు లేదా టీటీఈలను ఆదేశించారు. వెయిటింగ్ లిస్ట్ టిక్కెట్లు ఉన్నవారు తదుపరి స్టేషన్‌లో రిజర్వ్ కోచ్‌లలో ఎక్కడానికి ప్రయత్నించినట్లయితే వారిని డీబోర్డింగ్ చేసి జరిమానా విధించనున్నట్లు తెలిపింది.

### ఇప్పుడు 60 రోజులు:

అడ్వాన్స్ రిజర్వ్ పీరియడ్ (%ూా్రా%) మార్పు ఇప్పుడు 120 రోజులకు బదులుగా 60 రోజులు. ఫలితంగా పర్యాటకులు ఇప్పుడు నాలుగు నెలల ముందుగానే టిక్కెట్లు కొనుగోలు చేయడానికి బదులుగా రెండు నెలల ముందుగానే టిక్కెట్లు కొనుగోలు చేయవచ్చు. భద్రతను మెరుగుపరచడానికి, దుర్వినియోగాన్ని నిరోధించడానికి ఇప్పుడు అన్ని ఆన్‌లైన్ టిక్కెట్ల కొనుగోళ్లకు ఓటీపీ అవసరం నివేదిక చెబుతోంది. కన్ఫర్మ్ టిక్కెట్లతో కస్టమర్లకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించడానికి రిజర్వ్ చేయబడిన కంపార్ట్‌మెంట్లలో రద్దీని తగ్గించడం ఈ మార్పు వెనుక ప్రధాన కారణం.

### నియమం ఏమిటి?

అసౌకర్యం, భద్రతా సమస్యలను కలిగించే తరచుగా వచ్చే సమస్య రద్దీ. వెయిటింగ్ లిస్ట్‌లలో ఉన్న ప్రయాణికులను సాధారణ కోచ్‌లకే పరిమితం చేయడం ద్వారా ప్రయాణాన్ని మరింత వ్యవస్థీకృతంగా, ఆనందదాయకంగా మార్చాలని భారతీయ రైల్వేలు ఆశిస్తున్నాయి. ఒక ప్రయాణికుడు లేదా స్లీపర్ క్లాస్‌లో ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటే ప్రయాణ తేదీకి ముందే వారి టికెట్ నిర్ధారించబడటం ముఖ్యం. ప్రత్యామ్నాయంగా వెయిటింగ్ లిస్ట్ టిక్కెట్లు ఉన్న వ్యక్తులకు రిజర్వేషన్లు అవసరం లేనందున సాధారణ కోచ్‌లు అందుబాటులో ఉన్నాయి. రిజర్వ్ కేటగిరీలో హామీ ఇచ్చిన టిక్కెట్లను పొందలేని ప్రయాణికులకు ఇది ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com